fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 16 Issue 3 మార్చి 2026



...నన్ను వెంబడించుమని అతనితో చెప్పగా
అతడు లేచి ఆయనను వెంబడించెను. మత్తయి 9:9

# వెంబడించుటకు పిలువబడ్డాం



# పై పైకి ఎగురు

ఒకసారి ఒక వేటగాడు పర్వత సానువుల్లో ఒక గుడ్డును కనుగొని, దానిని ఇంటికి తీసుకువచ్చి, తన కోళ్ల గుడ్లలో పెట్టి పొదిగింపజేశాడు. కోడి ఆ గుడ్లను పొదిగిన తర్వాత, ఆ పిల్లలు తమ తల్లి వెంట తిరుగుతూ, చిన్న చిన్న పురుగులను ఏరుకుని తింటూ ఉండేవి. గ్రద్ద పిల్ల కూడా కోడిని తల్లిగా భావించి, ఇతర కోడి పిల్లల వలె కోడి పిల్లగా జీవించసాగింది. అయితే హృదయాంతరాలలో తన గురించి తనకు ఏదో భిన్నత్వం కనబడేది. ఒకరోజు అది తన తల పైకెత్తి, గాలిని చీల్చుకుంటూ పై ఆకాశంలో పై పైకి ఎగురుతూ, తన శక్తి ని ప్రదర్శిస్తూ స్వేచ్ఛగా ఎగురుతున్న ఒక గ్రద్దను గమనించింది. అప్పుడు అది తన పక్కన ఉన్న కోడి పిల్లలను చూసి దాని గురించి అడిగినప్పుడు “ఆ గ్రద్ద గురించి ఏ మాత్రం ఆలోచించకు, నువ్వు ఎప్పటికీ గ్రద్దవి కాలేవు” అని అన్నాయి. ఆ గ్రద్ద పిల్లకైతే, ఎగరాలనే వాంఛ దాని హృద-యాంతరాల్లో నుండి కలిగింది.

ఆ కోడి పిల్లలు కొంత కాలం ఎదిగిన తర్వాత, ఆ వేటగాడు గ్రద్ద పిల్లలను గమనించి, దాన్ని తీసుకుని వెళ్లి ఆ పర్వతాలలోనే వదిలిపెట్టాడు. అప్పుడు ఆ గ్రద్ద పిల్ల, ఇతర గ్రద్దలు ఎగరడానికి చూసి, తన రెక్కలు చాచి, రాచ ఠీవీ తో ఆకాశపు అంచులను చీల్చుకుంటూ ఎగరసాగింది. నేటి సమాజంలో కూడా అనేకమంది పేరు ప్రఖ్యాతలు కలిగిన- సినిమా, రాజకీయ లేక క్రీడలకు సంబంధించిన వ్యక్తులను అనుసరిస్తున్నారు. ఈ గ్రద్ద పిల్ల వలె మనం కూడా ఎవరినైతే చూస్తున్నామో, వారిని వెంబడిస్తూ వారి వలెనే అయిపోతున్నాం. ఎప్పుడైతే గ్రద్ద పిల్ల తన నిజమైన, సహజ స్వభావాన్ని గుర్తించిందో, అప్పుడు అది ఇతర గ్రద్దలను అనుసరిస్తూ, ఒక నూతన జీవితాన్ని సరికొత్త ఉద్దేశాన్నీ పొందింది.

**వెంబడించుటకైన పిలుపు:** మత్తయి 9:9 లో యేసు, “నన్ను వెంబడించు” అని మత్తయితో అన్నారు. మత్తయి, పన్ను వసూలు అధికారి ఉద్యోగాన్ని తక్షణమే విడిచిపెట్టి, యేసును అనుసరించాడు. ఆ తర్వాత అతను ఎన్నో నష్టాలను చవిచూసినప్పటికీ వాటిని లెక్క చేయలేదు. లూకా 5:1 లో జాలరులు, “తమ సమస్తాన్నీ విడిచిపెట్టి యేసును వెంబడించడాన్ని మనం చూడగలం”.

**పిలుపు యొక్క ఉద్దేశం:** ఆయన వలె ఉండుట (మార్కు 3:14), ఆయన నుండి నేర్చుకొనుట (యోహాను 13), పరిచర్యలో కొనసాగుట (మత్తయి 4:19) యేసును వెంబడించిన తర్వాత, వారు ఇక పన్ను వసూలుదారులు మరియు జాలరులు ఏమాత్రమూ కాదు. యేసు వారి కి ఒక సరికొత్త గుర్తింపు, ఉన్నత ఉద్దేశాన్ని అనుగ్రహించారు. దానితో వారు మనుష్యులను పట్టు జాలరులు అయ్యారు.

**దేవుడు ఆశించే వెంబడింపు:** విశ్వసనీయ వెంబడింపు (ద్వితీ 1:36) తన ఆజ్ఞలకు విధేయత (లేవీ 18:4) స్వీయాన్ని తృణీకరించి, అనుదిన సమర్పణ (లూకా 9:23) యేసును వెంబడించడం అంటే, అదేదో ఒక యాదృచ్ఛిక ప్రక్రియ కాదు; అందుకు విధేయత, త్యాగం, నిబద్ధతలు అవసరం.

**వెంబడించినందుకు వచ్చే బహుమానం:** “మేమేమి పొందగలం” అని మొదటి శిష్యులు సైతం విస్మయంతో అడగడాన్ని మనం మత్తయి 19:27లో చూడగలం. దేవుడు త్యాగాలను మరిచిపోయే అన్యాయస్తుడైతే ఎప్పటికీ కాడు.

**పాత నిబంధనలో:**

- యెహోషువ , హృదయపూర్వకంగా దేవుని అనుసరించాడు. వాగ్దాన దేశంలోనికి ప్రవేశించే వాగ్దానాన్ని దేవుడు అతనికి అనుగ్రహించారు (ద్వితీ 1:36; సంఖ్యా 14:24).

**కొత్త నిబంధనలో:**

- శిష్యులకు నిత్య జీవిత పరలోక సింహాసనాలు వాగ్దానం చేయబడ్డాయి (మత్తయి 19: 27-29)
- నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు గలిగి యుండును. యోహాను 8 12

మన అనుభవశీల మిషనరీలు, ఘనవిశ్వాసంతో క్రీస్తును అనుసరించి, పరిచర్యా సాధనాలుగా వాడబడుతూ, దేశమంతటినీ కదిలించారు మరియు నిరంతరం నిలిచి ఉండే ఫలాలను ఫలించారు. నేడు స్వర్ణోత్సవ-రజతోత్సవ వేడుకలు జరుపుకుంటున్న మనం, ఘనవిశ్వాసంతో క్రీస్తును హృదయపూర్వకంగా అనుసరించిన ఆ దైవ సేవకులను స్మరించుకుందాం.

– **మెర్సీ సెల్విన్,** సమాచార విభాగం

**ఆయన నా వెంబడి రండి, నేను మిమ్మును మనుష్యులను పట్టుజాలరులనుగా చేతునని వారితో చెప్పెను. మత్తయి 4:19**

**క్రీస్తును హృదయపూర్వకంగా వెంబడించాలంటే, ఆయనకు వ్యతిరేకంగా ఉన్న సమస్తాన్నీ నేను తప్పక వదిలిపెట్టాలి.**
**– ఎ.డబ్ల్యు టోజర్**

**నా గొఱ్ఱెలు నా స్వరము వినును, నేను వాటి నెరుగుదును, అవి నన్ను వెంబడించును. యోహాను 10:27**

**క్రీస్తును వెంబడించడమంటే, ఆయన ఆకాంక్షలన్నిటినీ స్వీకరించి వాటికోసం ప్రయాసపడటమే.**
**–స్కాట్ మెక్ నైట్**

**క్రీస్తు సిలువను, ఆయనకు సంబంధించిన వాటిని మో–యడానికి ఇష్టపడనట్లయితే, నీవు క్రీస్తుని వెంబడించే క్రీస్తు సేవకుడివి కాదు –చార్లెస్ స్పర్జన్**

# FRIENDS FOCUS

## Our Vision:

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

## Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

**For remarks, recommendations and requests**
**feedbackfmpb@fmpb.org**

FRIENDS FOCUS
*A monthly blossom of FMPB*

General Secretary
**Vijay Prasanna Isaac**

Publisher & Editor
**S. John Berlin**

**SUBSCRIPTION**
**Annual - Rs.100**
**Life - Rs.1500**

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

*Layout and Preparation:*
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



దైవ పరిచర్యలో నా తోటి ప్రియ భాగస్వాములకు శుభాలు. మన విశ్వాసానికి హృదయ కేంద్రం- ఒక సంస్థయో,ఒక భవంతియో లేక ఒక వ్యూహమో కాదు, అది దేవుని పిలుపు. గతంలోనూ ఆలోచనా సభలు, సదస్సులు, పండుగలు జరిగేవి. ఆ తరువాత, ఒకానొక సందర్భంలో గలిలయ తీర ప్రాంతంలో, "నన్ను వెంబడించు" అనే మాట ప్రతిధ్వనించింది. క్రైస్తవ్యం ఒక సంస్థగానో లేక ఒక భవంతితోనో ప్రారంభమవ్వలేదు, అది ఒక ఆహ్వానంతో ప్రారంభమైంది. నేడు సంఘాలు ఉనికిలో ఉన్నాయంటే, సామాన్య స్త్రీ-పురుషులు ఆ అసామాన్యమైన పిలుపుకు ప్రతిస్పందించడమే కారణం. ఈ మధ్య కాలంలో, మనం మాట్లాడుకుంటున్న,నిర్వహించుకుంటున్న మైలురాళ్ల వేడుకలు మరియు ఇతరత్రా కూడికల తరుణంలో, క్రైస్తవ్య పునాదియైన ఈ సర్వసత్యం వద్దకు మనం తప్పక తిరిగి వెళ్ళవలసి ఉంది. నాయకులం అవ్వడానికి ముందు మనం అనుయాయులం; అధ్యాపకులం అవ్వడానికి ముందు శిష్యులం; నిర్వాహకులం అవ్వడానికి ముందు సేవకులం. నేడు మనం వేడుకగా జరుపుకుంటున్నదంతా, అంతర్లీనంగా క్రీస్తు పట్ల మనకున్న విధేయతా వేర్లు అనే మూలాల వలననే సాధ్యపడుతోంది.

మొదటిగా, క్రీస్తును వెంబడించాలని పిలుపు, దైవిక కృపా కార్యం మాత్రమే. శిష్యులు అందుకు తమకు తాముగా అర్హులవ్వలేదు, వారు ఎంపిక కాబడ్డారు. వలలు విసిరే జాలరులు, సుంకపు మెట్టు వద్ద ఉద్యోగం చేసే పన్ను గుత్తుదారులూ, పరలోక రాజ్య ఉద్దేశాల నెరవేర్పు కోసం పిలవబడ్డారు. "మీరు నన్ను ఏర్పరచుకొనలేదు; నేను మిమ్మును ఏర్పరచుకున్నాను" (యోహాను 15:16). ఈ మాటలు, కృతజ్ఞతాలంగరుతో, మనలోని అహాన్ని పడత్రోస్తాయి. వివిధ రాష్ట్రాలు, ప్రదేశాలకు విస్తరించిన మన పరిచర్య, ఏర్పడిన సంబంధ బాంధవ్యాలు, నిర్వహించబడుతున్న చారిత్రాత్మక వేడుకలు, మానవ మేధస్సు వలన సంభవించినవి ఏమాత్రం కాదు. అవి కేవలం దైవ కృప వలన మాత్రమే సాధ్యపడ్డాయి. మిషన్, త్రియేక దేవుని హృదయంలో ఉద్భవించింది. తండ్రియైన దేవుడు కుమారుడైన దేవుడ్ని పంపించాడు, కుమారుడైన దేవుడు పరిశుద్ధాత్మను పంపించాడు,పరిశుద్ధాత్మ సంఘాన్ని బలపరుస్తోంది. ఎప్పుడైతే మనం క్రీస్తును అనుసరిస్తామో, అప్పుడు ఈ పరలోక విమోచనా ఉద్యమమనే సరళరేఖ పైకి మనల్ని మనం తీసుకొచ్చుకుంటాం. కాబట్టి, మన సంస్థ గత ఎదుగుదల, దైవిక ఉద్దేశాలను విశదపరిచే నామమాత్రపు భాగస్వామ్యం మాత్రమే.

క్రీస్తును వెంబడించమని చెప్పే ఈ పిలుపు, విఘాతమైంది కూడా. ఎప్పుడైతే యేసు "నన్ను వెంబడించు" అని అంటారో, అప్పుడు వలలు వదిలివేయబడతాయి, భరోసాలు వదిలిపోతాయి. ఆయన్ని వెంబడించడం, ప్రాధాన్యతలను తిరిగి సవరిస్తుంది, జీవనోపాధి కంటే క్రీస్తును ముందుకు తెస్తుంది, సౌఖ్యాలకంటే దైవ రాజ్యాన్నీ, సుఖాలకంటే విధేయతకు ప్రాధాన్యతనిస్తుంది. జనవరి 24-26 తారీకులలో గుజరాత్ రాష్ట్ర పరిచర్య యొక్క స్వర్ణోత్సవ వేడుకలలో, ఈ సత్యం ఎంతో లోతుగా ప్రతిబింబిస్తుంది. దేవుని పిలుపుకు- ధైర్యం, ఓర్మిలతో ప్రతిస్పందించినప్పుడు, 50 సంవత్సరాల విశ్వాస్యత మన కళ్ళ ముందు సాక్ష్యమై నిలుస్తుంది. ఈ శుభ సందర్భంలో, సిఎన్ఐ మోడరేటర్ మరియు కలకత్తా బిషప్ గారైన ఘన రెవ డాక్టర్ పారితోష్ కానింగ్ గారు మరియు గుజరాత్ డయోసిస్ బిషప్ గారైన ఘన రెవ డాక్టర్ సిల్వాన్స్ క్రిస్టియన్ గార్ల ద్వారా అందించిన గంభీరమైన ఆత్మీయ సత్యాలు, సవాళ్లు మన ముందుకు తీసుకుని రాబడ్డాయి. ఈ కార్యక్రమంలో వారిరువురూ పాల్గొనడం, క్రీస్తు

శరీరంలోని వేర్వేరు అవయవాలైన మిషన్లకు,సంఘాలకు ఉన్న ఐక్యత మరియు విమోచక ప్రణాళికలోని ఆయా అవయవాల ప్రాధాన్యతకు ఉన్న ప్రాముఖ్యతకు నిదర్శనగా నిలిచింది. జూబ్లీలు అంటే సుదీర్ఘకాల స్థిరత్వ వేడుకలు కావు, అవి దశాబ్దాల తరబడి చూపిన విధేయత యొక్క వేడుకలు.

ఇదే సంతోషానందాల స్ఫూహతో, ఛత్తీస్‌ఘర్ రాష్ట్రంలో 25 సంవత్సరాలుగా నిలిచి ఉన్న దేవుని కృపకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రజతోత్సవ వేడుకలు కూడా జరుపుకుంటున్నాం. ఈ రెండు వేడుకలు, అసంఖ్యాక ప్రార్థనా వీరుల ప్రార్థనలకు, కనబడని త్యాగాలకు, పరిచారకుల స్థిరమైన నిబద్ధతలకు తార్కాణంగా నిలుస్తున్నాయి. ఇవి, స్త్రీ-పురుషులు తమ సంపూర్ణ హృదయంతో దేవుని పిలుపుకు చూపిన ప్రతిస్పందనా పరిచర్యా సాక్ష్యాలు. ఆయన వారి హస్తాల్లోని పనిని,స్థిరపరచి బలపరిచారు. ఈ చారిత్రాత్మక సందర్భాలను వేడుకలుగా నిర్వహించుకోబోతున్న మనం, మన పూర్వ పథనిర్దేశకులను "నన్ను వెంబడించు" అని పిలిచిన అదే స్వరం, మనల్ని కూడా "నన్ను వెంబడించు" అని పిలస్తుందని తప్పక గుర్తుంచుకోవాలి.

ఇంత జరుగుతున్నా, క్రీస్తు యొక్క ఆ పిలుపు, క్రియాపూర్వకం కాదనీ, అది సంబంధపూర్వకమైనదని మనం గుర్తుంచుకోవాలి. 12 మంది శిష్యులను నియమిస్తున్నప్పుడు యేసు, "వారు తమతో కూడా ఉండునట్లు... ఆయన వారిని పంపెను" (మార్కు 3:14,15) అని లేఖనాలు చెప్పడాన్ని మనం గమనించగలం. క్రియలకు ముందు జీవనం ఉంటుంది. ఆజ్ఞకు ముందు బల్ల వస్తుంది. ప్రభావానికి ముందు సన్నిహిత పరిచయం ఉంటుంది. 2026వ సంవత్సర జాతీయ ప్రణాళిక సదస్సును విజయవంతంగా ముగించుకున్న ఈ తరుణంలో, ప్రణాళిక ప్రార్థనలో నుండి ప్రవహించాలి అని మనం గుర్తుంచుకోవాలి. లోబడటం లేని ప్రణాళిక, స్వ-ఆధారితమవుతుంది. ఈ సదస్సు మన నాయకత్వానికి ఉన్న అవకాశాలను, సవాళ్ల పట్ల మనకు ఉన్న దృక్పథం మరియు గ్రహింపులను, రానున్న రోజుల పరిచర్యా దిశా-దశలను బేరీజు వేసుకోవడానికి ఎంతో ఉపయోగపడింది. అన్నిటికి మించి, క్రీస్తుతో కలిసి పనిచేసే స్ఫూహను, క్రీస్తును పోలిన ఆత్మీయ బాధ్యతలను కనుగొనేందుకు సహాయపడింది. భవిష్యత్తు పట్ల మనకున్న దృఢనిశ్చయత... సూటియైన మన ప్రణాళికలను బట్టి కాక, మన ప్రభువైన యేసు పట్ల మనకున్న విశ్వసనీయతను బట్టి కలగాలి.

అదేవిధంగా "ఎఫ్ఎంపిబి మిషన్ కన్సల్టేషన్", భవిష్యత్తులో మిషన్ రూపురేఖలు, పరిణామ విధానాన్ని లోతుగా అర్థం చేసుకోవడానికి మరియు ఆయా విభాగాలలోని నాయకులందరినీ ఒక తాటిపై తీసుకురావడానికి ఉపయోగపడింది. వేగవంతంగా మారిపోతున్న సామాజిక సాంస్కృతిక నేపథ్యంలో, సంక్లిష్టత పెరిగిపోతూ, సున్నితత్వం వేళ్ళునికొనిపోతున్న నేటి దినాలలో, మనం లేఖనాలపరంగా స్థిరంగా నిలబడుతూ, పరిస్థితులకు అనువైన వివేకాన్ని ప్రదర్శించవలసి ఉంది. ఈ కన్సల్టేషన్‌లో మనం చేస్తున్న మేధోమథనం, మన ఉమ్మడి నిబద్ధతలు, మన వ్యవహారాలను, మన సంస్థాగత నియమావళుల లోతైన వర్తమానాల్ని కప్పి వేసేవిగా ఉండకూడదు, మరియు మన విస్తరణ మన శిష్యత్వాన్ని వదిలేసేదిగా ఉండకూడదనే ఆలోచనాపూర్వక నిర్ణయం దిశగా మమ్మల్ని నడిపించింది. ఇటువంటి కూడికలు, క్రీస్తును అనుసరించుటకు -నిరంతర ఐక్యత, వివేకాల అవసరతను మరొకసారి దృఢపరిచాయి.

అయితే, క్రీస్తును వెంబడించడానికి అందిన ఆహ్వానం మరియు శిష్యత్వానికై మూల్యాన్ని చెల్లించుకోవడం అనే ఈ రెండు అంశాలూ అవిభాజ్యమైనవి అని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. "ఎవడైనను నన్ను వెంబడింప గోరి నయెడల తన్నుతాను ఉపేక్షించుకొని ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను" (లూకా 9:23). సిలువ ఒక అలంకరణ వస్తువు కాదు, అది దైవ రాజ్య ప్రతిరూపిక. ఎలాగంటే, క్రీస్తు తనను తాను ఖాళీ చేసుకున్నాడు, తగ్గించుకున్నాడు. మరణమగునంతగా విధేయుడయ్యాడు (ఫిలిప్పీ 2:5-8). దేవుని మిషన్, స్వీయ ఉద్ధరణ ద్వారా కాక స్వీయ ఉపేక్ష ద్వారా మాత్రమే వృద్ధి చెందుతుంది. నాయకత్వం, సేవ వంటి వాటిలో అహం, గుర్తింపుకై కోరికలు వంటి వాటిని తప్పక త్యజించాలి. సిలువ, పరిశుద్ధపరుస్తుంది మరియు ప్రామాణీకరిస్తుంది. మన పరిచర్య యొక్క ప్రాభావ్యత, మెప్పు ద్వారా కాక విధేయత ద్వారానే కొలవబడుతుంది.

శిక్షత్వం, ఓర్పుతో కూడిన నిరీక్షణ అనే మూల్యాన్ని కూడా కోరుతుంది. మొదటి తరం సంఘం తీవ్ర వ్యతిరేకత, కష్టాలు, శ్రమలు ద్వారా దైవరాజ్యంలో ప్రవేశించింది (అ.కా. 14:22). నేడు సైతం, విశ్వాసానికి వెనుతిరుగని ధైర్యం, నిశ్చయమైన నమ్మకత్వాలు అవసరం. అయితే నిరంతరం నిలిచియుండే ఓరిమి మరియు ఓపికలు విశ్వసనీయతను గెలుచుకుంటాయి. మనం సాధించిన విజయాలు, నిర్వహిస్తున్న వేడుకలు, త్యాగపూరిత సేవా పునాదుల మీద నిలబడి ఉన్నాయి.

ఎంసిసి లో నిర్వహించబడిన స్కాన్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో కూడా ఇదే విధమైన నిబద్ధత ప్రస్ఫుటమైంది. అక్కడకు చేరుకున్న వారందరూ బలమైన సహవాసాన్ని, సరికొత్త క్రీస్తు ప్రేమా హృదయాలను పొందుకున్నారు. మిషన్, దర్శనం ద్వారా మాత్రమే కాక, విశ్వాసుల సమూహం ద్వారా కొనసాగుతుంది. ఎప్పుడైతే విశ్వాసుల కుటుంబాలు ఐక్యతతో నిలిచి, సాక్ష్యాలను పంచుకుంటూ, సామూహికంగా ప్రార్థనలను సమర్పిస్తారో, అప్పుడు క్రీస్తు యొక్కసంఘ సౌందర్యం బయల్పడుతుంది. దాన్ని అందరూ సరికొత్తగా అనుభవించగలుగుతారు.

పవిత్ర మండల కాల తరుణంలో ప్రవేశిస్తున్న మనం, 1000 గంటల ప్రార్థనా నిబద్ధతను, జాతీయంగా స్వీకరించాం. ఫిబ్రవరి నెలలో ప్రారంభమైన ఈ కార్యక్రమం, మిషన్ అంటే వ్యూహాత్మకమైనది కాదనీ, అది ఆత్మీయ స్పృహతో కొనసాగేదనే ప్రేరణ అని విశ్వాసులందరికీ ప్రతిబింబింపచేస్తూ ఉంది. ప్రార్థన, దేవుని ఉద్దేశాలతో మన హృదయాలను ముడిపెడుతుంది, తద్వారా ఆయనపై మనకున్న ఆధారసహిత విశ్వాసాన్ని నూతనీకరిస్తుంది. ఈ మండల కాల సమయం, సిలువ మార్గంలోనికి మరొకసారి తిరిగి వెళుతూ స్వపరీక్ష, పశ్చాతాపం, లోతైన సమర్పణ వంటి ఆత్మీయ విలువలను సరిచేసుకోవడానికి చక్కని అవకాశం. నిరంతర వేడుకలు ప్రార్థన ద్వారా దేవుని కృపను, నడిపింపును కోరుకుంటూ మన దేశ రూపాంతరీకరణ కై ఆయన్ని నమ్ముతూ, మోకాళ్లపై ప్రార్థించడాన్ని ప్రారంభిద్దాం.

ప్రార్థనలను వేడుకగా నిర్వహించుకుంటున్న మనం, రానున్న మార్చి నెలలో ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర ప్రాంతాల్లో నిర్వహించబోతున్న పరిచర్యా సంబంధిత కార్యక్రమాల కొరకు, మన సిబ్బంది కొరకు ప్రార్థించవలసిన వారిగా ఉన్నాం.

ఇవేవీ వాడుకగా నిర్వహించే కార్యక్రమాలు కావు. ఇవి ఆత్మీయ దిద్దుబాటు, ఐక్యత, సరికొత్త నిబద్ధతలకై దేవుడిచ్చే అవకాశాలు. ఈ కూడికలు లోతైన సహవాసాన్ని, మన కప్పగించబడిన పనులకై సరికొత్తగా అభిషేకించబడుటకు మనకు ఉపయోగపడును గాక!

ప్రియ భాగస్వాగస్వాములారా  దేవుని పిలుపు మనల్ని ఆహ్వానిస్తోంది, సిలువ మనల్ని శుద్ధి చేస్తుంది మరియు నిబద్ధత మనల్ని ముందుకు కొనసాగేలా చేస్తుంది. క్రీస్తును అనుసరించటమనేది ఏదో ఒక క్షణికాల నిర్ణయం కాదు. అది హృదయపూర్వకంగా, సరళీకృత మార్పుతో, జీవితాంతం చేసే ప్రయాణం. విజయమెన్నడూ సమర్పణను భర్తీ చేయరాదు. విస్తరణ ఎన్నడూ భయభక్తులకు ప్రత్యామ్నాయం కాదు. భవనాలు, ఆత్మీయతా భయభక్తులను కమ్మేసేవిగా ఉండరాదు. తన జీవితం చివరి దశలో పౌలు, తాను సాధించిన విజయాల గురించి మాట్లాడలేదు కానీ, “మంచి పోరాటం పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని,విశ్వాసాన్ని కాపాడుకుంటిని” అని మాత్రమే ప్రకటించాడు. మన సాక్ష్యం కూడా ఇలాగే ఉండాలి.

పరిచర్యలోని మరొక క్రొత్త తరుణంలోకి అడుగుపెట్టబోతున్న మనం, ఎన్నడూ మారని సత్యంలో స్థిరపడి పరిచర్యలో ముందు కొనసాగుదాం. మనం క్రీస్తు ద్వారా పిలవబడ్డాం, సిలువ ద్వారా రూపించబడ్డాం, విశ్వాస్యత ద్వారా స్థిరంగా నిలిచి ఉందాం. మన పరిచర్య, శాఖలుగా విస్తరించడాన్ని బట్టి కాక, మన వ్రేళ్లను బట్టి; వృద్ధిని బట్టి కాక దైవభీతిని బట్టి పేరు ప్రఖ్యాతలు పొందాలి. నాడు జాలర్లను పిలిచిన ఆ పిలుపు, నేడు మన హృదయాల్లో సైతం ప్రతిధ్వనించును గాక ! ఆ విధంగా మనం దీనత్వం, విధేయతలతో దినదినం ఆయన చెంతకు చేరుదుముగాక !

“ప్రభువా, మేము నిన్ను వెంబడించెదము”.

దేవుని పరిచర్యలో నిరంతరం స్థిరంగా నిలబడే మీ,



**రెవ. విజయ్ ప్రసన్న ఐజక్**

# వెంబడించుటకు పిలువబడ్డాం

## సుంకరి నుండి అపోస్తులుని వరకు

యేసు అక్కడ నుండి వెళ్లుచు సుంకపు మెట్టునొద్ద కూర్చుండియున్న మత్తయి అను ఒక మనుష్యుని చూచి- నన్ను వెంబడించుమని అతనితో చెప్పగా అతడు లేచి ఆయనను వెంబడించెను. మత్తయి 9:9

**"నీవు వచ్చి నా శిష్యుడవు కమ్ము".**

**అనుదినం, క్రీస్తును కనుగొని వెంబడించే నీ నిబద్ధత గురించి జాగ్రత్త కలిగి ఉండు. నీవు చేసే ప్రతీ విషయంలోనూ క్రీస్తును, ఆయన చిత్తాన్నీ ముందు ఉంచుకో. ఈ లోకపు తప్పుడు విలువలను, తప్పుడు లక్ష్యాలను బట్టి ఊగిసలాడవద్దు.**

**-బిల్లీ గ్రహం**

యేసు, సుంకపు గుర్తుదారుడైన మత్తయిని పిలిచిన పిలుపు, తీర్పు పైన కృపయే పైచేయి సాధిస్తుందని మనకు బోధిస్తుంది. లేవీ అని కూడా పిలవబడిన మత్తయి అనే ఈ సుంకపు గుత్తుదారుడు, క్రీస్తు యొక్క 12 మంది శిష్యులలో ఒకడయ్యాడు. సాంప్రదాయకవాదులు మత్తయి సువార్త రచయిత ఇతనేనని అని అంటారు.

### నేపథ్యం

మత్తయి కపెర్నహోము సుంకపు గుత్తుదారునిగా ఉద్యోగం చేస్తూ ఉండేవాడు. బైబిల్ కాలపు యూదులు ఆ వృత్తిని చిన్నచూపు చూసేవారు. ఎందుకంటే, పన్ను వసూలు అధికారులు రోమా అధికారం కింద పని చేస్తూ, తమతోటి యూదుల నుండి బలవంతపు వసూళ్లు చేస్తూ ఉండేవారు. కాబట్టి వీరిని యూదులు మోసగాళ్లుగా భావించేవారు. ఈ పన్ను వసూలు చేసే అధికారులు వస్తువులు, ఆదాయం, ఇతరత్రా వ్యాపారాలు మరియు వ్యాపారస్తుల నుండి నిర్ణయించబడిన పన్ను కంటే అత్యధిక శాతం బలవంతంగా వసూలు చేస్తూ, తమను తాము ధనవంతులను చేసుకునేవారు.

దేవుని లేఖనాలు,ఉద్దేశ్యాలకు భిన్నంగా జీవించిన మత్తయి, ఏమాత్రం సంతోషకరమైన జీవితాన్ని జీవించేవాడు కాదు. అతను స్వార్థ హృదయంతో తన చుట్టూ ఉన్న వారిని ప్రేమించగలిగేవాడు కాదు. అపరాధభావనతో నిండిన అతను, తన చుట్టూ ఉన్న ప్రజలే కాదు దేవుడు కూడా తనని విడిచిపెట్టాడు అని బాధపడుతూ ఉండేవాడు. అంతకుమించి అందరూ అతనికి పాపి అనే ముద్ర వేయడంతో, దేవుడు సైతం తనని విడిచిపెట్టాడు అని భాధపడుతూ ఉండేవాడు.

లేఖనాలలో, తరచుగా మినహాయింపు అనే సూత్రం కనబడుతూ ఉంటుంది. "దేవుడు, ఏశావును కాదని యాకోబును ఎంచుకుంటాడని ఎవరుమాత్రం ఊహించగలిగారు?" అదే విధమైన ఆశ్చర్యకరమైన సంగతి లేవీ/ మత్తయి జీవితంలో కూడా జరిగింది.

మార్కు సువార్త 2: 14-17 వచనాలలో, మత్తయి అసలు పేరు లేవీ అని మనం చూడగలం. లేవి, గలీలియుడైన అల్ఫయి యొక్క కుమారుడు. అతడు గలిలయ చతుర్ధాధిపతి హేరోదు అంతిప యొక్క అధికారంలో పన్ను వసూలు అధికారిగా ఉద్యోగం చేస్తూ ఉండేవాడు. అంటే, లేవీ ఏమంత పేరు ప్రఖ్యాతి కలిగిన వ్యక్తి కాదు అని అర్థం అవుతుంది. మోసగాడిగాను, ఏమాత్రం విలువ లేనివాడు, పన్ను వసూలు అధికారియైన లేవీ, యేసుని అనుచరించడానికి ఏమాత్రం యోగ్యత లేని వ్యక్తిగా భావించబడుతూ వచ్చాడు. ఎప్పుడైతే లేవి, యేసును అనుసరించడానికి సుముఖత చూపుతూ ముందుకువచ్చాడో, అప్పుడు అతని పేరు మత్తయిగా మార్చబడింది. మత్తయి అంటే యెహోవా యొక్క బహుమానం అని అర్థం.



## దేవుని చేత పిలవబడుట

ఎక్కువశాతం మంది దైవ పరిచర్యా పిలుపును తప్పుగా అర్థం చేసుకుంటూ ఉంటారు. దేవుని పరిచర్య - భయాలు, తప్పుడు అంచనాలు, అవాస్తవ ఉన్నత స్థాయిలతో నిండి ఉంటుందని భావిస్తూ ఉంటారు. సంఘ చరిత్రలో అతిచిన్న పదమైన "పిలుపు"గా వినియోగించడం ఏమాత్రమూ ఆశ్చర్యమైన విషయం కాదు. మనమైతే ఈ పదాన్ని కష్టమైన పదంగా, అర్థం చేసుకోవడానికి ఘనమైన పదంగాను, పిలుపుకు ప్రతిస్పందించడం గొప్పదిగాను చూస్తూ ఉంటాం. మనం, దేవుని పిలుపును పొందటానికి ఆయన పరలోకం నుండి మాట్లాడవలసిన అవసరం లేదు లేదా మండుతున్న పొద నుండి కూడా మాట్లాడవలసిన అవసరం లేదు. దేవుని ఈ పిలుపైతే ఆత్మీయమైనదిగా తప్పనిసరిగా ఉండాలి. అది ఒక జీవనోపాధికి సంబంధించిన ఎంపికయో, ఒక ఆలోచన లేక కుటుంబ వారసత్వానికి సంబంధించినదో లేక ఏమీ చేయడానికి లేకపోవడంతో చేసే ఒక పనిగానో ఉండరాదు.

## అనుసరించుట

క్రీస్తును అనుసరించడమనేది ఒక సరికొత్త గుర్తింపు. తద్వారా మనం సరికొత్త సమాజంలోకి అడుగుపెడతాం. ఈ పిలుపు- సేవ, క్షమాపణ, సంతోషానందాలు మరియు దేవుని సహవాసానికి చెందిన జీవితంగా ఉంటూ- మన పాపాలు, తీర్పులు, హింసలకు సంబంధించిన అనేక భారమైన బరువులకు వ్యతిరేకర్థకంగా ఉంటుంది. క్రొత్త నిబంధనలో, 12 వేర్వేరు సంభాషణా సందర్భాలలో యేసు, "నన్ను వెంబడించు" అనడాన్ని మనం 21సార్లు చూడగలం. "వెంబడించు" అనే ఈ పదం, వ్యక్తిగతమైంది మరియు అది సంపూర్ణ సమర్పణ కోరుకుంటూ జీవితాలను మార్చివేసేది గాను, పాత విధానాలు మరియు పాత పాపాల నుండి వ్యక్తులను లాగివేసేదిగాను మరియు సరి కొత్త ఉద్దేశాలు, దిశలలో నడిపించేదిగాను ఉంటుంది. యేసు, సమాజం తిరస్కరించిన వారిని మరియు ఆత్మీయ రోగగ్రస్థులను పిలవడానికి వచ్చారు.

## ఆయననెందుకు అనుసరించాలి?

ఎందుకంటే, ఆయనే అత్యధిక అధికారంగలవారు మరియు మన విశ్వాసానికి కర్త, దాన్ని ముగించువాడునై ఉన్నాడు కాబట్టి. మత్తయి 19:27లో పేతురు, "ఇదిగో మేము సమస్తమును విడిచిపెట్టి నిన్ను వెంబడితిమి గనుక మాకేమి దొరుకును" అని అడిగినప్పుడు- యేసు, నా నామము నిమిత్తము అన్నదమ్ములనైనను అక్కచెల్లెండ్రనైనను తండ్రినైనను తల్లినైనను పిల్లలనైనను భూములనైనను ఇండ్లనైనను విడిచిపెట్టిన ప్రతివాడును నూరురెట్లు పొందును; ఇదిగాక నిత్య జీవమును స్వతంత్రించుకొనును" (మత్తయి 19:29) అని అన్నారు.

**మొదటిగా, మన జీవిత దిశానిర్దేశాన్ని మార్చడానికి యేసు ఇచ్చే ఆజ్ఞ, "నన్ను వెంబడించు".**

"యేసు అక్కడ నుండి వెళ్లుచు సుంకపు మెట్టునొద్ద కూర్చుండియున్న మత్తయి అను ఒక మనుష్యుని చూచి- నన్ను వెంబడించుమని అతనితో చెప్పగా అతడు లేచి ఆయనను వెంబడించెను" (మత్తయి 9:9). అప్పటివరకు మత్తయి ధనాన్ని వెంబడించేవాడు. ఎప్పుడైతే యేసు ఆజ్ఞ ఇచ్చారో అప్పటినుండి ధనాన్ని వెంబడించడాన్ని ఆపి యేసుని వెంబడించడం మొదలుపెట్టాడు. అవును, మనందరికీ ధనం అవసరమే. అయితే, ధనమే సర్వస్వం కాదు. మన జీవితం, మన జీవితాల యొక్క ముఖ్య ఉద్దేశం పరలోకం, పరలోకపు దేవుడైన యేసు మాత్రమేయై ఉండాలి. చాలాసార్లు యేసుని అనుసరించడం ఒక ఎంపికగా చూస్తూ ఉంటాం. అయితే మనం చేసుకునే ఈ ఎంపిక, క్రీస్తు అనే సార్వభౌమాధికారి ఎంపిక. అంటే, మనం యేసుని ఎంచుకోవడానికి ముందే ఆయన మనల్ని ఎంచుకున్నారన్నమాట. 12 మంది అపోస్తులలో మత్తయి కూడా అపోస్తలునిగా ఉన్న సందర్భంలో యేసు- "మీరు నన్ను ఏర్పరచుకొనలేదు గానీ నేను మిమ్మును ఏర్పరచుకున్నాను (యోహాను 15:16 )అని అన్నారు. కుమారుడైన దేవుడు,తండ్రియైన దేవుడ్ని మత్తయికి బయలుపరచాలి అనుకున్నారు. ఇక్కడ కుమారుని ఎంపికే మొదటగా వస్తూ ఉంది. ఈ గాథలో మొదటిగా చొరవ తీసుకున్నది ఎవరు? యేసే. ఆయనే మత్తయి దగ్గరికు నడుచుకుంటూ వచ్చారు. మత్తయితో "నన్ను వెంబడించు" అని పలికి,చొరవ తీసుకున్నారు. అదేవిధంగా మన జీవితాల్లో కూడా మన గతం ఎంత దౌర్భాగ్యకరమైనదైనప్పటికీ, క్రీస్తు తన సార్వభౌమాధికార ఎంపికలో, అనగా దేవుడు తన ఎంపికలో మనల్ని తీసుకుని, ఆయన పరిచర్యలో ఒక సాధనంగా మనల్ని వినియోగించుకుంటున్నారు. అయితే ఇదంతా ఆయన మన ఘనతను బట్టి కాక, తన కృప వలన మాత్రమే చేస్తున్నారు. ఆయన పిలిచే పిలుపు, మన నీతి లేక యోగ్యతలను బట్టి కాక, కేవలం ఆయన ఉదారతపై ఆధారపడి ఉంది. నీ జీవితం యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటి? అది క్రీస్తే అయి ఉండాలి. నీకు గనుక, "నన్ను వెంబడించు" అనే యేసుని పిలుపును ఉన్నట్లయితే, నీ జీవిత ఉద్దేశ్యం, దిశలు ఇప్పటినుండే యేసు మార్గంలో, యేసు అనే లక్ష్యంపై ఉండాలి.

**రెండవది, యేసుని శిష్యునిగా ఉండుటకైన ఆహ్వానం, "నన్ను వెంబడించు";**

"యేసు అక్కడనుండి వెళ్లుచు సుంకపు మెట్టునొద్ద కూర్చుండియున్న మత్తయి అను ఒక మనుష్యుని చూచి- నన్ను వెంబడించుమని అతనితో చెప్పగా అతడు లేచి ఆయనను వెంబడించెను." (మత్తయి 9:9). యేసు, మత్తయిని తనని అనుసరించడానికి, తనకు దగ్గరగా జీవించటానికి,

తన నుండి సమస్తాన్నీ నేర్చుకోవడానికి మరియు తనవలె ఉండటానికై ఆహ్వానించి, పిలుస్తున్నారు. యేసుకు అంతదగ్గరగా ఉంటూ, దినదినం నుండి ఆయన నుండి అనేక విషయాల ను నేర్చుకోవడం ఎంత ధన్యకర అద్భుత ఆశీర్వాదమో కదా! ఆయన లోతైన ప్రేమ, త్యాగం, సేవ, అణకువ,శక్తి -ప్రభావాల వంటి వాటిలో ప్రవేశించడం నిజంగా అత్యద్భుతం. మత్తయి వలె అదేవిధంగా, మనమూ యేసుని పిలుపును అనుసరిస్తూ ఉన్నప్పుడు- మన వ్యక్తిత్వం, స్వభావ గుణలక్షణాలు మరియు మన జీవితమూ ఆయన మహిమార్థం ఫలభరితమవుతాయి. యేసు, నిన్ను నన్ను కూడా, "నన్ను వెంబడించు" అని ఆహ్వానిస్తున్నారు.

**మూడవదిగా, ఎప్పుడైతే మనం ఆయన్ని అనుసరిస్తామో, మన జీవిత బాధ్యతలని యేసు తీసుకుంటారనే వాగ్దానమే, "నన్ను వెంబడించు".**

యేసు,సర్వశక్తివంతుడైన దేవుడు. అంటే, ఆయనకు మన గురించిన సమస్త భద్రత తీసుకునే అధికారం మరియు శక్తి ఉన్నాయి. ఆయన పరిశుద్ధాత్మ దేవుని విస్తార ఫలభరితతను మనకు ఇస్తానని వాగ్దానం చేశారు. అందుకు సహాయమూ చేస్తారు, మనల్ని బలపరుస్తారు కూడా. తద్వారా, మనం దేవున్ని మరింత శక్తివంతంగా సేవించగలం. కాబట్టి, ఎప్పుడైతే మనం యేసును వెంబడించాలని ఎంచుకుంటామో, అప్పుడు మనం ఆయన శక్తిని మరియు మనల్ని ఫలభరితం చేసే ఆయనయందు నమ్మిక ఉంచుతున్నామన్నమాట. మన జీవితాంతం వరకూ యేసును వెంబడించడమంటే, అది మన వ్యక్తిగత జీవితంలోనూ, పరిచర్యా జీవితంలో కూడా వెంబడించాలని అర్థం. మరి యేసు ఇచ్చిన పిలుపుకు మత్తయి ఏవిధంగా స్పందించాడు?

**"మత్తయి లేచి ఆయనను వెంబడించెను".**

ఎంతో సరళమైన, ఎంతో శక్తివంతమైన మాటలు కదా ఇవి! యేసు ఆహ్వానాన్ని విన్న వెంటనే, ఒక్క క్షణం కూడా మత్తయి తడుముకోలేదు మరియు పలు అనుమానాలతో పెనుగులాడ లేదు. యేసును వెంబడించమంటే పన్ను వసూలు చేసే తన ఉద్యోగాన్ని వదిలివేయడం మరియు పేదరిక జీవితాన్ని ఎంచుకోవడం అనే నిర్ణయాలతో అతను ఏమాత్రం పెనుగులాడలేదు. అతను ఏమాత్రం వెనకడుగు వేయలేదు, ఆ పిలుపుకు ఏమాత్రం జంకలేదు. అతను వెంటనే లేచి యేసును వెంబడించాడు.

ఎంత అద్భుతమైన నిబద్ధత కదా! మత్తయి అటువంటి నిర్ణయాన్ని ఏ విధంగా తీసుకోగలిగాడు?

యేసును సంపూర్ణంగా నమ్మాడు కాబట్టే అతను అలా చేయగలిగాడు. అతను యేసు ప్రేమను అనుభవించాడు. అతను యేసు తన జీవితాన్ని సంపూర్ణంగా మార్చివేయగలడని నమ్మాడు. ఆ నమ్మకం అతన్ని నిజమైన సంతోషం వైపు నడిపించింది. అందుకనే అతను ఏమాత్రం జాగుచేయక యేసును వెంబడించగలిగాడు. నీవు కూడా మత్తయి వలె వెనువెంటనే యేసును వెంబడించడానికి సిద్ధంగా ఉన్నావా? అప్పటివరకూ మత్తయి చుట్టూ ఉన్న వారందరూ అతని వైపు వేలెత్తి చూపి, "పాపి" అని పిలువసాగారు. యేసు అయితే అతన్ని తన శిష్యుడిగా ఉండుటకు పిలిచారు, తద్వారా అతనికి ఒక నూతన జీవితాన్ని అనుగ్రహించారు. ఎప్పుడైతే అతను యేసుని భోజనానికై తన ఇంటికి ఆహ్వానించాడో, అప్పుడే అతని అందమైన సరికొత్త జీవితం అందరికీ చూపబడింది.

గతంలో, వ్యక్తిగత స్వార్థంతో జీవించిన అతను, ఇప్పుడు తనకున్న సమస్తాన్ని అందరికీ ఇచ్చి, అందర్నీ సేవించే జీవితాన్ని జీవించడం ప్రారంభించాడు. అది ఎంత అత్యద్భుతమైన క్షణం! యేసు తన శిష్యులతో కలిసి ఆ ఇంటికి వచ్చాడు, అక్కడికి ఇతర పన్ను వసూలు దారులు సైతం వచ్చారు. గతంలో ఖాళీగా ఉండే ఆ ఇల్లు ఇప్పుడు అనేకమంది అతిథులతో నిండిపోయింది. దానితో మత్తయి హృదయం సంతోషానందాలతో నిండిపోయింది. సమస్తాన్నీ ఆయన కోసం వదిలిపెట్టి, ఆయన ఉన్నత ఉద్దేశాల కొరకు ఆయన్ని వెంబడించినప్పుడు, ఎంతో సంతోషం దొరుకుతుంది. మన జీవితంలో కూడా ఇది సత్యమై నిలుస్తుంది.

**వెనుతిరుగను:** లూకా 9:57-62 వాక్య భాగంలోని 57 వచనంలో, "ఒకడు, నీవెక్కడికి వెళ్లినను నీ వెంట వచ్చెదను" అని ఆయనతో చెప్పడాన్ని మనం చూస్తాం. అప్పుడు యేసు, "నా వెంట రమ్మని చెప్పగా", అప్పుడు అతను మొదట నా తండ్రిని పాతిపెట్టి వచ్చుటకు సెలవివ్వమని మనవి చేశాను". 61వ వచనంలో, "మరియొకడు ప్రభువా నీ వెంట వచ్చెదను, కానీ నా ఇంట ఉన్నవారి వద్ద సెలవు తీసుకుని వచ్చుటకు మొదటి నాకు సెలవిమ్ము,అని అడిగెను".

శిష్యుడనేవాడు, తన్ను తాను ఉపేక్షించుకోవాలి (మత్తయి 16:24) అని యేసు చెపుతూ, నన్ను వెంబడింపగోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువ నెత్తుకుని నన్ను వెంబడింపవలెను" అని అన్నారు. అలాగే యోహాను 8:12 లో, "నన్ను వెంబడించువాడు చీకటిలో నడవక జీవపు వెలుగు కలిగియుండునని", యేసు అన్నారు.

**యేసు శిష్యుని జీవితం** - యేసు పరిచర్య సమయంలో, ఈ శిష్యుడు ఎంతో ప్రాముఖ్యమైన పనులలో సహభాగస్వామిగా ఉన్నాడనటంలో ఎటువంటి సందేహం లేదు. మత్తయికి సంబంధించిన గాథలో, అతని పిలుపుకు సంబంధించిన అంశంలో మాత్రమే అతను లేఖనాల్లో కనబడుతాడు. మిగతా లేఖనాలన్నిటిలో, అతను మౌనంగా యేసును వెంబడించడం తప్ప అతని గురించి ప్రత్యేకంగా ఏమీ ప్రస్తావించబడలేదు. అయితే , అంతమాత్రాన అతని పాత్ర ఏమాత్రం ముఖ్యమైనదని

కాదని చెప్పలేం గదా. అతను,మనస్సును కట్టివేసే కథనాలతో, తన చుట్టూ జరుగుతున్న అంశాలన్నిటిపై దృష్టి నిలుపుతూ తన సువార్తను రచించాడు.

**యేసు పునరుత్థానం తర్వాత ఆ శిష్యుని జీవితం** – యేసు పరలోకమునకెక్కిన తర్వాత ఈ అపోస్తలుడు ఇతర అపోస్తులలతో కలిసి క్రీస్తు సువార్తను అందరికీ పంచే పరిచర్యను కొనసాగించాడు. మొదటి దశాబ్దంలో అతను- పర్షియా, మాసిదోనియా, సిరియా, ఇథియోపియా ప్రాంతాలకు ప్రయాణం చేశాడు. అతను, అన్యజనుల మధ్య సువార్తికునిగా పరిచర్య చేసి, అద్భుతమైన యేసు సువార్తను అందరికీ ప్రచురించాడు. ఆ తర్వాత అతను పార్థియాకు ప్రయాణం చేసి, 60 సంవత్సరాల వయస్సులో కత్తివాత చేత మరణాన్ని చవిచూశాడు. మత్తయి విశ్వసనీయమైన అపోస్తలుడు మాత్రమే కాదు, అతడు క్రీస్తు పరిచర్యా సిలువను మోసుకుంటూ వెళ్ళాడు మరియు తన చుట్టూ జరిగిన గాథలను రచిస్తూ ఇన్ని తరాలుగా విశ్వాసులను క్రీస్తు చెంతకు నడిపిస్తూ, మత్తయి సువార్తగా మారాడు.

## యేసు పిలుపును విని ఆ పిలుపుకు విధేయత చూపినప్పుడు ఎదురయ్యే ఆటంకాలు

అంతర్గత ఆటంకాలు- (వ్యక్తిగత పోరాటాలు): భయం, అభద్రతాభావం, శారీరక శోధనలు,అహంకారం, దేవునిపై కాక స్వయంపై ఆధారపడే అంశాలు. ప్రాపంచిక విషయాలను అంటిపెట్టుకుని ఉండటం – వస్తు సంపద,సుఖసౌఖ్యాలు వంటివి సంపూర్ణ నిబద్ధతకు అడ్డంకులుగా నిలుస్తాయి. ప్రాధాన్యాల లేమి, పరిచర్యపై దృష్టి నిలిపి ముందు కొనసాగడానికి అడ్డంకిగా మారుతుంది.

బహిర్గత అడ్డంకులు- బెదిరింపులు మరియు శ్రమలు -సామాజిక ఒత్తిడిలు-భయాలు మొదలగు ప్రతికూల ప్రభావాలు, నీతి న్యాయతో నిండిన మార్గంలో జీవితాన్ని తిరిగి ప్రారంభించడానికి నిరుత్సాహపరుస్తాయి మరియు ఎంతో ఒత్తిడిని తీసుకొస్తాయి. యేసును వెంబడించే విషయంలో చెల్లించుకోవాల్సిన మూల్యాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం వలన, ఎన్నో వ్యక్తిగత త్యాగాలను భరించవలసి వస్తుంది, దాన్ని అంగీకరించి స్వీకరించడం ఎంతో కష్టమవుతుంది.

## అడ్డంకులను అధిగమించటం

దృక్పథాల మార్పు- ఎదురయ్యే అడ్డంకులను ఎదుగుదలకు అవకాశాలుగా పరిగణించి పరిగణించాలి.

**అంతర్గత మార్పు** –ప్రార్థన, ధ్యానం మరియు దేవుని కృప పై ఆధారపడటం ద్వారా ఆత్మీయ బలాన్ని పొందుకోవచ్చు.

**మూల్య నిర్ధారణ** – ఆత్మీయ జీవితంలో క్రీస్తుని వెంబడించడం ఎంతో కష్టసాధ్యమైన విషయమని ఒప్పుకుంటూ, ఆయన్ని వెంబడించకపోవడం కంటే వెంబడించడం వల్ల లభించే బహుమతి అత్యున్నతమైనదని గ్రహించటం.

**మత్తయి జీవితం ద్వారా నేర్చుకోదగిన అత్యున్నత విషయాలు**

మనం ఈ జీవనశైలి, మార్చుకోలేనంత కష్టమైంది కాదు. తన తోటి యూదుల కళ్ళల్లో భూమి పైనే అత్యంత పాపి అని ఎంచబడిన పన్ను గుర్తుదారైన మత్తయి, యేసును వెంబడించడం కోసం, ఆయనకు అత్యంత సన్నిహితమైన శిష్యుడిగా మెలగడం కోసం, తన సమస్తాన్నీ విడిచిపెట్టాడు. యేసును వెంబడించాలనే నిర్ణయం తీసుకున్నప్పుడు, అతని జీవితం ఫలించడం ప్రారంభించింది. మన నుండి కూడా యేసు దీన్నే ఆకాంక్షిస్తున్నారు. ఆయన్ని అనుసరించడం ద్వారా, మనం కూడా ఫలాలు ఫలించాలని కోరుకుంటున్నారు. “నన్ను వెంబడించు”, అనే ఈ పిలుపును మనం కూడా విని, జీవితాంతం వరకూ ఆయన శిష్యులుగా జీవించగలగాలని నేను దేవుని ప్రార్థిస్తున్నాను.

## ముగింపు మాటలు

మనం, మన జీవితాల్లో ఎంత తీవ్రమైన, దుర్మార్గకర పరిస్థితిలో ఉన్నామన్న విషయం యేసుకు పట్టదు. మనం ఏమి చేసినా, ఎంతమంది కళ్ళల్లో ఎలా ఎంచబడిన ,ఆయన మనల్ని ప్రేమిస్తారు. మనలో ఉన్న శక్తి సామర్థ్యాలను చూస్తారు, మనమాయనకు అత్యంత సన్నిహిత స్నేహితుడిగా ఉండాలని కోరుకుంటారు. అటువంటి పిలుపు పొందడానికి మనం ప్రఖ్యాతిగాంచిన వారిగా ఉండవలసిన అవసరం లేదు, మనకు తెలివితేటలు ఉండవలసిన అవసరం లేదు. మనం వేరే ఎవరిలాగానో ఉండవలసిన అవసరం కూడా లేదు. అలా పాపంలో ఉండటం ద్వారా మనం దేవునిచేత వినియోగించబడని వారిగానయితే ఏమాత్రం ఉండము. తరచుగా, దేవుని ద్వారా మార్చబడిన మన జీవితాలు ఆయనకు మరింత మహిమతీసుకొచ్చేవిగా మార్పు చెందుతాయి. ఎప్పుడైతే మనం ఆ పిలుపును అంగీకరిస్తామో, మనల్ని మనం మార్పు చెందే వారిగాను, ఆత్మీయంగా మరింత ఎదిగే వారిగాను ఉండటానికి అంగీకరిస్తున్నామన్నమాట. మత్తయి జీవితం,ఈ ఒక్క సందర్భం ద్వారా మారిపోయింది మరియు ఆయన ఎంతో శక్తివంతమైన క్రీస్తు సాక్షిగా నిలిచిపోయాడు. మనం కూడా యేసుని వెంబడించి, మనల్ని నడిపించడానికి మనల్ని మనం ఆయనకు అప్పగించుకున్నప్పుడు, మనం కూడా ఎంతో గొప్ప సాక్షులుగా మారిపోతాం.

దేవుడు, గొప్ప విశ్వాసం గల వ్యక్తుల కోసం చూడడం లేదు. ఆయన, తనను వెంబడించడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తుల కోసం చూస్తున్నారు. – హడ్సన్ టైలర్

**రెవ. సాల్మన్ జ్ఞాన శేఖర్,**
ఫీల్డు కార్యదర్శి.



# భారతదేశానికి పొంగి పొరలే ఆశీర్వాదం

1967లో దేవుడు అనుగ్రహించిన దర్శనంతో ముందుకు కదులుతూ, తన మొట్టమొదటి మిషన్ ఫీల్డ్‌ను ధైర్యంతో కూడిన విశ్వాసంతో భారతదేశ రూపాంతరీకరణకై తన పరిచర్యా యాత్రను ప్రారంభించింది ఎఫ్ఎంపిబి. నేడు, భారతదేశం ప్రతీ మూలన పరిచర్య చేస్తున్న ఎఫ్ఎంపిబి ద్వారా దేవుడు తన బలమైన, తప్పు చేయని హస్త స్పర్శ ద్వారా అనేక జీవితాలను, అనేక సమాజాలను మార్చివేశారు. అందుకు మనం సాక్షులుగా నిలుస్తున్నాం.

మాల్టో, సంతాల్, పంజాబ్, దక్షిణ గుజరాత్ ప్రజా సమూహాలలో అద్భుతాలను చవిచూచుటలో దేవుడు మనకు కృప చూపారు. తన ప్రజలు,తన ప్రపంచంపై దేవుడు చూపిన శక్తియుత ఆశీర్వాదాల సంజ్ఞ లకు ఇవి తార్కాణంగా నిలుస్తున్నాయి. దేవుడు మనతో ఉన్నారు కాబట్టే ఈ అద్భుతాలు సాధ్యపడుతున్నాయి. రానున్న రోజుల్లో భారత దేశమంతటా ఇటువంటి అద్భుతాలు సాధ్యపడగలవనే విశ్వాసంతో మనం ముందుకు కొనసాగుతున్నాం

## దక్షిణ గుజరాత్‌లో, అద్భుత 50 సంవత్సరాల రూపాంతరీకరణ

50 సంవత్సరాల క్రితం,ఎఫ్ఎంపిబి వారు గుజరాత్ రాష్ట్రంలో పాదం మోపటానికి దేవుడు కృప చూపారు. సుదూర ప్రాంతమూ సాంస్కృతిక భాష బేధాలు విపరీతంగా ఉన్న ఆ రాష్ట్రంలో మిషన్ పరిచర్య చేయాలనే, సాహస ధైర్యాలతో కూడిన నిర్ణయం తీసుకోబడింది. నేడు, గుజరాత్ రాష్ట్రంలో స్వర్ణోత్సవ వేడుకలను జరుపుకుంటూ, ఆయా ప్రజా సమూహాల మధ్య జరిగిన అత్యద్భుత రూపాంతరీకరణ, సామాజిక ప్రభావాలకు మనం సాక్షులుగా నిలుస్తున్నాం. ఎఫ్-ఎంపిబి చరిత్రలో ఇది ఒక శక్తివంతమైన మైలురాయి.

తదేక దీక్ష, ఎడతెగని ప్రార్థన, ఓరిమి లతో చేసిన పరిచర్య, నిరంతరం నిలిచి ఉండే ఆత్మీయ- భౌతిక- సామాజిక రూపాంతరీకరణను తీసుకువచ్చింది. అది మరిముఖ్యంగా కుక్నా, వర్లీ, వసావా, భిల్, గమిత్ ప్రజా సమూహాల్లో కొట్టొచ్చినట్టు కనబడుతుంది. దేవుని మహా కృపలో ఎఫ్ఎంపిబి వారు గుజరాత్ లోనే సుమారుగా 450 సంఘాలను స్థాపించడం గుర్తించదగిన అంశం. అందును బట్టి దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాం.

నిజమైన మిషన్ నాయకులను తయారు చేస్తుంది, కుటుంబాలను సరిచేసి , సమాజంలో మార్పు తీసుకువస్తుంది. రానున్న తరాలకు సరికొత్త ఆశలను ఉద్దేశాలను రగిలిస్తుంది. ఎప్పుడైతే మనం నాటుతామో, దేవుడు దానిని వృద్ధి చేస్తారు. ఎప్పుడైతే మనం సమర్పించుకుంటామో, దేవుడు విస్తరింపచేస్తారు. ఎప్పుడైతే మనం నమ్ముతామో, అప్పుడు దేవుడు సమస్తాన్నీ మార్చివేస్తారు.

గత 50 సంవత్సరాలుగా ఎఫ్ఎంపిబి వారు దక్షిణ గుజరాత్ లో చేస్తున్న పరిచర్యను ఒకసారి చూసినట్లయితే, దంగ్స్

జిల్లా మరియు దాని చుట్టుపక్కల ఉన్న అనేక ఆదివాసి తెగలతో నిండిన ప్రాంతాలు, సంపూర్తిగా రూపాంతరతను పొందాయి. ఈ రూపాంతరీకరణ ప్రణాళికలో దేవుడు ఎఫ్ఎంపిబి ను వినియోగించుకోవడాన్ని మనం స్పష్టంగా చూడగలం. ఈ రూపాంతరీకరణా ప్రభావం, ఇప్పటికీ బలంగా ప్రతిధ్వనిస్తూనే ఉంది.



## స్వర్ణోత్సవ వేడుకలు

నాటి అతి చిన్న ప్రారంభం, నేడు ద్విగుణీకృతంగా వర్ధిల్లి, జరిగిన ప్రభావపూర్వక పరిచర్య ద్వారా బహు తరతరాలకు ఫలాలు అందించే స్థాయికి చేరుకుంది. మనం చూసే ఈ ప్రభావపూర్వక రూపాంతరీకరణ సంఖ్యాపరమైనది మాత్రమే కాదు, ఇది ఏడేడు తరాల రూపాంతరీకరణ. కీర్తనలు 78 చెప్పినట్లు, మనం కూడా మన తర్వాతి తరాల వారికి ప్రభువు చేసిన ఆశ్చర్యకార్యాల గురించి తప్పక తెలియజేయాలి. 2026 జనవరి 24-26 తారీఖుల మధ్య జరిగిన స్వర్ణోత్సవ వేడుకలలో ఎఫ్ఎంపిబి వారు ఈ పనినే చేశారు.

లోతైన ఆత్మీయత, ఐక్యతా వేడుకగా ఈ సందర్భం చిరస్మరణీయంగా నిలిచిపోయింది. సిఎన్ఐ మోడరేటర్ గారైన ఘన డా. పారితోష్ కానింగ్ గారు, సి.ఎన్.ఐ గుజరాత్ బిషప్ గారైన ఘన రెవ డాక్టర్ సిల్వాన్స్ ఎస్ క్రిస్టియన్ గార్ల హాజరు, ఈ వేడుకకు మరింత శోభ వచ్చింది. వీరు అందించిన దైవ వర్తమానాలు కూడివచ్చిన వారందరూ విశ్వాసంలో స్థిరంగా నిలబడడానికి, మిషన్ పట్ల మరింత బాధ్యతతో ఉండటానికి ప్రేరణగా మరిన్ని ఆధ్యాత్మిక సవాళ్లను అందించాయి.

అంతేకాదు, భారతదేశ నలుమూలల నుండి వచ్చిన అసంఖ్యాక సంఘ నాయకులు, వేలాది మంది గుజరాత్ మిషన్ ఫీల్డ్లకు చెందిన కుటుంబాల హాజరుతో, ఈ వేడుక సంతోషానందాల స్తుతిగీతాలతో నిండిపోయింది. వీరందరి రాక, దేవుని పరిచర్య పట్ల మనందరికీ ఐక్యంగా ఉన్న నిబద్ధత, దర్శన భాగస్వామ్యాన్ని ప్రతిబింబింప చేసింది. దేవుని పిలుపు, హృదయపూర్వక పరిచర్య. స్థిరమైన విశ్వాసాలతో గతంలో మరియు నేడూ పరిచర్య చేస్తున్న పరిచారకులందరికీ గౌరవ శుభాభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తు దర్శనాన్ని నేటి యువతలో ప్రజ్వలింపజేసింది.

వేడుక మూడు రోజులూ, ఎఫ్ఎంపిబి- అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి గారు, ప్రధాన కార్యదర్శి గారు మరియు కార్య నిర్వాహక సభ్యులందరూ చురుకుగా పాల్గొనడం ఈ వేడుకు ప్రాముఖ్యతను, అదనపు ఆకర్షణగా నిలిచాయి. ఈ సమయంలో వర్తమానం అందించిన ఎఫ్ఎంపిబి అధ్యక్షులు వారు- దేవుని పిలుపు, మన జీవిత ఉద్దేశాలకు సంబంధించిన సవాళ్లను లోతుగా స్పృశించారు. మరియు కూడి వచ్చిన విద్యార్థులందరూ -ఐఏఎస్ మరియు ఐపీఎస్ ఆఫీసర్లుగా, మంత్రులు మరియు ముఖ్యమంత్రులుగా, సంచాలకులుమరియు ప్రధాన సంచాలకులుగా, డాక్టర్లు మరియు లాయర్లుగా, శాస్త్రవేత్తలుగా రూపాంతరం చెంది దేశానికి మూలస్తంభాలుగా నిలుస్తూ, సమాజానికి సేవ చేస్తూ, దేశ ఐక్యతను కాపాడే విశ్వాసులుగా నిలవాలని తన వర్తమానంలో సూచించారు.

## మోడరేటర్ గారికి, బిషప్ గారికి కృతజ్ఞతలు

ఈ స్వర్ణోత్సవ వేడుకలలో గుజరాత్ రాష్ట్రంలో పరిచర్య చేస్తున్న ఐదుగురు మహిళా మిషనరీలతో పాటు, 50 మంది మిషనరీలను గుజరాత్ రాష్ట్ర బిషప్ గారు దైవ పరిచర్యకై ప్రతిష్టించారు. వీరితో పాటు 50 మంది నిబద్ధతగల యువ్వనస్థులను సువార్తికులుగా దైవ పరిచర్యకై ప్రతిష్టించారు. అంతేకాదు, సమాజ శ్రేయస్సు కోసం మరికొన్ని కొత్త మిషన్ ఫీల్డ్లను, ఒక క్రొత్త ఇంగ్లీషు మీడియం పాఠశాలను, ఒక నర్సింగ్ కళాశాలను, రెండు హాస్టళ్లను, ఒక నాయకత్వ శిక్షణ కేంద్రాన్ని గుజరాత్ రాష్ట్రంలో ప్రారంభించబోతున్నాం. వీటన్నిటి నిమిత్తం, మోడరేటర్ గారు మరియు బిషప్ గారు ఎఫ్ఎంపిబి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గార్లు ప్రార్థించి,శంకుస్థాపన చేయడం జరిగింది. ఎఫ్ఎంపిబి కు తమ హృదయాంతరాళాలలో నుండి సహాయ సహకారాలు అందిస్తున్న గుజరాత్ రాష్ట్ర సిఎన్ఐ మోడరేటర్ గారు మరియు సిఎన్ఐ బిషప్ గార్లకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

భారతదేశంలో,ఎఫ్ఎంపిబి మరియు సిఎన్ఐ ల భాగస్వామ్యాన్ని బట్టి సంతోషిస్తూ, గత కొన్ని సంవత్సరాలుగా ఎఫ్-ఎంపిబి వారు సిఎన్ఐ డయోసిస్ వారికి 210 చర్చిలను ఏకీకృతం చేసి, పరిచర్యంలో ముందుకు కొనసాగుతున్నారు.




మిషన్‌ను మరింతగా ముందుకు తీసుకువెళ్లి వృద్ధి చేయటం కోసం, ఈ భాగస్వామ్య పరిచర్యను మరింతగా ముందుకు కొనసాగాలని కోరుకుంటున్నాం.

## ఇతరుల కోసం మీరేం చేస్తున్నారు

నోబుల్ శాంతి బహుమతి గ్రహీత మరియు పౌరహక్కులు నాయకుడూ-యైన డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్, జూనియర్ గారు- "మన జీవితంలో నిరంతరం వెంటాడే అతి ముఖ్య, అత్యవసర ప్రశ్న- ఇతరులకు నీవేం చేస్తున్నావు" అన్నదే అని అన్నారు. స్వకేంద్రిత జీవితం ఎన్నటికీ అసంపూర్ణమైనదే అని; నిజమైన సంపూర్ణత, సేవ లోనే ఉంటుందన్న విషయాన్ని ఈ మాటలు మనకు జ్ఞాపకం చేస్తాయి. ఎఫ్ఎంపిబి పరిచర్య యొక్క హృదయ సూత్రమైన ఈ సూత్రం ఆధారంగానే అనేక సంవత్సరాలుగా భారతదేశమంతటా పరిచర్య చేస్తున్నాం మనం.

బలహీనులకు భద్రత ఇచ్చినప్పుడు, దేశం బలమైంది అవుతుంది. బీదవారు ధనవంతులు అయినప్పుడు దుర్బలులు అజేయులు అయినప్పుడు మాత్రమే ఒక దేశం మంచి దేశం అవ్వగలదని, తద్వారా ఆ దేశ పౌరులలో నైతిక, ఆత్మీయ విలువలు పెంపొందుతాయని మేము ఎల్లప్పుడూ నమ్ముతాం. అందుకోసమే, ఎఫ్ఎంపిబి ఎల్లప్పుడు బలహీనుల పట్ల బాధ్యత కలిగి, వారిలో నైతిక -ఆత్మీయ విలువలను పెంచేందుకు పరిశ్రమిస్తుంది. ఆవిధంగా ఉన్నత విలువలతో భారతదేశ రూపాంతరీకరణకు మనమెల్లప్పుడూ కట్టుబడి ఉంటాం.

## శభాష్ మిషనరీలూ!

భారతదేశ వివిధ రాష్ట్రాల నుండి గుజరాత్ కి వచ్చి, అకుంఠిత దీక్షా- త్యాగాలతో, అద్భుత సేవా పరిచర్య చేస్తున్న మిషనరీలను బట్టి మేము ఎల్లప్పుడూ సంతోషిస్తూ, వారికి అభినందనలు తెలియజేస్తున్నాం. గుజరాత్‌తో పాటు, ఉత్తర భారతదేశంలోని వివిధ రాష్ట్రాల మిషన్ ఫీల్డ్‌లను ప్రారంభించాలన్న దర్శనం అప్పటి ప్రధాన కార్యదర్శి సహో. ఎమిల్ జె బసింగ్ మరియు ఫీల్డ్ డైరెక్టర్ గారైన సహోదరి సుందర రాజు గారిది.

గుజరాత్ రాష్ట్రంలోని వివిధ ఫీల్డ్‌లలో పరిచర్య చేసిన పథనిర్దేశిక పరిచర్య చేసిన సహో. ఎస్.డి. పాల్ రాజు, సహో. ఎబినేజర్ దాసన్, సహో. పాల్ రాజ్, సహో. బెన్ ఆలివర్, సహో. ఇశ్రాయెల్ దేవదాస్, సహో. జాన్సన్ బర్నబాస్, మిస్. మేరీ స్టెల్లా, మిస్. మేరీ ఆంథోనియమ్మ, రెవ. యస్. అరుణ్ రాజ్, శ్రీ. నేసమణి, శ్రీ. విక్టర్ మురుగేసన్, శ్రీ. నతానియేల్ లోగ రాజు గార్లను బట్టి దేవుని స్తుతిస్తున్నాం. అలాగే బైబిల్ అనువాద పరిచర్యలో సేవలందించిన శ్రీ. అలై చామి పాల్, శ్రీ. ఎస్. రాజేంద్రన్ గార్ల సేవ; అలాగే మన పరిచర్యలో అత్యద్భుత నాయకత్వ లక్షణాలను ప్రదర్శించిన- సహో. ప్యాట్రిక్ జాషువ, సహో. సామ్ కమలేశన్, సహో. పి. శామ్యూల్, డాక్టర్ చంద్రశేఖర్ మరియు ఇతర నాయకుల సేవలు గుజరాత్ మిషన్‌ను మరింతగా ముందుకు తీసుకువెళ్లాయి.

## నాయకులు నిర్మాణం, దేశ నిర్మాణం.

లేఖన విలువలతో, దేశం పైన మరియు సమాజం పైన ప్రభావపూర్వక ముద్ర వేయగల దేవుని బిడ్డలను వృద్ధి చేయడానికే ఎఫ్ఎంపిబి ని దేవుడు పిలుచుకున్నారు.

గుజరాత్, జార్ఖండ్, పంజాబ్ మరియు ఇతర ప్రదేశాల్లో పరిచర్య చేస్తూ, ఆయా ప్రజా సమూహాలలో అణచివేయబడుతున్న స్త్రీ, పురుషులకు విశ్వాసం ఐక్యత ధైర్యాలను అందిస్తూ వారిని నాయకులుగా తయారు చేశామని ఎఫ్ఎంపిబి ధైర్యంగా చెప్పగలదు. అంతమాత్రమే కాదు, భవిష్యత్ కాలంలో సమాజానికి హితం చేసిన నోబెల్ బహుమతి గ్రహీతలైన- మహాత్మా గాంధీ, మదర్ థెరిసా, నెల్సన్ మండేలా, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్, లై బిరియాకు చెందిన లేమా గ్బోవీ మరియు బిషప్ డెస్మండ్ వంటి నాయకులు ఈ సమాజాల నుండి తప్పక లేస్తారని మేము స్థిరంగా నమ్ముతున్నాం. ఎఫ్-ఎంపిబి, వ్యక్తిగత మరియు ఆత్మీయ రూపాంతరీకరణలో తన సేవా సమయాలను వెచ్చిస్తూ ; హోదా కంటే సేవకు, కీర్తి కంటే సత్యానికి ప్రాధాన్యత ఇస్తూ పరిచర్య చేస్తూ ఉండగా, నూతనీకరణ చెందిన జీవితాలు సమాజాలను నూతనీకరిస్తున్నాయి, నూతనీకరణ చెందిన సమాజాలు, నూతనీకరించబడిన ఆశీర్వాదకర దేశానికి బీజాలు వేస్తాయి.



కీర్తనలు 23:5 లో కీర్తనకారుడు, "నా గిన్నె నిండి పొర్లుచున్నది" అని కృతజ్ఞతాపూర్వక స్థిరత్వంతో ప్రకటించినట్లు, మన దేశానికి పొంగి పొరలే ఆశీర్వాదాలు తీసుకురావడానికై ఎఫ్ఎంపిబి ఉద్యమాన్ని మరియు అందులో భాగస్వాములైన మనలోని ప్రతి ఒక్కరినీ దేవుడు పిలుచుకున్నారు. 300 మిషనరీ ఫీల్డ్‌లలో ఉనికి కలిగి ఉన్న ఎఫ్ఎంబిపి, మరింత విస్తృత దర్శనం కలిగి, దేవుని చేతిలో చేయి వేసి, భారతదేశం అంతటా ప్రభావపూర్వక పరిచర్యను చేయడానికి మరింత విశాల దర్శనంతో ముందుకు కదులుతోంది.

## భారతదేశానికి పొంగిపొరలే ఆశీర్వాదం

స్నేహితులారా, పొంగి పొర్లడమంటే నిలువ నీరుగా ఉండకపోవటం. బహుమానాలను లేక ఆశీర్వాదాలను ప్రోగు వేసుకోవడానికి దేవుడు మనల్ని ఆశీర్వదించడం లేదు. పొంగిపోతున్న గిన్నె ,అనేకుల జీవితాలను స్పృశిస్తుంది. దేవుని కృప, ప్రేమ, దయాజాలుల కాలువగా ఉండటమే, దేవుడు మనకిచ్చిన పిలుపు.

పెరియామలై నుండి పెయింత్ వరకు, పంజాబ్ నుండి గుజరాత్ వరకు, మాల్టోల నుండి సంతాళుల వరకు జరిగించిన మన పరిచర్యను, నిరీక్షణ -స్వస్థతా గాధలతో నిండిన మన పరిచర్యను దేవుడు- మౌనంగా శక్తివంతంగా రాస్తూనే ఉన్నారు. మన పరిచర్యను ప్రపంచం గమనించకపోయినా, పరలోకం గమనిస్తూనే ఉంది.

వ్యాధిగ్రస్తులను స్వస్థత చేకూర్చడానికి సమ్మతించండి.

*దేశం, దేశ నాయకులలో నైతిక- ఆత్మీయ విలువల వృద్ధికై ప్రార్థించడానికి సమ్మతించండి*

*బీద, అణగారిన వారిని అక్కున చేర్చుకోవడానికి సమ్మతించండి*

*ప్రేమ, శాంతి సమాధానాలు, అహింసల గూర్చి మాట్లాడడానికి సమ్మతించండి.*

*తెరువబడిన ద్వారాల వద్ద సువార్తను పంచుకోవడానికి సమ్మతించండి.*

*నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న సమాజ అభ్యున్నతిలో పాల్గొనటానికి సమ్మతించండి.*

*మీ వద్ద ఉన్న వనరులను త్యాగపూర్వకంగా, సంతోషంగా పంచుకోవడానికి సమ్మతించండి.*

*వీటన్నిటిని దేవుని మాటలు, ప్రేమ, క్రియలతో ప్రదర్శించడానికి సమ్మతించండి.*

మనమందరమూ- నిరాశా నిస్పృహల మధ్య, నిరీక్షణ లేక చెడిపోయి పగిలిపోతున్న ఈ ప్రపంచంలో- వెలుగొంది, మంచి తన గాధలను, తీర్పుపై జయించే కృపా గాధలను వేడుక చేసుకునే గాధలను స్వస్థత- పునర్నిమాణ గాధలను రచిస్తున్నాం.

## దైవ దర్శన సమరేఖ పై

పక్షవాయువు గల వాని స్వస్థత కొరకు, పైకప్పు విరిచిన వారి వలె; అణగారిన, నిమ్న జాతుల వారికి అనేకుల సహాయ సహకారాలు అందించే, పైకప్పు విరిచే పాత్రను ఎఫ్ఎంపిబి చాలా జాగ్రత్తగా తీసుకుంటోంది. సమాజంలో నిరుపేదలకు, అణగారిన వారికి అనేక అంశాలలో- ప్రేమ, దర్శనం, నిబద్ధత ద్వారా, తగిన విధివిధానాల ద్వారా వారి వారి జీవితాలలో అభ్యున్నతి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తోంది ఎఫ్ఎంపిబి.

దేవుని రాజ్యమంటే , నీతి న్యాయాలతో ఉండే రాజ్యం. దయ- జాలులు, పరలోక జీవితంతో ముద్ర వేయబడిన రాజ్యం. ఈ లోకంలో, దేవుని రాజ్య స్థాపన అనే దైవిక దర్శన సమరేఖపై ధైర్యంగా నిలబడుతోంది ఎఫ్ఎంపిబి.

## పరిచర్యకై – మీరు అందుబాటులో ఉండటమే ముఖ్యం. మీ విధేయతయే ముఖ్యం. మీ ప్రమేయమే ముఖ్యం.

ఎప్పుడైతే మీ గిన్నె పొర్లుతుందో, అప్పుడే మరొకరి గిన్నె నింపబడుతుంది. మనమందరం పొంగిపొరలే ఆశీర్వాదాలు, వెళ్ళు లేదా పంపు అని దర్శనం, పరిచర్యలో భాగస్వామ్యమయ్యే దేవుని పిలుపును బట్టి జీవించుదాం.

– **శ్రీ. జాన్ సామ్యూల్**, ఎఫ్ఎంపిబి అధ్యక్షులు

# ఎఫ్ఎంపిబి గుజరాత్ వారి
# స్వర్ణోత్సవ వేడుకలు




## 50 సంవత్సరాల దేవుని విశ్వాస్యత

గుజరాత్ రాష్ట్ర 50 సంవత్సరాల పరిచర్యను పురస్కరించుకుని దేవుని స్తుతించడానికై, 2026 జనవరి 24 - 26 తారీఖుల మధ్య ఎఫ్ఎంపిబి గుజరాత్ వారి స్వర్ణోత్సవ వేడుకలను ప్రార్థనాపూర్వకంగా, విజయవంతంగా నిర్వహించడానికి దేవుడు తన మహా కృపను చూపారు. ఈ వేడుకలోని ప్రతీ దినం,అపారమైన దేవుని కృపానడిపింపులను బట్టి దేవుని కీర్తిస్తూ, భవిష్యత్తు పరిచర్యకై నూతనీకరించబడిన నిబద్ధతలతో వేడుకగా సాగింది.

### మొదటిరోజు- 2026 జనవరి 24; సిల్వస్సా ఫీల్డ్, కర్చోంద్



గుజరాత్ రాష్ట్ర ఎఫ్ఎంపిబి వారి స్వర్ణోత్సవ వేడుకలు 2026 జనవరి 24వ తారీఖున సిల్వస్సా పీల్డ్‌లోని కర్చోంద్ లో ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించబడ్డాయి. ఈ చారిత్రక కార్యక్రమం, దేవుని స్పర్శ మరియు ఆశీర్వాదాలకై ఫీల్డు మిషనరీ గారి ప్రార్థనతో ప్రారంభించబడింది.

ఆ తరువాత గాయక బృందం వారి దైవ కీర్తనలు, ఆహుతులందరి హృదయాలను కృతజ్ఞతా స్తుతులతో నింపివేశాయి. సహ్యాద్రి ప్రాంత మిషనరీలు, విచ్చేసిన అతిధులందరినీ పూలమాలలు, జ్ఞాపికలతో సాదరంగా ఆహ్వానించారు. అనుభవజ్ఞ,మాజీ మిషనరీలు ఆ ప్రాంతంలో తాము చేసిన పరిచర్య, అనుభవాలను అందరితో పంచుకుంటూ దశాబ్దాల పాటు దేవుడు మన పరిచర్య పట్ల చూపిన విశ్వసనీయత కృపకు సాక్షులుగా నిలిచారు.

ఆరావళి ప్రాదేశిక కార్యదర్శి గారు, గత 50 సంవత్సరాలలో జరిగిన గుజరాత్ పరిచర్య, ఎదుర్కొన్న సవాళ్లు, త్యాగాలు, మైలురాళ్లను అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో, మన మిషన్ మరింతగా ముందుకు తీసుకువెళ్లడం కోసం - అహ్వా పిల్లల హాస్టల్, ఖేర్గావ్ లో ఎల్‌టిఐ మరియు సిటిసి ల కొరకు వేసిన శంకుస్థాపనలు ప్రముఖ ఆకర్షణగా నిలిచాయి. ఈ ఆశీర్వాదకర పరిచర్యా యాత్ర ను నిరంతర జ్ఞాపకం గా మిగిల్చే విధంగా, స్వర్ణోత్సవ వేడుకల జ్ఞాపక పుస్తకాన్ని గౌరవ అతిధులు ఆవిష్కరించారు. గుజరాత్ రాష్ట్రంలో పరిచర్య చేసిన విశ్రాంత మిషనరీలు ,ఈ ప్రాంత కార్యాలయాలలోనూ, నాయకత్వ బాధ్యతలు నిర్వర్తించిన మిషనరీలు మరియు భారతదేశంలోని నలుమూలల నుండి విచ్చేసిన విశ్వాసులు మరియు మిషరీలు ఈ వేడుకల లో పాల్గొని దానికి ఘన ఆత్మీయ శోభను తీసుకువచ్చారు.దేవుని పేరిట,ఆయన నామ



మహిమార్థం జరుగుతున్న ఈ కూడికకు సుమారుగా 4500 మంది విశ్వాసులు హాజరయ్యారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఎస్ఐ బిషప్ మరియు ఉప మోడరేటర్ గారైన ఘన రెవ డాక్టర్ సిల్వాన్స్ ఎస్ క్రిస్టియన్ గారు, విచ్చేసిన వారందరికీ దైవ వాక్య శుభాశీస్సులను అందజేశారు. ఆ విధంగా మొదటి రోజు సంతోషానందాలు, సహవాసం, కృతజ్ఞతాస్తుతులు, ప్రేమ విందుతోనూ ముగిసింది.
ఆరోజు సాయంత్రం బొంత చర్చిలో నిర్వహించబడిన దైవ ప్రతిష్ఠా కార్యక్రమంలో 50 మంది మిషనరీలు మరియు సువార్తికులను దైవ పరిచర్యకై ప్రతిష్టించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఘన రెవ డా సిల్వాన్స్ ఎస్ క్రిస్టియన్ గారు ప్రార్థనా పూర్వకంగా నిర్వహించారు, తద్వారా ఇది భయభక్తులతో కూడిన ఆత్మీయ జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఈ పరిశుద్ధ కార్యక్రమాన్ని బట్టి దేవుని స్తుతిస్తున్నాం.

## రెండవ రోజు- 2026 జనవరి 25; సెయింట్ థామస్ ఇంగ్లీష్ పాఠశాల ఝూవ్డ

స్వర్ణోత్సవ వేడుకల రెండవ రోజు, ఝూవ్డాలోని సెయింట్ థామస్ ఇంగ్లీష్ స్కూల్ నందు నిర్వహించబడింది. విద్య మరియు మిషన్ పరిచర్యల ద్వారా దేవుడు మన పరిచర్య పట్ల చూపిన విశ్వాస్యతనుబట్టి దేవునికి మహిమ, కృతజ్ఞతాస్తుతులు చెల్లించబడ్డాయి.



ఆదివారం ఆరాధనలతో ప్రారంభమైన ఈ రెండో రోజు – ఒప్పుకోలు, ఆరాధన, కృతజ్ఞతాస్తుతులతో నిండిపోయింది. ఈ ఆరాధనలో, గాయక బృందం వారు మరియు విద్యార్థులు ఎంతో చురుకుగా పాల్గొని, ఇక్కడి వాతావరణమంతటినీ సంతోషానందాలు భయభక్తులతో నింపేశారు. ఆ తరువాత, క్రైస్తవుని నడవడిక, నిబద్ధత, బాధ్యత మరియు భవిష్యత్ తరాల వారిని విశ్వాసం, క్రమశిక్షణలో నడపటానికి అవసరమైన దిశానిర్దేశ వర్తమానాలు అందించబడ్డాయి.
ఎఫ్ఎంపిబి అధ్యక్షులైన శ్రీ జాన్ శామ్యూల్ గారు తన వర్తమానంలో, దైవిక విలువలను జీవిత పునాది స్థాయి నుండి కలిగి ఉండి జీవించాలని ఇచ్చిన వర్తమానం విచ్చేసిన యువ్వనస్థులను విద్యార్థులను ఎంతో ప్రేరేపించింది. ఆయన వర్తమానం, మన పరిచర్యలో మనం చేసే విద్యా పరిచర్య అనేకమంది వ్యక్తిగత జీవితాలను, విశ్వాసాలను మార్చేందుకు ఏవిధంగా ఉపయోగపడగలదో అనే దైవిక దర్శనం వైపుకు అనేకులను నడిపించింది.
స్థానిక, సామాజిక అభివృద్ధిలో ఎఫ్ఎంపిబి వారి సెయింట్ థామస్ ఇంగ్లీష్ పాఠశాల యొక్క సేవలను గుర్తిస్తూ స్థానిక ఎమ్మెల్యే గారైన శ్రీ మోహన్ భాయ్ గారు మన వారిని ప్రత్యేకంగా సత్కరించారు.
రెండో రోజు ముగింపు కార్యక్రమంలో రెండు ముఖ్యమైన అంశాలు చోటు చేసుకున్నాయి.
గుజరాత్ రాష్ట్ర గిరిజన తెగలకు సంబంధించిన ఘన సంస్కృతి సాంప్రదాయాలను మరియు ఎఫ్ఎంపిబి వారి గుజరాత్ పరిచర్యకు సంబంధించిన చారిత్రక అంశాలను భద్రపరిచే మ్యూజియంను ప్రారంభించడం జరిగింది.
ఆ తరువాత, మన ఐక్యత, సహవాసం, కృతజ్ఞతాస్తుతులకు ఆలంబనమైన ప్రేమా విందు నిర్వహించడం జరిగింది.

## మూడవరోజు -2026 జనవరి 26; ఫోక్డి, నేత్రంగ్

స్వర్ణోత్సవ వేడుకల మూడవ మరియు చిట్టచివరి రోజును నేత్రంగ్‌లోని ఫోక్డీలో నిర్వహించడం జరిగింది. ఆ రోజు గణతంత్ర దినోత్సవం కావడంతో, ఆ రోజు కార్యక్రమాన్ని మన ఎఫ్ఎంపిబి అధ్యక్షులలైన శ్రీ జాన్ సామ్యూల్ గారు

మన జాతీయ జెండాను ఎగరవేసి, జెండా వందన కార్యక్రమాలతో ఆ రోజును ప్రారంభించారు మరియు ఆ తరువాత మోడరేటర్ మరియు ఉప మోడరేటర్ గార్లు గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన కవాతు, ఇతర కార్యక్రమాలను ముందుకు నడిపించారు. స్వేచ్ఛ, నిరీక్షణ మరియు పరిశుద్ధాత్మ దేవుని నడిపింపులకు ప్రతీకయైన పావురాన్ని కూడా ఈ సందర్భంగా ఎగరవేయడం జరిగింది.





విచ్చేసిన అతిథులందరినీ రెవ విజయ్ ఐజక్ గారు సగౌరవంగా ఆహ్వానించిన తర్వాత, ఉపాధ్యక్షుల వారు, కోశాధికారి గారు మరియు ప్రధాన కార్యదర్శి గారు అందరికీ జ్ఞాపికలను ఇచ్చి సత్కరించారు. సంఘం నూతనీకరించబడిన విశ్వాసం, నిబద్ధతలతో, ఎదురవబోతున్న సవాళ్లను స్వీకరించాలని సిఎస్ఐ మోడరేటర్ గారు తన దైవ వర్తమానంలో తెలియజేశారు. భవిష్యత్ సేవ మరియు ఇతర పరిచర్యలకు సరికొత్త ప్రారంభ సూచికగా నిలుస్తున్న శంకుస్థాపనా కార్యక్రమాలతో స్వర్ణోత్సవ వేడుక ముగిసింది.

**ముగింపు**

గత 50 సంవత్సరాలుగా దేవుడు మన పట్ల చూపిస్తున్న నిష్ఫలం కాని కృపకు శక్తివంతమైన సాక్ష్యంగా ఈ స్వర్ణోత్సవ వేడుకలు నిలుస్తున్నాయి. దేవుడు మన పట్ల చూపిన కృప, ఆశీర్వాదాలు, నడిపింపు, కాపుదలను బట్టి విచ్చేసిన వారందరి హృదయాలు కృతజ్ఞతలతో నిండిపోయాయి. గత కాలమంతా తన విశ్వాస్యతతో మన పరిచర్యను ముందుకు నడిపించిన మరియు భవిష్యత్తులో నడిపించబోతున్న మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు వారికే సమస్త మహిమ ఘనత ప్రభావాలు చెల్లును గాక!

ఇంతవరకు యెహోవా మనకు సహాయము చేసెను. 1 సమూయేలు 7 12

– **రెవ. ఐజక్ రాజ,** పశ్చిమ జోన్ కార్యదర్శి



# మిషనరీ ప్రతిష్ఠ

2026 జనవరి 18 తారీకు సాయంత్రం మచ్చబొల్లార, "ద శాంక్చురి ఆఫ్ ఆల్ఫా అండ్ ఒమేగా చర్చ్" ప్రాంగణమంతా ఆ రోజు నిర్వహించబోతున్న మిషనరీ ప్రతిష్ఠాపనా కార్యక్రమం వలన కృతజ్ఞత భయభక్తులు మరియు నూతనీకరించబడిన నిబద్ధతలతో నిండిపోయింది.

గుజరాత్ రాష్ట్ర పరిచర్య తాను ఎదుర్కొన్న సవాళ్లు, విశ్వాసంతో కూడిన తన ప్రయాణం, దైవిక పిలుపు- నడిపింపులకు సంబంధించిన మిషనరీ సాక్ష్యంతో ఆరోజు సాయంత్ర కూడిక ప్రారంభమైంది. ఆ తర్వాత, కూడి వచ్చిన వారందరికీ మిషన్ బాధ్యత, ప్రార్థన, ఇతోధిక సహాయ సహకారాలు మరియు దైవ పిలుపుకు చూపించవలసిన విధేయత వంటి ప్రోత్సాహకర,శక్తివంతమైన వర్తమానాన్ని పాస్టర్ గారు అందజేశారు.

ఐదుగురు పాస్టర్లు కలిసి మన మిషనరీని దైవ పరిచర్యకు ప్రతిష్టించడం, కూడిక కు వన్నె తెచ్చింది. ప్రార్థనాత్మ, సత్ హృదయాలతో వీరందరూ మన మిషనరీ పై చేతుల నుంచి మన మిషనరీ ను దైవ పరిచర్యకు ప్రతిష్టించారు.

ప్రార్థన, ఇతోధిక సహాయ సహకారాలు, దేవుని మిషన్‌ను దేశంలోని మూల మూలలకూ తీసుకువెళ్లాలని ఐక్య ఉద్దేశాన్ని అందరికీ పంచుతూ, సంఘం సైతం ఈ మిషన్ కార్యక్రమంలో పాల్గొంటూ, ఎదురవుతున్న సవాళ్లను అధిగమించే దృక్పథాన్ని నింపిన ఆ సాయంత్రం ఎంతో ఆశీర్వాదకర, చిరస్మరణీయ జ్ఞాపకంగా ముగిసింది.

– **ఎఫ్ఎంపిబి కుటుంబం,** సికింద్రాబాద్.



# స్వర్ణోత్సవ సంరంభ ప్రతిష్టా కూడిక

## మహిళా సాధికారికత మరియు పవిత్ర పిలుపు వేడుక







జనవరి 24వ తారీఖు సాయంకాలనా స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా బొంత చర్చి నందు భయ భక్తులు సంతోషానందాల మధ్య మిషనరీల ప్రతిష్టాపన కూడిక నిర్వహించబడింది. ఈ కూడిక ఉత్తర భారతదేశ డిప్యూటీ మోడరేటర్ గారు మరియు సిఎన్ఐ బిషప్ గారైన ఘన రెవ డా. సిల్వాన్స్ క్రిస్టియన్ గారు ముందుండి ఘనంగా నిర్వహించారు. ఈ చారిత్రాత్మక కూడికలో 50 మంది మిషనరీలు, 33 మంది డీకన్లు గా,17 మంది ప్రెస్ బైటర్లుగా దైవ పరిచర్యకై ప్రతిష్టించబడ్డారు. ఈ 33 మంది డీకన్లలో ఐదుగురు మహిళా మిషనరీలు ఉండటం ఎంతో ప్రాముఖ్యనీయమైన అంశం. వీరందరూ ఘన నిబద్ధతతో ఎఫ్ఎంపిబి గుజరాత్ లో మిషనరీలుగా పరిచర్య చేస్తున్నారు. ఈ శుభ సందర్భం, పరిశుద్ధాత్మ దేవుని నడిపింపుకు సంఘాల విధేయతకు, దేవుని మిషన్ దర్శనానికి తాము చూపుతున్న విధేయతకు తార్కాణంగా నిలిచింది. అంతేకాక, దేవుడు మానవీయ విలువలు, పరిమితులకు సంబంధం లేకుండా తన దైవిక ఉద్దేశాల ప్రకారం వ్యక్తిని పిలుచుకుంటారనడానికి ఈ పవిత్ర సందర్భం శక్తివంతమైన సాక్ష్యంగా నిలిచింది. స్త్రీల యొక్క హక్కులు మరియు వారు సాధించిన విజయాలను గుర్తుపెట్టుకునే మహిళా దినోత్సవాలకు మించిన అంశమైన మహిళల ఆత్మీయ సాధికారికత, దేవుని విమోచనా ప్రణాళికలో పాత్రలుగా స్త్రీలు సైతం ఉన్నారనే లోతైన సంజ్ఞను ఈ ప్రతిష్టాపనా కార్యక్రమం సమాజానికి అందించింది. మన ఈ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన మహిళా మిషనరీల ప్రతిష్టాపనా కూడిక, క్రీస్తులో మరియు పరిచర్యలో– దేవుని పిలుపు, విశ్వాస్యత, విధేయతలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నదానికి సాక్ష్యంగా నిలిచింది.

**లేఖనాలు మనకు జ్ఞాపకం చేస్తున్నట్లు:**

“అంత్యదినములలో, నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను, మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు.” అ.కా 2:17

పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు". గలతీ 3:28.
ఈ చారిత్రక సందర్భం, విశ్వాసం- విధేయత- లింగ భేదాలు లేక పరిచర్యలో ముందుకు వెళ్ళినప్పుడు దేవుని నామానికి మహిమ కలుగుతుందని, తద్వారా ఆయన రాజ్యం విస్తరిస్తుందని మనకు జ్ఞాపకం చేస్తుంది.

**ప్రార్థనాంశాలు**

1. దేవుని పిలుపును బట్టి ఆయనకు కృతజ్ఞతలు: తన పరిచర్యలో స్త్రీ-పురుషులను పిలుచుకున్న విధానాన్ని బట్టి మరియు ఈ స్వర్ణోత్సవ వేడుకలను బట్టీ దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాం.
2. మహిళా సాధికారికత: ఈ ఐదుగురు మహిళా మిషనరీలు, పరిశుద్ధాత్మ తో నిరంతరం నింపబడుతూ- ధైర్యం, జ్ఞానం, కృపలతో దేవుని ప్రజలను సేవించునట్లు.
3. బలము మరియు భద్రత ఈ మహిళా సేవకురాళ్లు తమతమ మిషన్ ఫీల్డ్‌లలో పరిచర్య చేస్తున్నప్పుడు, దేవుడు వారికి భద్రతను అనుగ్రహించుటకు మరియు అవరోధాలు- నిరుత్సాహకర పరిస్థితులు ఎదురవుతున్నప్పుడు వీరికి బలాన్ని అనుగ్రహించుటకు.
4. ఫలాలు మరియు విశ్వాసభరత, ఫలభరిత సేవ: దైవ పరిచర్యకై ప్రతిష్ఠించబడిన 50 మంది మిషనరీలూ నిరంతరం నిలిచి ఉండే ఫలాలను ఫలిస్తూ, ప్రేమ, అణకువ, క్రీస్తును పోలిన దయా జాలులను కలిగి పరిచర్య చేయుటకు.
5. భవిష్యత్తు మహిళా నాయకురాళ్లకై: భారతదేశంలోని అనేకమంది మహిళా విశ్వాసులు దేవుని పిలుపుతో, విశ్వాసంతో ముందుకు వచ్చి సంఘ మరియు మిషన్ ఫీల్డ్‌లలో నాయకురాళ్లుగా ఎదగగలుగుటకు

**– శ్రీమతి మగ్దలేనే గ్రేస్,** పశ్చిమ జోన్

# మిషన్ ఫీల్డ్ నుండి మిషన్‌కు సాయం



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిత్తూరు ప్రాంత పలమనేరు మిషన్ ఫీల్డ్‌లో చారిత్రాత్మక మైలురాయి**

పలమనేరు మిషన్ ఫీల్డ్‌లో దేవుడు చేసిన ఘనకార్యాన్ని బట్టి దేవుని స్తుతిస్తున్నాం. 2026 జనవరి 4వ తారీఖున అప్పినపల్లి చర్చిలో మన పరిచర్య ద్వారా రక్షించబడిన రెండు కుటుంబాలు, ఉత్తర భారత దేశంలో పరిచర్య చేస్తున్న ఇద్దరు ఎఫ్ఎంపిబి మిషనరీలకు దాతృత్వం వహించడానికి సంతోషంగా ముందుకు వచ్చారు. ఈ మిషనరీ ప్రతిష్టాపనా కార్యక్రమం, పలమనేరు మిషన్ ఫీల్డ్ చరిత్రలో అతి ప్రాముఖ్యమైన,చారిత్రాత్మక సందర్భంగా నిలిచిపోయింది.
రాజస్థాన్ రాష్ట్ర ఖేర్వారా ఫీల్డ్‌లో పరిచర్య చేస్తున్న మిషనరీకి, శ్రీమతి శ్రీ విశ్వనాథ్ దంపతులు దాతృత్వం వహించడానికి ముందుకు వచ్చారు. అలాగే మహారాష్ట్రలోని షిర్పూర్ హాస్టల్లో పరిచర్య చేస్తున్న మిషనరీకి శ్రీ కృష్ణమూర్తి గారు దాతృత్వం వహించడానికి ముందుకు వచ్చారు. ఈ అద్భుతమైన సందర్భం ఎఫ్ఎంపిబి చరిత్రలోనే గొప్ప మైలురాయిగా నిలిచిపోతుంది. ఎందుకంటే, మిషన్‌లలో ఎప్పుడూ మిషన్ ఫీల్డ్‌గా ఉంటూ మిషన్ నుండి సహాయ పొందటం సర్వసాధారణం. అయితే ఇక్కడ ఒక మిషన్ ఫీల్డ్ నుండి మిషన్ కు సహాయం పంపడం, ఆత్మద్భుత ఆత్మీయ ఎదుగుదలకు తార్కాణంగా నిలుస్తుంది. ఈ చారిత్రాత్మక దినాన, మన మిషన్ ద్వారా రక్షింపబడి, ఆత్మీయ ఎదుగుదల పొందిన ఇద్దరు స్థానిక విశ్వాసులు మన మిషన్‌కు ఇతోధిక సహాయ సహకారాలు అందించటానికి ముందుకు రావడంతో, ఒక చారిత్రాత్మక సంఘటన సంభవించింది.
పలమనేరు ఫీల్డ్ చరిత్రలో దేవుడు చూపుతున్న విశ్వాస్యతను ఈ సంఘటన ద్వారా నమోదు చేస్తున్నాము. దేవుని గొప్ప ఆజ్ఞను నెరవేర్చడానికి ముందుకు వచ్చిన ఈ విశ్వాస ప్రథమ ఫలాలు, అనేకులకు తమ బాధ్యతను గుర్తు చేస్తూ, పలమనేరుతో పాటు భూమ్యాగాధాల వరకూ సువార్తను ప్రకటించే దర్శనం విషయంలో అందరి మనోనేత్రాలను తెరవగలవని ప్రార్థనాపూర్వకంగా ఆశిస్తున్నాం.

**– రెవ పాల్ కుప్పు స్వామి,** పలమనేరు మిషన్ ఫీల్డ్

మార్చి
# 1
ఆదివారం

### పుట్టిన రోజు
టింగ్గై జెమి, డల్‌జాకం సొంతక్, శ్రీమతి సురభి జీరో అషోక్ నాయక్, శ్రీమతి ఎల్లా పెమై జెమె, బినోత్ సాంప్రమలి, లున్‌కిం టోంకం ఖోంగ్‌సై, డిటున్‌బౌ కె. జయబీర్ సింగ్, లెత్‌ఖోలున్ బటే, కుల్దీప్ సింగ్, శ్రీమతి తింగ్‌నై నెంగ్ సింగ్సన్, ఎస్. బిహే, ఓంప్రకాష్ గప్తా, జి. తంగ్‌వంగ్‌సంగ్, ఎల్. జంఖోన్‌గం హోయ్‌కిప్, శ్రీమతి మార్గరెట్ సింగ్ దాస్, నింగ్‌తౌజం అలోన్‌సింగ్, శ్రీమతి హోయ్‌తిన్ మాతే లాల్

# జమ్ము
## ధర్
### లున్జా లాల్ సోంజ్లట్ & మేరీ
స్తుతి: కడి గ్రామం నుండి మూడు కుటుంబాలు, దిరెట్టి గ్రామం నుండి రెండు కుటుంబాలు సువార్తకు స్పందిస్తున్నాయి. పరమశివ కు ఇచ్చిన ఆత్మీయ దిశానిర్దేశం వలన, అతనితో పాటు అతని ముగ్గురు స్నేహితులు కూడా ఆరాధనకు హాజరవుతున్నారు. క్రీస్తు సువార్తకు తమ హృదయాలు తెరచిన దేవ్రాజ్ మరియు అతని బంధువులు.

ప్రార్థన: బిమల్ ప్రకాష్,సకిల్ తాప, దేవరాజ్ ల కుటుంబాలు పూర్తిగా దేవునికి లోబడుటకు. ముఖేష్‌కు తగిన ఉద్యోగం లభించుటకు మరియు అతనికి క్రైస్తవ జీవిత భాగస్వామి లభించుటకు. ధర్ ప్రాంతంలో భద్రతతో కూడిన ఆరాధనా ప్రదేశాన్ని ఏర్పాటు చేయగలుగుటకు. దైవిక భక్తి,నిబద్ధతా హృదయాలతో, అవసరమైన ప్రాంతాల్లో పరిచర్య చేసే స్వచ్ఛంద పరిచారకుల ను దేవుడు లేపుటకు.

## రాంఘర్
### జాన్ ఎజుంగ్ & లిబేని జామి
స్తుతి: అనేక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ మన నిరంతర ప్రార్థనకు స్పందనగా, దేవుడు కొత్తగా 10 గ్రామాల్లో సువార్త ప్రకటించడానికి కృప చూపారు. మన విశ్వాసి అశోక్ గారి కుమారునికి విదేశీ పర్యటన నిమిత్తం వీసా లభించింది. దాపాలాల్ గ్రామంలో సంజయ్ కుమార్, కానాల గ్రామంలో నీతూ, నిషా అనే కొత్త పరిచయాల ను దేవుడు అనుగ్రహించారు. మన పరిచర్యకు విశ్వాసంతో సహకరిస్తున్న నీతు సుదేష్.

ప్రార్థన: విశ్వాసియైన రాజకుమార్‌ను అడ్డగిస్తున్న అతని భార్యను దేవుడు ప్రేమతో స్పృశించునట్లు. క్రైస్తవేతర మరియు పోకిరీ బృందాలు నిరంతర నిఘాపెడుతున్న మన మిషనరీలు, పరిచారకుల సంరక్షణ కొరకు. క్రైస్తవ విశ్వాసాన్ని బట్టి మన విశ్వాసి కార్డోరీలాల్ ను విడిచి వెళ్లిన అతని భార్య కొరకు. భారత సైన్యంలో చేరడానికి సిద్ధపడుతున్న అనితకు దేవుడు బుద్ధి, జ్ఞాన, బలాలను అనుగ్రహించుటకు. బోర్డు పరీక్షలు వ్రాస్తున్న మన విశ్వాసుల పిల్లలందరి ఆరోగ్యం కొరకు.

మార్చి
2
సోమవారం

## నరోత్

### సియాన్ లున్తాంగ్ జౌ & లింగ్ నైహోయ్

స్తుతి: మన పరిచర్యకు అనేక అవరోధాలు ఎదురవుతున్నా, మన మూడు రోజులు ఉపవాస ప్రార్ధన ఎంతో ప్రశాంతంగా ముగిసింది. కిడ్నీలో రాళ్ల నుండి స్వస్థత పొందిన అంజలి. వైద్యులు ఆశలు వదులుకోమని చెప్పినా, మన విశ్వాసుల నిరంతర ప్రార్ధన ద్వారా అత్యద్భుతంగా స్వస్థత పొంది బ్రతికిన ఒక సంవత్సర బాలుడైన అభిషేక్. మన మిషనరీల 21 రోజుల ఉపవాస ప్రార్ధన ద్వారా 9 కొత్త కుటుంబాలు సంఘంలో చేరాయి. పట్టిమోర్, నున్గాల్ ప్రాంతాలలో కొత్త ఆరాధన బృందాలు స్థాపించబడ్డాయి.

ప్రార్ధన:మాదకద్రవ్య బానిసత్వం నుండి సబి, రోహిత్, రిష్వర్దాస్, బిందు, డానియల్, జార్జ్, పరాస్ విడుదల కొరకు. కొండ ప్రాంతాల్లో సువార్త పరిచర్య కు ద్వారాలు తెరవబడుటకు, పరిచర్యకున్న అవరోధాలు తొలగిపోవుటకు. గుజార్ కొండకోనల్లో జీవనం సాగిస్తున్న అటవీజాతి ప్రజలు సువార్తకు స్పందించుటకు. ఆర్తి, మను లకు దేవుడు బిడ్డలను అనుగ్రహించుటకు. కుల, సామాజిక హెచ్చుతగ్గుల ను కలిగి ఉన్న విశ్వాసులందరూ వాటిని వీడి ఐక్యంగా దేవుని ఆరాధించగలుగుటకు.

## రియాసి

### షేక్ సుభాని & ఎమీ భక్య

స్తుతి: దేవుని కృపతో, అగ్ని ప్రమాదం నుండి అత్యద్భుతంగా బయటపడిన బిపిన్ కుమారి. ఈ ప్రాంతంలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన వి.బి.యస్‌కు హాజరైన 25 మంది చిన్నారులు. కిడ్నీ సమస్య నుండి మన స్థానిక సువార్తికుడు సుమేష్ గారి కుమారునికి స్వస్థత. గత శీతాకాలంలో రోడ్డు ప్రమాదాల నుండి రెండుసార్లు మన మిషనరీలను దేవుడు కాపాడారు.

ప్రార్థన:రొమ్ము క్యాన్సర్ నుండి అంజలి కు, శారీరక బలహీనత నుండి గౌరవ కుమార్ కు, గర్భాశయ కణితి నుండి రాజీ కు మానసికరుగ్మత నుండి అర్జున్ కుమార్ కు, మూర్ఛ వ్యాధి నుండి రవీందర్ కు స్వస్థతలు కలుగుటకు. శూల్ గ్రామంలో క్రొత్తగా ప్రారంభించబడిన ఆరాధనకు అనేకులు హాజరవుటకు. ఝురి గ్రామస్తులందరి రక్షణార్ధం. స్థానిక విశ్వాసులను బలపరచుట కొరకు సక్‌పక్తా గ్రామంలో ఒక చర్చిని నిర్మించ గలుగుటకు.

మార్చి
# 3
మంగళవారం

*పుట్టిన రోజు*

ఎ. జాన్ శామ్యుల్, జీవన్ రంజన్ మోహపత్ర,
శ్రీమతి ప్రస్తుత బాతి పాణి, ఎల్. తంగ్ ఖిన్ లియాన్
శ్రీమతి మెర్సీ ఎలిజబెత్ శివశంకరన్,

# హిమాచల్

## థానేదార్

### జెబర్సన్ & గాయత్రి. సి

స్తుతి: తీవ్రమైన చలిలో సైతం ఆరాధనకు హాజరైన విశ్వాసులు, ఆరాధనకు హాజరవుటలో కృప చూపిన దేవుడు. పత్తారి గ్రామంలో కొత్తగా ప్రారంభించిన ఆరాధనా కేంద్రానికి అత్యాసక్తితో వస్తున్న 20 మంది. ఆత్మల రక్షణ శిక్షణా శిబిరానికి హాజరైన అనేకులు, వాక్యం ఇతర వనరుల ద్వారా ప్రోత్సహించబడ్డారు. సింగల్, ప్రేమ్ నగర్ ప్రాంతాలలో సువార్త అందించడానికై దేవుడిచ్చిన అవకాశాన్ని బట్టి.

ప్రార్థన: కిమ్మీ, పార్వతి, సుమిత్ర, ముక్తి కుటుంబాల రక్షణకై. శివం ప్రాంతంలో క్రొత్తగా ఆరాధన కేంద్రాన్ని స్థాపించగలుగుటకు. కామెర్ల నుండి మంజు కు, మూత్రాశయ క్యాన్సర్ నుండి దిల్షారాకు, లివర్ సమస్య నుండి సుమిత్ కు స్వస్థతలు కలుగుటకు. క్రైస్తవ విశ్వాసం వలన అనేక హింసలను ఎదుర్కొంటున్న షీలా కొరకు. రెండు నెలల విరామంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన సంజయ్ మరియు అతని తోబుట్టువుల ఆదరణ కొరకు.

## రాంపూర్

### డౌజపావో & గ్రేట్ ఫ్లోరెన్స్

స్తుతి: జీప్ బృంద పరిచర్య ద్వారా 22 గ్రామాలలో సువార్త ప్రచురించబడింది. తీవ్ర మోకాళ్ళ నొప్పుల నుండి సీతాదేవికి స్వస్థత. మైగ్రేన్ నుండి అక్షరకు, మోకాళ్ళ వాపు నుండి అమృతకు ప్రార్థనల ద్వారా స్వస్థత. అవేరా గ్రామంలో జరుగుతున్న మందిర నిర్మాణం ఆటంకాలు లేకుండా పూర్తి చేయబడుటకు.

ప్రార్థన: సుధేష్ణ సుఖ ప్రసవం కొరకు. గర్భసంచి క్రిందికి జారి బాధపడుతున్న కీర్తన కొరకు. కడుపు వాపుతో బాధపడుతున్న యువన్. కాలి వ్రేళ్ళలో కణుతులతో బాధపడుతున్న రామగిరి, శారీరక -మానసిక అంగవైకల్యంతో బాధపడుతున్న జింబా, షుగర్ మరియు కాళ్లల్లో ఫ్రాక్చర్‌తో బాధపడుతున్న దీపా స్వస్థత కొరకు.

మార్చి
4
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

ఎస్. జాన్ బెర్లిన్; ఎం.పి. తిమ్మేష్, కిషాంత లిమ్మ, దినేష్ మరయు, శ్రీమతి పన్నురి మోష్లిన్ బిధన్

# పంజాబ్

## బుధలాడ

### ప్రతాప్ రహంగ్ & రష్మీ ప్రవ

స్తుతి: దేవుని కృపతో పంజాబ్ పోలీసు శాఖలో ఉద్యోగం పొందిన మన విశ్వాసి అర్షదీప్. జూబ్లీ వేడుకలలో జరిగిన ప్రార్థనల ద్వారా కిడ్నీ మరియు ఇతర అనారోగ్య సమస్యల నుండి విడుదల పొందిన బుధలాడ చర్చి విశ్వాసి ప్రియాంక రాణి. రెండున్నర సంవత్సరాలుగా కనిపించకుండా పోయిన సురోజ్ కౌర్, దేవుని కృప వలన ఒక వృద్ధాశ్రమంలో దొరికింది. విశ్వాసంలో జారిపోయిన వారు పశ్చాత్తాపంతో క్రీస్తు చెంతకు చేరారు.

ప్రార్థన: పెయింత్, పారెస్, లహెల్, కలన్, బరొత్త, అహ్మద్పూర్ గ్రామాలలో నిర్వహించిన సత్సంగ్ కార్యక్రమాల ద్వారా అనేకులు క్రీస్తు ప్రేమను అనుభవించగలుగుటకు. బస్త్రా, హమీర్ ఖర్, గుంతన్, వదల్గర్ గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శనలో ఆటంకాలు లేకుండునట్లు. భారత సైన్యంలో చేరే ప్రవేశ పరీక్ష వ్రాసిన దిల్ ప్రీత్ సింగ్ కొరకు. దేవుడు,మన స్థానిక సువార్తికులైన సుధేశ్ రాణి, జస్పాల్ సింగ్ లను తన పరిచర్యలో అద్భుతంగా వాడుకొనుటకు.

## భటిండ

### సంజీబ్ ఆనంద్ & ప్రస్తుతాబతి పాణి

స్తుతి: 3 గ్రామాల్లో జరిగిన ఔట్రీచ్ పరిచర్య, జీసస్ ఫిల్మ్ ప్రదర్శన. అపార్థాల కారణంగా విడిపోయిన జక్సీర్ సింగ్-రమన్‌దీప్ కౌర్ దంపతులు తిరిగి ఏకమగుటకు. వెన్నెముక పగులు నుండి పాండాసింగ్, దైవ స్వస్థతతో చక్కగా నడుచుటకు, కూర్చుండుటకై. కొత్తగా ఆరాధనకు హాజరవుతున్న హంషేర్ కుటుంబం. సువార్తకు స్పందిస్తున్న మనోజ్ సింగ్, సీమ, అఖిలేష్ కుటుంబాలు.

ప్రార్థన: భటిండా, కోనియాని, సబొకే, తల్వండి, బైబక్తా, కోనేనా ప్రాంతాల పరిచర్యలకై నిబద్ధత కలిగిన స్థానిక సువార్తికులు లేపబడుటకు. మత్తు పదార్థాల బానిసత్వం నుండి సందీప్ సింగ్ మరియు అజోత్ లక్మన్ విడుదల కొరకు. కుటుంబ సమస్యల భారం నుండి కచియాన్ సింగ్ కుటుంబ విడుదల కొరకు. తుంగువాలి, సక్బతే సింగ్‌వాలా, జండు కిల్కలన్, బుర్‌మన్నా, రైమనా గ్రామాలు సువార్తకై తెరవబడుటకు. వెన్నెముక సంబంధిత సమస్య కారణంగా కూర్చోలేక, నిలబడలేకపోతున్న మన సువార్తికుని సోదరుడు రంజిత్ ఆనంద్ స్వస్థత కొరకు.

మార్చి

5

గురువారం

### పుట్టిన రోజు

శ్రీమతి తింగమ్మల్ జెబరాజ్, కె. సునీల్ మాథ్యూ, ఎస్. రవి కుమార్, శ్రీమతి స్టెల్లా డేవిడ్ పెరుమాల్, శంభునాథ్ నాయక్, లుబిన్ ముర్ము

## బర్నాల

### బిధానా హన్సడ & పాన్సురి మొషిన్

స్తుతి:రెండు గ్రామాల్లో నిర్వహించిన సువార్త ప్రకటనను బట్టి. మరొక రెండు గ్రామాల్లో యవ్వనస్తుల కూడికలు నిర్వహించడానికి దేవుడు కృప చూపారు. అంధకార సంబంధిత శక్తులను నిలువరించుటకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనకు దైవాశీర్వాదాలను బట్టి. వినోద్ కౌర్ కుటుంబానికి దేవుడు చక్కటి బిడ్డను అనుగ్రహించారు. ఆత్మీయ జీవితంలో పరిపక్వత సాధించడానికి కృషి చేస్తున్న విశ్వాసులను బట్టి.

ప్రార్థన: సెహన, కుతున గ్రామాలలో పరిచర్య చేయడానికి తగిన స్వచ్ఛంద పరిచారకుల అవసరత కొరకు. నబ, కరూర్‌వాలా, సచ్చి కాలనీ, బల్లో, ఉమెుకే, బకో, జియాంత్ లలో నిర్వహించిన సువార్త ఫలభరితం అవుటకు. దురాత్మ బారి నుండి గుల్వంత్ కౌర్ విడుదల కొరకు. సంవత్సరానికి పైగా కాళ్ల నొప్పులతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న విపుల్ కౌర్ స్వస్థత కొరకు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నిర్మల్ కౌర్ స్వస్థత కొరకు.

## మన్స

### దెబ్రతో విశ్వాస్ & మన్నా సింగ్

స్తుతి: కోట పమ్మ,సంతులి గ్రామాలలో సువార్త విన్న వారందరి రక్షణార్థం. రోహన్ గ్రామంలో నిర్వహించిన సత్సంగ్ ద్వారా వర్తమానం విన్న వారందరూ బలపడుటకు. సుదీర్ఘకాలంగా మంచాన పడి ఉన్న గురుప్రీత్ కౌర్ కు సంపూర్ణ స్వస్థత. మన ఉపవాస ప్రార్థనకు హాజరై తమ కుటుంబంలోని పలు సమస్యల కొరకు ప్రార్థించిన మంగు సింగ్, కీమాకౌర్ లకు సంపూర్ణ విడుదల మరియు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న సత్పాల్ మాషి కూ స్వస్థత కలిగింది.

ప్రార్థన : భర్త చనిపోవడంతో ముగ్గురు పిల్లల్ని పెంచి పోషించడానికి బాధపడుతున్న రాజీ కౌర్ కు దేవుడు తగిన వనరులు అనుగ్రహించుటకు. రి మ్పారాణి అనే కొత్త విశ్వాసికి, వివాహ అవసరార్థ ఖర్చులను దేవుడు అనుగ్రహించుటకు. దేవుడు మన్ప్రీత్ సింగ్, సుజిత్ సింగ్, కుల్దీప్ సింగ్, సందీప్ సింగ్, రాజ్వీర్ కౌర్,మన్ ప్రీత్ కౌర్, ప్రియా కౌర్, బస్దేవ్ సింగ్, జస్ప్రీత్ సింగ్, దర్శన్ సింగ్‌లకు తగిన ఉద్యోగాలను, జీవిత భాగస్వాములను అనుగ్రహించుటకు. అన్రాజ్ సింగ్,రాజ్వీర్ కౌర్ కుటుంబాలలోని సమస్యలు తొలగి వారికి దైవిక శాంతి సమాధానాలు లభించుటకు. ఈ మిషన్ ఫీల్డ్‌లో నిబద్ధత కలిగిన పరిచారకులను దేవుడు లేపుటకు.

మార్చి
# 6
శుక్రవారం

***పుట్టిన రోజు***
ఎం. జేమ్స్ అరుల్‌రాజ్

## మొగ

### కొంకణి సంపత్ భాయ్ & రౌత్ ఆశ

స్తుతి: కైరా గ్రామానికి సువార్త ప్రకటించబడింది. మరాఠీ ప్రజా సమూహానికి చెందిన అన్మోల్ సింగ్ బ్యాంకులో ఉద్యోగం పొందాడు. తలలో ఉన్న కణితి కారణంగా, తరచుగా మూర్ఛ పోయే తొమ్మిదవ తరగతి బాలుడైన ఆగమ్ ప్రీత్ సంపూర్ణ స్వస్థత పొందుకున్నాడు. ఆరు నెలల నుండి సంఘానికి రాలేకపోతున్న సురంజితి కౌర్ పశ్చాతాప హృదయంతో సంఘానికి వస్తోంది.

ప్రార్థన: సండే స్కూలు ఉపాధ్యాయుల శిక్షణ మరియు నిర్వహించబోతున్న సత్సంగ్ కార్యక్రమాల కొరకు. క్రొత్తగా చైల్డ్ డే కేర్ సెంటర్‌ను ప్రారంభించడానికి అనువైన స్థలం లభించుటకు. జక్రో గ్రామ మరాసి ప్రజల ఆత్మీయ ఉజ్జీవం కొరకు. మద్యపాన బానిసత్వంతో బాధపడుతున్న సోనీ సింగ్, అమన్‌దీప్ సింగ్ విడుదల కొరకు. తన కుటుంబం ఆరాధనకు రాకుండా అడ్డుకుంటున్న రుపిందర్ సింగ్ రక్షణ కొరకు. గత 8 నెలలుగా థైరాయిడ్, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న రాజీకౌర్ సంపూర్ణ స్వస్థత కొరకు.

## అహ్మద్‌ఘర్ మండి

### కృపా రక్షణ & షకీన. ఎస్

స్తుతి: లోహత్పాడి, తుంగహేరి గ్రామాలలో మొట్టమొదటిసారిగా సువార్త విన్న 350 మంది. మన పరిచర్యకు కొత్తగా పరిచయమైన ముగ్గురు వ్యక్తులు. వివాహం కోసం ఎదతెగక ప్రార్థించిన దిల్ ప్రీత్ కు దేవుడు తగిన భాగస్వామిని అనుగ్రహించారు. యవ్వనస్తుల ఆత్మీయ ఉజ్జీవానికై బైబిల్ స్టడీ బృందాల ఏర్పాటు. ప్రార్థనల కారణంగా మాదకద్రవ్య బానిసత్వం నుండి విడుదల పొందిన జస్ప్రీత్ సింగ్ గారి కుమారుడు. కిడ్నీ వ్యాధి నుండి పూర్తి స్వస్థత పొందిన జస్ప్రీత్.

ప్రార్థన: గత 15 సంవత్సరాలుగా బిడ్డల కోసం ఎదురుచూస్తున్న మన నూతన విశ్వాసి అమృత్ సింగ్ కుటుంబం కొరకు. మానసిక రుగ్మతతో బాధపడుతున్న సూప్ సింగ్ శర్మ స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్న నీత కొరకు, మాదకద్రవ్యాల బారిన పడిన హర్ ప్రీత్ సింగ్ విడుదల కొరకు, మన విశ్వాసులైన ఆచల్ మరియు ఆకాష్‌లకు తగిన ఉద్యోగాలు లభించుటకు. రోడ్డు ప్రమాదంలో గాయాలైన ప్రతాప్ సింగ్ కొరకు. జ్యోతి మరియు విక్కీ కుటుంబాల్లో సమస్యలను దేవుడు తన కృపలో తీర్చుటకు.

మార్చి
7
శనివారం

*పుట్టిన రోజు*

ఎస్. గిల్బర్ట్ విలియమ్స్, జె. సాలొమోన్ జ్ఞానశేఖర్, టోంగ్ ఖో లున్ కిప్‌జెన్, జాన్ అరుల్‌రాజ్, శ్రీమతి లియాన్‌బియాక్‌నెమి సింగ్

## బటాలా

### వల్వి నేతాజీ & మేప్రం కల్పన

స్తుతి: తీవ్ర ఛాతీ నొప్పి నుండి రంచనకు స్వస్థత కలిగింది. దేవుడు, క్రొత్త ఆటో కొనుక్కోవడానికి షని కి కృప చూపారు. షాకేవన్ ప్రాంతంలో నిర్వహించిన స్త్రీల కూడిక ద్వారా అనేకులు ఆశీర్వాదాలు పొందారు. జ్యోతి వివాహం ఆశీర్వాదకరంగా జరిగింది. దేవుడు ఆషీష్ కు మంచి ఉద్యోగమిచ్చారు.

ప్రార్థన: మన పరిచర్యకు కొత్తగా పరిచయమైన అమృత్ సింగ్‌కు బిడ్డలు కలుగుటకు. చర్మ వ్యాధులతో బాధపడుతున్న నీత, సూప్ సింగ్ స్వస్థతల కొరకు. మద్యపాన బానిసత్వంతో బాధపడుతున్న హర్ ప్రీత్ సింగ్. మన విశ్వాసులైన అచల్, ఆకాష్ లకు మంచి ఉద్యోగాలు లభించుటకు. రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన ప్రతాప్ సింగ్ స్వస్థత కొరకు. జ్యోతి, విక్కీ లకు విద్యా ఫీజులను దేవుడు అనుగ్రహించుటకు.

# ఉత్తరాఖండ్

## బాజ్‌పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & కొంకణి సుమిత్ర బెన్

స్తుతి: లక్ష్మికి సుఖ ప్రసవంను బట్టి. తీవ్ర కడుపు నొప్పి నుండి సంగీతకు స్వస్థత కలిగింది. ప్రకాష్ కు రక్తపోటు నుండి స్వస్థతను బట్టి. అగ్ని ప్రమాదం నుండి చిన్నారులైన విశాల్, పరీలను దేవుడు అత్యద్భుతంగా కాపాడారు. చెంపలో ఉన్న పెద్ద కణితికి జరిగిన శస్త్ర చికిత్స ద్వారా మన విశ్వాసికి స్వస్థత కలిగింది. కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్న సుందర్ లాల్ కు శస్త్ర చికిత్స అవసరం లేకుండానే తన భార్య ప్రార్థనతో స్వస్థత కలిగింది.

లివర్ వ్యాధితో బాధపడుతున్న 29 సంవత్సరాల ప్రశాంత్ కొరకు. తప్పుడు వాక్య బోధనలను అనుసరిస్తున్న సుందర్ లాల్, మౌనిక, నీతుమ్‌లు దేవుడు సత్యవాక్యం వైపు తిప్పబడి విశ్వసనీయ జీవితాలు కలిగియుండునట్లు. గ్రామాలలో ఉన్న గ్రామ పెద్దలు, మంత్రవాదులందరూ రక్షణలోకి వచ్చుటకు మరియు దేవుడు వారిని తన సువార్త సాధనాలుగా వినియోగించుటకు. దేవుడు, ప్రేమ్ జోషి కుటుంబ సభ్యులందరి మధ్యా సఖ్యతను అనుగ్రహించుటకు.

మార్చి
8
ఆదివారం

*పుట్టిన రోజు*
హముయేల్ లిమ్మా, రాణి ఉరన్స్

# హర్యాణ

## తోషం

### అజయ్ బర్డే & షేతుల్ గెహ్లోద్

స్తుతి: తీవ్ర దగ్గు, ఛాతీ నొప్పుల నుండి లక్ష్మి తల్లి గారికి స్వస్థతను బట్టి. దేవుని చొరవతో ముఖేష్ కు మంచి ఉద్యోగం లభించింది. మద్యపాన బానిసత్వం నుండి గుల్షన్ కు విడుదల కలిగింది. తీవ్ర రోడ్డు ప్రమాదం నుండి భవన్ అద్భుతంగా రక్షించబడ్డాడు. ఈ తీవ్ర చలికాలంలో -మన విశ్వాసులకు వారి పిల్లలకు, కుటుంబ పెద్దలకు దేవుని కాపుదలను బట్టి.

ప్రార్థన: మూర్ఛవ్యాధితో బాధపడుతున్న ప్రవీణ్ సంపూర్ణ స్వస్థత కొరకు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పూజ స్వస్థత కొరకు. పలవాస్ గ్రామంలో నిర్వహించబడుతున్న ఆరాధనకు ఎదురవుతున్న వ్యతిరేకతలు ఆగిపోయి, ఆరాధన పున ప్రారంభం కొరకు. మన విశ్వాసి పవన్ ఇంటి నిర్మాణంలో దేవుడు తన అత్యధిక కృప చూపి అన్ని వనరులను సమకూర్చుటకు.

# రాజస్థాన్

## ఖేర్వాడ

### దేబాషిష్ హేమ్బ్రోం & షఫాలి హన్సడ

స్తుతి: విశ్వాసుల బృందంలో చేరిన 6 కుటుంబాలు. రక్తస్రావం, థైరాయిడ్ నుండి స్వస్థత పొందిన అంపా బెన్. మద్యపాన బానిసత్వం నుండి విడుదల పొందిన రమేష్ క్రమంగా చర్చికి హాజరవుతున్నాడు. కడుపులో కణితితో బాధపడుతున్న రమీలా బెన్ స్వస్థతను బట్టి. మమతాబెన్, నారాయణ భాయ్ స్వచ్ఛందంగా దైవ పరిచర్యలో పాల్గొంటున్నారు. ఆకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోయిన 9 సంవత్సరాల ఈశ్వర్ కు ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది.

ప్రార్థన: అరవింద్ కుటుంబం క్రమం తప్పకుండా ఆరాధనకు హాజరవుటకు. మద్యపాన బానిసత్వం నుండి దినేష్, ముఖేష్ ల విడుదల కొరకు. 12వ తరగతి పరీక్షలు వ్రాస్తున్న సాజన్, మహిమ, సంతోష్ కొరకు. రెండు గ్రామాల్లో నిర్మించబోతున్న చర్చి నిర్మాణానికి అవసరమైన అనుమతులన్నీ లభించుటకు. కాయు, పిలక్ పుత్తుర్ గ్రామాల్లో ఆరాధనలను ప్రారంభించ గలుగుటకు. మూడు గ్రామాలలో నిర్వహించబోతున్న జీసస్ ఫిల్మ్ ప్రదర్శనా పరిచర్య ద్వారా అనేకులు రక్షించబడుటకు. నరాల వ్యాధితో బాధపడుతున్న ఇందిరా బెన్ కొరకు. అమ్మాబెన్, మంజు బాయి కుటుంబాల రక్షణ కొరకు.

మార్చి
9
సోమవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి వాసంతి స్టెల్లా ఇమ్మానుయేల్, శ్రీమతి పొన్నుతై జ్ఞానసుందరి ఆర్థర్, పి. డేవిడ్, శ్రీమతి పార్వతి మణి వినోద్‌కుమార్

## ఉదయ్‌పూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవి

స్తుతి: కడికియాపాలా గ్రామంలో నిర్మించ బడుతున్న చర్చి నిర్మాణానికి ఎటువంటి అవరోధాలు లేకుండా పని కొనసాగుతున్నందుకు. దురాత్మబారిన పడిన రంజన, గుడియా, జ్యోతి ,ప్రమీల, లక్ష్మి విడుదలను బట్టి. మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ నడవడానికి సైతం ఇబ్బంది పడుతున్న దవారి బాయికి ప్రార్థనల ద్వారా స్వస్థత కలిగింది.

ప్రార్థన: రానున్న పంచాయతీ ఎన్నికలలో దేవుని ద్వారా నిర్ణయించబడిన నాయకులు ఎన్నికగుటకు. కడికియాపాలాలో నిర్మిస్తున్న చర్చి త్వరగా పూర్తి అవుటకు. తార, ఆశ, నిర్మ లకు రక్తస్రావం నుండి స్వస్థత కలుగుటకు. గర్భస్రావాలైన గీత, లీల, నీల తిరిగి గర్భం దాల్చుటకు. కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న ఎస్తేర్, రోషన్ కొరకు. మానసికరుగ్మతతో బాధపడుతున్న మోహన్‌లాల్ స్వస్థత కొరకు. మన స్థానిక సువార్తికులైన మోహన్ లాల్, ఆశిష్ తోమర్, శ్యాంలాల్ ఆత్మీయాభివృద్ధి కొరకు. విశ్వాసుల పట్ల హింసలు చెలరేగుతున్న నేపథ్యంలో, విశ్వాసులందరూ దేవుని కృప ద్వారా విశ్వాసంలో స్థిరంగా నిలబడుటకు.

# ఢిల్లీ

## పట్పర్‌గంజ్

### జాన్ డేవిడ్సన్ & ఎస్తేర్ జి

స్తుతి: క్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించిన ఇద్దరు వ్యక్తులు. యవ్వనస్తుల, పెద్దల ఆత్మీయ కూడిక ద్వారా అనేకులు ఆశీర్వదించబడ్డారు. గణతంత్ర దినోత్సవం నాడు నిర్వహించిన ఉపవాస ప్రార్థనకు అనేకులు హాజరయ్యారు. దేవుడు రీటాను విద్యుత్ షాక్ నుండి అద్భుతంగా కాపాడారు. తీవ్రమైన చలికాలం మరియు తీవ్ర పర్యావరణ కాలుష్యం నుండి దేవుడు మన విశ్వాసులను, మిషనరీలను కాపాడుతూ వచ్చారు.

ప్రార్థన:10,12వ తరగతి బోర్డు పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థుల కొరకు. సావిత్రి, సంధి రేవతి, వెల్విలి, షాలు, దయానంద్ కుటుంబాల రక్షణ కొరకు. ప్రాపంచిక సుఖాల వైపు ఆకర్షితులవుతున్న గంగ, పింకి, ప్రియాంషి,నిషా, కవిత, కిరణ్ పశ్చాత్తాప హృదయంతో దేవుని వైపు తిరుగుటకు. జూదం కారణంగా అప్పుల్లో మునిగిపోయిన రాయల్, విసన్,జతిన్, అరుణ్,పల్లబ్,దినేష్ లు ఆ వ్యసనం మరియు అప్పుల నుండి విడుదల పొందుటకు. స్త్రీ- స్వలింగ సంపర్కం నుండి కరిష్మా, ఈషా ల విడుదల కొరకు.

మార్చి

10

మంగళవారం

**పుట్టిన రోజు**

సెల్వకుమార్ ఆర్. జోసఫ్ విల్సన్,
శ్రీమతి ప్రమీల సోరెన్ దొడ్, శ్రీమతి షర్మిల సతీష్

# ఉత్తరప్రదేశ్

## తుండ్ల

### సమరేంద్ర సింగ్ & సుస్మిత ఆరతీలత

స్తుతి: రోడ్డు ప్రమాదం నుండి మన విశ్వాసులు మన్మోహన్ మరియు ఘన్ సింగ్ లకు అద్భుత కాపుదలను బట్టి. తన తోటి గ్రామస్తుల నుండి తీవ్ర ఒత్తిడి ఎదురైనా గుడి నిర్మాణానికి చందా ఇవ్వని మన విశ్వాసి మిథిలేష్. తీవ్ర ఒత్తిడి బెదిరింపుల మధ్య సైతం విశ్వాసంలో స్థిరంగా నిలబడిన మన విశ్వాసులు- మహావీర్, హకీం సింగ్, లకన్ సింగ్ ల కుటుంబాలను బట్టి.

ప్రార్థన: కస్రాణ, సిర్సాకానీ, కుషియార్, పరల్ గ్రామస్థులు దేవుని ప్రేమను రుచి చూచుటకు. అంధకార శక్తుల నుండి కతేన, కర్సా, జలాల్పూర్, మర్కాటి,రంజిడి, పర్దేశి,జైన్ తీర్థ,సవోర్ఖన్ గ్రామస్థుల విడుదల కొరకు. క్రీస్తు కొరకు ఆత్మల ను గెలిచే పరిచర్యలో మన విశ్వాసులు చురుకుగా పాల్గొనుటకు. దేవుని కృప ద్వారా సువార్త వ్యతిరేకులందరి మారుమనస్సు పొందుటకు.

## ఘతంపూర్

### జంగ్ హోలున్ తౌతాంగ్ &
### గై తియాంగ్ చింగ్

స్తుతి: తీవ్ర చలి వాతావరణం మరియు ఎదురవుతున్న శ్రమల నుండి విశ్వాసులకు దేవుని కాపుదలను బట్టి. విశ్వాసంలో జారి పోయిన వినోద్ మద్యపాన బానిసై ,మన స్థానిక సువార్తికునిపై తప్పుడు కేసులు బనాయించాడు, ఇప్పుడు పశ్చాత్తాపంతో క్రీస్తు చెంతకు చేరాడు. ధార్మిక మూకల బెదిరింపులకు సైతం తలవంచక విశ్వాసంలో స్థిరంగా నిలబడిన శ్రీ కిషన్ కుటుంబ సభ్యులను బట్టి.

ప్రార్థన: గత మూడు సంవత్సరాలుగా ఘతంపూర్ ప్రాంతంలోని విశ్వాసులను పలు విధాలుగా శ్రమల పాలు చేస్తున్న ధార్మిక మూకలు క్రీస్తు ప్రేమతో స్పృశించబడుటకు. మన మిషనరీలు ఆరుగురు, స్థానిక సువార్తికుల కుటుంబాలకూ దేవుని కాపదల నిరంతరం ఉండుటకు, వారందరూ పరిచర్యలో అత్యద్భుతంగా వాడబడగలుగుటకు.

## మార్చి 11

బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

### పుట్టిన రోజు

సి. అసిర్ సెల్వరాజ్, ప్రవీణ్ దాస్, సతీకాంత పరిచ్ఛా

## జలౌన్

### గవిత్ రాకేష్ & ఇర్గార్ రేష్మ

స్తుతి: క్రీస్తును అంగీకరించిన ముగ్గురు వ్యక్తులు. డాన్ గ్రామంలో ప్రారంభమైన క్రొత్త ఆరాధనా బృందం. భగత్పురా గ్రామంలో నిర్వహించిన సంపూర్ణ రాత్రి ప్రార్థనా కూడికకు అనేకమంది హాజరై ఎడతెగక ప్రార్థించారు. సుతాన్పుర, మన్పుర వచ్కేర గ్రామాలలో నిర్వహించిన సువార్త ప్రకటనను దేవుడు ఆశీర్వదించారు. నిర్వహించబడిన విశ్వాసుల కూడిక, సువార్త కూడికలు విజయవంతమయ్యాయి.

ప్రార్థన: నాలుగు సంవత్సరాలుగా బిడ్డల కోసం ఎదురుచూస్తున్న భాగ్యం కుటుంబం కొరకు. 15 సంవత్సరాలుగా పిల్లల కోసం పరితపిస్తున్న దినేష్ కుటుంబం కొరకు. మద్యపాన బానిసత్వం నుండి మునేష్ విడుదల కొరకు. రొమ్ము క్యాన్సర్ నుండి ప్రీతి స్వస్థత కొరకు. కడుపు వాపు నుండి శశి, దురాత్మబారి నుండి జగేశ్వర్‌కు విడుదల కలుగుటకు. ఈ ప్రాంతంలో సువార్త పరిచర్యకు ఎదురవుతున్న అడ్డంకులన్నీ తొలగిపోవుటకు.

## భర్వాన

### రాజన్ ఎస్ & జెబమలర్ ఎస్

స్తుతి: ముర్చా గ్రామంలో ఉన్న నుబేరా ప్రజాసమూహం కోసం డే కేర్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా 35 మంది చిన్నారులు విద్యాభ్యాసం చేయగలుగుతున్నారు. నాలుగు సంవత్సరాలుగా పిల్లల కోసం ప్రార్థిస్తున్న పంకజ్ కుటుంబం బిడ్డతో ఆశీర్వదించబడ్డారు. మద్యపాన బానిసత్వం నుండి విజయ్ జాత్, దురాత్మ బంధకాల నుండి అనిల్ ల విడుదల పొందారు.

ప్రార్థన: ఆరాధనకు హాజరవుతున్న మాలతి, ఈషా సంపూర్ణ రక్షణ వైపు నడిపించబడునట్లు. మెహ్నా, పైసోలీలలో మూసివేయబడిన ఆరాధన త్వరగా ప్రారంభించగలుగుటకు. మమత, మనీషా లను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించుటకు. ఎదురవుతున్న అడ్డంకుల కారణంగా ఆరాధనకు హాజరవ్వడానికి భయపడుతున్న మిలాక్ సంఘ విశ్వాసులకు దేవుడు విశ్వాసంలో స్థిరత్వాన్ని అనుగ్రహించుటకు. ఛాతినొప్పి, మానసికరుగ్మతల నుండి స్థానిక సువార్తికుని భార్య ఆర్తి స్వస్థత కొరకు. క్రైస్తవ విశ్వాసం వలన కుటుంబంలో ఒత్తిడిని ఎదుర్కొంటున్న సియారాం కొరకు మరియు అతని కుటుంబ సభ్యుల రక్షణ కొరకు.

మార్చి
12
గురువారం

*పుట్టిన రోజు*
శ్రీమతి షైనీ కిన్స్లీ, లెత్ఖోగిన్ మాతే

## హసేరన్

### సురేష్ మాల్టో

స్తుతి: దేవుని కృప వలన కగర్వాపురలో మూసి వేయుబడిన చర్చి తిరిగి ప్రారంభించబడింది, విశ్వాసులు అత్యానక్తితో ఆరాధనకు హాజరవుతున్నారు. 8 గ్రామాలలో నిర్వహించబడుతున్న ప్రార్థన, ఫాలోఅప్ పరిచర్యలు. రోడ్డు ప్రమాదం నుండి మంజీల గ్రామ అనురాగ్ కు దేవుని అద్భుత కాపుదలను బట్టి.

ప్రార్థన: హసేరన్ ప్రాంత విశ్వాసులందరూ తమ విశ్వాసం కారణంగా ఎదుర్కొంటున్న వ్యతిరేకతల మధ్య సైతం విశ్వాసంలో ధైర్యంగా నిలబడుతున్నారు. పక్షవాతం నుండి స్థానిక సువార్తికుడు ముకుంద సింగ్ కుమారుడు రఘురాజన్ స్వస్థత కొరకు. సాతాను బంధకాల నుండి అనురాగ్ విడుదల కొరకు. నోటికి కాన్సర్ నుండి సత్పాల్‌కు, నోటి పూత నుండి మమత కు స్వస్థత కలుగుటకు.

## బస్తి

### శ్రీనివాసన్ జె & షీబా జి చంద్ర

స్తుతి: 144 సెక్షన్ అమలులో సైతం నూతన సంవత్సర ఆరాధనకు హాజరై, ఇంటికి తిరిగి వెళ్తున్న మన విశ్వాసి మాయు కారుకు తీవ్ర ప్రమాదం సంభవించింది, కారు తీవ్రంగా ధ్వంసమైనా విశ్వాసి మాయుకు అద్భుతంగా రక్షించబడింది. తీవ్ర వ్యతిరేకతల మధ్య సైతం 3 రోజులు ఉపవాస ప్రార్థన విజయవంతంగా నిర్వహించబడింది. దేవుని కృపలో పసరుతిత్తిలో ఉన్న రాళ్ల తొలగింపుకై శస్త్ర చికిత్స చేయించుకున్న జూలి.

ప్రార్థన: నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న చింతామణి కొరకు. మూత్రాశయంలో రాళ్లతో బాధపడుతున్న అనురాధ స్వస్థత కొరకు. మన యవ్వన విశ్వాసులందరికీ దేవుడు తగిన క్రైస్తవ జీవిత భాగస్వాములను అనుగ్రహించుటకు. గ్రామాల్లో నిర్వహించబడుతున్న ఆరాధనా బృందాలకు అవరోధాలు ఎదురవ్వకుండుటకు. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న ఉష స్వస్థత కొరకు.

## తన సేవకులను కాపాడే దేవుడు

మధ్యప్రదేశ్ రాష్ట్ర ఖర్గోన్ మిషన్ ఫీల్డ్ వంగూర్ గ్రామ క్రిస్మస్ క్యారల్స్ ముగించుకుని మన మిషనరీలు తిరిగి వస్తూ ఉన్న సమయంలో, కొన్ని అల్లరి మూకలు మనవారిని వాహనాలను అడ్డగించాయి. ఆ ప్రమాదకర పరిస్థితుల్లో మన వారందరూ ఒక విశ్వాసి ఇంట్లోకి చేరారు అయితే ఆ గ్రామంలో మన వారికి మరింత వ్యతిరేక ఎదురయ్యింది. అప్పుడు మన మిషనరీలు 5 కిలోమీటర్ల సన్నని కాలిబాటలో నడుచుకుంటూ మరొక విశ్వాసి ఇంటిని ఆశ్రయించారు. దేవుడు, మన విశ్వాసులకు ఎటువంటి హానీ జరగకుండా కాపాడారు. మన విశ్వాసుల భద్రత క్షేమాలకై నిరంతరం ప్రార్థిద్దాం!

మార్చి

13

శుక్రవారం

**పుట్టిన రోజు**

కె. హుతోయ్ అచుమి, జె. యేసుప్రకాష్

## ఖైరంగంజ్

### స్టీఫెన్ హన్స్‌డ & సుభాషిని ముర్ము

స్తుతి: విశ్వాసులలో జరుగుతున్న ఆత్మీయ, భౌతిక స్వస్థతలను బట్టి. మన మిషనరీ యొక్క సహోదరుడు నరేన్ ముర్ముకు ప్రార్థన ద్వారా మానసిక రుగ్మత నుండి స్వస్థత కలిగింది. తీవ్ర రక్తపోటు, షుగర్ వ్యాధి నుండి బిబిలి తల్లి గారికి ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది.

ప్రార్థన: ఒళ్లంతా సెగ గడ్డలతో బాధపడుతున్న రాము భార్య స్వస్థత కొరకు. మన విశ్వాసి బిబిలికి తగిన క్రైస్తవ జీవిత భాగస్వామి లభించుటకు. చెట్టు పై నుండి పడి కాలు విరిగిన 10 సంవత్సరాల శివం స్వస్థత కొరకు. రుతోల్ గ్రామ చర్చికి హాజరవుతున్న రెండు కుటుంబాల రక్షణ కొరకు. మన మిషనరీ స్టీఫెన్ సోదదరికి తగిన జీవిత భాగస్వామి లభించుటకు.

# మధ్యప్రదేశ్

## ధర్

### సంతూ మరాండీ & రాఖీ మర్ది

స్తుతి: వల్వాడా,శూలాపేది గ్రామాలలో మన పరిచర్యకు ఏర్పడుతున్న కొత్త పరిచయాలను బట్టి. 5 గ్రామాలలో నిర్వహించబడిన సువార్త ప్రకటన. ఆరు గ్రామాలలో నిర్వహించబడుతున్న ఫాలోఅప్ పరిచర్య. అమ్మల్ జీమ గ్రామంలో నిర్వహించబడిన సువార్త కూడికలు. నయాపూర్ గ్రామంలో నిర్వహించబడిన యువనస్థుల శిక్షణా శిబిరం. గత సంవత్సరకాలంగా లివర్ వ్యాధితో బాధపడుతున్న బతియా గ్రామ 26 సంవత్సరాల అనిల్‌కు మంత్రతంత్రాలు, ఇతర వైద్య సదుపాయాల ద్వారా కలగని స్వస్థత, మన విశ్వాసి ఇంట్లో జరిగిన ప్రార్థనలో అత్యద్భుతంగా లభించింది. ఈ స్వస్థతను బట్టి గ్రామమంతా మన దేవుని శక్తికి సాక్షులుగా నిలిచారు.

ప్రార్థన: నిర్వహించబోతున్న సువార్త, విశ్వాసుల కూడికలకు ఎటువంటి అవరోధాలు రాకుండటకు. గంగ్వాణి తాలూకాలో పరిచర్యకు ద్వారాలు తెరవబడుటకు. మద్యపాన బానిసత్వం నుండి భగీరథ్, పర్మాంధ్, చౌహన్ విడుదల కొరకు. చౌహాన్,రామ్ సింగ్,బక్రీద్, పర్మామాంద్, అనిల్, బగెళ్ రక్షణ కొరకు.

## మార్చి 14
శనివారం

### పుట్టిన రోజు
శ్రీమతి ఎలిజబెత్ డేవిడ్, ఎ. వ్యాసుబాబు, శ్రీమతి వుంగ్ తియాన్‌చింగ్ థాంగ్, శ్రీమతి బిరారి రీటాబెన్ గింభల్

## ఖర్గోన్
### బినీత్ ప్రసాద్ & అమోజిత

స్తుతి: వ్యతిరేకతలు ఎదురవుతున్న 5 గ్రామాల్లో జరిగిన సువార్త పరిచర్య ఫలభరింగా జరిగింది. సువార్త సంబంధిత కార్యక్రమాలలో సంఘ పెద్దలు, విశ్వాసులు, వారి కుటుంబాలు పాల్గొంటున్నాయి. దురాత్మలబారి నుండి ఉషా బెన్, మనీషా, పొప్లార్ బాయి,సంగీతకు విడుదల కలిగింది. దేవుని కృపలో పరిచర్యకు వ్యతిరేకతలు ఎదురవుతున్న బనూర్, బుయ్డ గ్రామాలలో ఆత్మీయ కూడికలు నిర్వహణ కొరకు. 15 రోజుల నుండి కాళ్ల చేతుల వాపుతో బాధపడుతున్న ధనుకు ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది.

ప్రార్థన: ఒళ్ళంతా సెగ గడ్డలతో బాధపడుతున్న కుమార్ సింగ్ భాయ్ స్వస్థత కొరకు. క్షయ వ్యాధి నుండి రూంసింగ్ భాయ్, పుండాయి భాయ్ స్వస్థత కొరకు. క్యాన్సర్ నుండి పుణియ, మిలిన్ సింగ్, ముఖేష్ భాయ్, గంగా మంఢీు స్వస్థత కొరకు. దురాత్మబారి నుండి సంగీతా బెన్ విడుదల కొరకు. రింధు, రింకు లకు దేవుడు బిడ్డలను అనుగ్రహించుటకు. మద్యపాన బానిసత్వం నుండి రాజా భాయ్, జగన్ భాయ్ విడుదల కొరకు. పక్-రణియా, తులియా,బత్తేడ, ఖరాది గ్రామాలలో నిర్మిస్తున్న ప్రార్థనా హాళ్ల ఎటువంటి అవరోధాలూ లేకుండా నిర్మించగల ుగుటకు.

## టీనేజ్ పిల్లలకు శిబిరం

## నిబద్ధత, నూతనీకరణా సమయం



దేవుని మహా కృపలో, జనవరి 15 నుండి 17 లలో ఉన్న సంక్రాంతి సెలవులలో ఉత్తర చెన్నై ప్రాంత టీనేజ్ పిల్లలకు చెన్నైలోని మంజబాకంలో ఉన్న, ఆలివ్ ట్రీ పాఠశాలలో ప్రార్థనా శిబిరం నిర్వహించబడింది. ఈ కూడికకు 307 మందికి పైగా టీనేజీ బాలలు పాల్గొని దైవాశీస్సులు పొందారు. నిర్వహించబడిన ప్రార్థన, దైవ వర్తమాన సమయాలలో, దేవుడు శక్తివంతంగా పనిచేశారు. తత్ఫలితంగా 43 మంది తమను తాము సంపూర్ణ కాలపరిచర్యకై సమర్పించుకున్నారు. 9 మంది యేసును తమ సొంత రక్షకునిగా అంగీకరించారు. 191 మంది తమ జీవితాలను సరిచేసుకుని, రక్షణలో నూతనీకరించబడ్డారు. వీరికి అదనంగా, 26 మంది తమ తమ ప్రాంతాలలో టీనేజ్ పిల్లలకు ప్రార్థనా బృందాలు నిర్వహిస్తామనే ప్రతిన బూనారు. ఈ శిబిరం ద్వారా, దేవుడు శక్తివంతంగా తన ఉనికిని వీరి మధ్య ఉంచి ఆత్మీయ నిర్ణయాలు తీసుకోవడానికి కృప చూపారు. ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ, దేవుడు తన నడిపింపును అనుగ్రహిస్తూ, బలపరుచుటకై ప్రార్థించగలరు. దేవునికి మహిమ కలుగును గాక!

– ప్రాంతీయ కార్యదర్శి.

మార్చి
15
ఆదివారం

*పుట్టిన రోజు*

శ్రీమతి అరుణ కింగ్స్లే, స్టాలిన్ ఎస్. శ్రీమతి పరన్ జ్యోతి లూసిన సుబ్రమణ్యన్, శ్రీమతి ఎంజెలిన్ వాసంతి ఎలంగోవన్, హిజం కెనెడి సింగ్, ఎస్. రాజన్, షీలా హన్స్డక్

# బీహార్

## ఛాతాపూర్

### రవి. కె & సుధారాణి బాయి

స్తుతి: మధుబణి హరియార్పా గ్రామాలలో ఆగి పోయిన ఆరాధనా కేంద్రాలు దైవ కృపలో తిరిగి ప్రారంభించబడ్డాయి. భరించలేని తలనొప్పి కారణంగా ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధపడిన సంతోష్కు దేవుని భద్రత, ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. తీవ్ర రోడ్డు ప్రమాదంలో ముక్కు లో అంతర్గత రక్తస్రావంతో మాత్రమే గాయపడిన ఆనందినీకి దేవుని కాపదలను బట్టి. శంభు షాదా కుటుబం బిడ్డతో ఆశీర్వదించబడింది.

ప్రార్థన; ధార్మిక మూకల అల్లర్ల కారణంగా ఆగి పోయిన రాయ్పూర్ గ్రామ ఆరాధనను తిరిగి ప్రారంభించగలుగుటకు. అర్వా గ్రామంలోని దూకుడు స్వభావ పూజారి బెదిరింపులు కారణంగా భయపడుతున్న విశ్వాసులు, ధైర్య స్వేచ్ఛలతో ఆరాధనకు హాజరవుటకు. తంబావ గ్రామ పూలన్, రంజిత్, సురేందర్ కారణంగా భయపడుతున్న విశ్వాసుల కొరకు, బెదిరి స్తున్న వారి రక్షణ కొరకు. వల్పూర్, పురాని గ్రామ విశ్వాసులందరూ ఐక్యత కలిగి దేవుని ఆరాధించుటకు. పైల్స్ నుండి జయకుమార్కు, హృద్రోగం నుండి రాంపత్తి దేవికి,కుష్టు వ్యాధి నుండి పూరణ్ సదా కు, ఎముకల పగుళ్ల నుండి సంపూ సదాకు స్వస్థతలు కలుగుటకు. ఈ ప్రాంతంలో పరిచర్య చేస్తున్న స్వచ్ఛంద పరిచారకులు దేవునిలో బలపడి, పరిచర్యలో విరివిగా వాడబడుటకు.

## మురలీగంజ్

### జీవ నందన్ ఎం. & జోసఫిన్

స్తుతి: గత 2 సంవత్సరాలుగా పైల్స్ తో బాధపడుతున్న సునీ దేవికి స్వస్థతను బట్టి. పన్మాంగి ప్రాంత పరిచర్యలో అత్యాసక్తితో పాల్గొంటున్న కొత్త విశ్వాసి రాజీ ప్రదీప్. దేవ్ సందే దేవి తన జీవితాన్ని సంపూర్ణంగా దేవుని పరిచర్యకు సమర్పించుకుంది. అనేక దినాల ఎడతెగని ప్రార్థనతో సంతోలియా దేవి ఆరాధనకు హాజరైంది.

ప్రార్థన: 6 నెలల క్రితం కణితులకై శస్త్ర చికిత్స చేయించుకున్న సత్యాదేవికి తీవ్రంగా తల తిరుగుతోంది, ఆమె పూర్తి స్వస్థత కొరకు. కొత్తవిశ్వాసులందరూ తమ పాత ధార్మిక పద్ధతుల ను వీడి, సత్యదేవుని ఆరాధించగలుగుటకు. సుందరా దేవి కుటుంబ సభ్యులందరి రక్షణ కొరకు. ఆరాధనకై పన్మాంగి గ్రామంలో తగిన అద్దె స్థలం దొరుకుటకు. మాదక ద్రవ్య బానిసత్వం నుండి రిషిదేవి,నాగేశ్వరరావు విడుదల కొరకు మరియు దేవుడు ఇచ్చే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను వారు అనుభవించుటకు.

మార్చి

16

సోమవారం

*పుట్టిన రోజు*

యాక్టో చోసి, శ్రీమతి అనిమోల్ జాన్ కుమార్, శ్రీమతి ఆగ్నేస్ ఎబినేజర్ ఎడ్వర్డ్, శ్రీమతి షెఫాలి హన్స్డా దెబాషిష్

# జార్ఖండ్

## మణిక

### వేదమాణిక్యం & అప్పదురై జెబ

స్తుతి: క్రీస్తును అంగీకరించిన నలుగురు. పెళ్లైన 15 సంవత్సరాల తర్వాత రూబి దేవి గర్భం దాల్చింది. 15 రోజులుగా కోమాలో ఉన్న సుషాదేవికి క్రొత్త జీవితం లభించినందుకు. శరీరంలో జీర్ణవ్యవస్థకు సంబంధించి శస్త్ర చికిత్స చేయించుకున్న సుక్కన్ పుయ్య మంచి స్వస్థత పొందుకున్నాడు.

ప్రార్థన: బిహిర చర్చి ప్రహరీ గోడ నిర్మాణానికి ఎదురవుతున్న అవరోధాలు తొలగిపోవుటకు. దేవుడు-రింకీ దేవి, సునీదేవి, లీలావతి, మునీదేవి లకు బిడ్డలను అనుగ్రహించుటకు. క్షయ వ్యాధితో బాధపడుతున్న కిరంథీ కుమారి, మంజు దేవి,శని చోర్ పుయన్ కొరకు. మూర్ఛవ్యాధి నుండి రింకీదేవి స్వస్థత కొరకు. శరణీ దేవి కి దురాత్మ బంధకాల వల్ల కోల్పోయిన కంటిచూపు తిరిగి వచ్చుటకు.

## బర్వారా

### మల్ల విద్యాసాగర్ & దీపికా రాణి

స్తుతి: క్రైస్తవ విశ్వాసం వల్ల ప్రభుత్వ మంజూరు చేసే ఇంటిని కోల్పోయిన రవి మధు దాస్ కు ప్రార్థన ద్వారా ఇల్లు తిరిగి మంజూరు చేయబడింది. రోడ్డు ప్రమాదం నుండి జోష్ణ దేవి, జై రవిదాస్ లకు దేవుని కాపుదలను బట్టి. పాము కాటు నుండి పుచ్చన్ దేవికి దేవుని కాపదలను. తీవ్ర విద్యుదఘాతం నుండి ప్రీతంకు అద్భుత కాపుదల ను బట్టి. తప్పిపోయిన మన విశ్వాసి కుమారుడు క్షేమంగా తిరిగి ఇంటికి చేర్చబడ్డాడు.

ప్రార్థన: దురాత్మ బంధకాల నుండి పుతిలి దేవి విడుదల కొరకు. తప్పిపోయిన మొక్కన్ సింగ్ క్షేమంగా ఇంటికి వచ్చుటకు. లివర్ వ్యాధితో బాధపడుతున్న సింధు స్వస్థత కొరకు. చెడు అలవాట్లు, సహవాసాల నుండి మన విశ్వాసి కుమారుడు రాజకుమార్ విడుదల మరియు రక్షణ కొరకు. శారీరక వైకల్యంతో బాధపడుతున్న ఒక యవ్వనస్తుని కొరకు. అదోధరి సుఖ ప్రసవం కొరకు.

మార్చి

# 17

మంగళవారం

**పుట్టిన రోజు**

ఎ. సెల్వరాజ్, జుమల్ ముండా,
శ్రీమతి సవితా దేవి ఆషిష్ కుమార్

## గోర్వాద

### కిన్స్‌లే ఆర్ & షైనీ ఏ డబ్ల్యు

స్తుతి :బహదిదోలి గ్రామం సువార్తకై తెరవబడింది. సువార్తకు స్పందిస్తున్న మాంత్రికుడైన గాంధీ మరియు జమాబహాదీ. మోటారు బైక్ నుండి కిందపడిన మన మిషనరీకి దేవుని కాపుదల ను బట్టి.

ప్రార్థన: కుడిచేయి పక్షవాతంతో బాధపడుతున్న అనధ్ రాజీ స్వస్థత కొరకు. కుమార్ బహాదియా ప్రజా సమూహం మధ్య నిర్వహించబోతున్న మేళాకు అవరోధాలు ఎదురవ్వకుండుటకు. గోర్వాద, పదుత గ్రామాలలో ఉన్న చైల్డ్ కేర్ సెంటర్‌లకు తగిన సిబ్బంది లభించుటకు. మూగ, అవిటితనంతో పుట్టిన 5 సంవత్సరాల రాధా స్వస్థత కొరకు, తద్వారా దేవుని నామం మహిమ పరచబడుటకు.

## తీన్ పహాడ్

### నెహెమ్యా & అనామిక పెగు

స్తుతి: కుటుంబ కక్షల కారణంగా అన్నదమ్ములకు దూరమైన సర్వముండా, దేవుని ప్రేమను తెల సుకుని తన సహోదరులతో తిరిగి కలిసిపోయాడు. రోడ్డు ప్రమాదంలో ముఖానికి తీవ్రంగా గాయాలై నప్పటికీ కమాడియ డీకే ప్రాణాలను దేవుడు కాపాడారు. ప్రతీవారం రెండు రోజులు ఉపవాస ప్రార్థన చేసుకోవాలనే నిబద్ధత కలిగిన సోమ్రిదేవికి శోధనల నుండి విడుదలను బట్టి.

బోర్డు పరీక్షలు వ్రాస్తున్న- ఆకాష్, దపో, ప్రియాంక మింజ్ కొరకు. తలకు, ముఖానికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విక్రమ్ ఢీకా స్వస్థత కొరకు. సంఘంలోని యవ్వనస్తులందరూ దైవభీతి, భయభక్తులతో జీవించుటకు. వికాస్ ధైర్యంగా తన క్రైస్తవ విశ్వాసాన్ని సమాజంలో ప్రకటించగలుగుటకు, తద్వారా అనేకులు క్రీస్తు చెంతకు ఆకర్షితులవుటకు.

## వైద్యులకే పరమ వైద్యుడు

పంజాబ్ రాష్ట్ర అజిత్వాల్ గ్రాయంలోని యోగ ప్రాంగణంలో జోటీ సింగ్ అనే వైద్యుడు ఉన్నాడు. అతను కిడ్నీ రాళ్లతో బాధపడుతూ ఉండేవాడు. 15 రోజులు పాటు ధ్యానం చేసినా అతనికి కిడ్నీలో ఉన్న తీవ్రమైన నొప్పి ఏమాత్రం తగ్గలేదు. అతను మన ఆరాధనకు హాజరై, మన వారందరి ప్రార్థనకపై విజ్ఞప్తి చేశాడు. సంఘమంతా విశ్వాసంతో అతని కొరకు ప్రార్థించగా అతనికి ఉపశమనం కలిగి ంది. ప్రార్థన తర్వాత మన మిషనరీ అతనికి ఒక గ్లాసుడు నీరు అందించగా, అతడు ఆ నీటిని త్రాగాడు. ఆ రోజు సాయంత్రం, మూత్రం ద్వారా అతని కిడ్నీలో ఉన్న రాయి బయటకు వచ్చేసింది. జోటీ సింగ్ సంతోషానందాలతో తన సాక్ష్యాన్ని అందరితో పంచుకున్నాడు. మన దేవుడు, వైద్యుల కే పరమ వైద్యుడు అన్న సర్వసత్యం మరొకసారి రుజువయ్యింది. హల్లెలూయ!

మార్చి
18
బుధవారం

ఉపవాస
ప్రార్థన దినం

*పుట్టిన రోజు*
శ్రీమతి ఇంద్రమ్మ డానియేల్ విజయ్‌రాజ్

## లాల్ మతియా

### అమరేంథిరన్ & గౌరమ్మ సువేత

స్తుతి: తీవ్ర అనారోగ్యం తో నెలరోజులుగా మంచాన పడి ఉన్న మాయకు స్వస్థతను బట్టి. పాము కాటు నుండి మనీష్ మారండికి దైవిక కాపుదలను బట్టి. ప్రసవ సమయంలో తీవ్ర క్లిష్ట సమస్యలు ఎదుర్కొన్న సమూయేల్ మరాండి భార్యకు ప్రార్థన ద్వారా సుఖప్రసవంను బట్టి. క్షయ వ్యాధి నుండి రేఖ కిస్కుకు స్వస్థత పొందుకున్నందుకు. మలేరియా నుండి జక్రాజు కు, ఒంటి పొంగుతో బాధపడుతున్న మరియక్క , లివర్ వ్యాధితో బాధపడుతున్న మరియా మరాండీ కు, మూర్ఛవ్యాధితో బాధపడుతున్న మర్సిల్ సోరెన్‌లకు స్వస్థతలను బట్టి.

ప్రార్థన: గ్రామ పెద్దయైన మొహబ్బత్, తన క్రైస్తవ విశ్వాసాన్ని ధైర్యంగా బహిరంగ పరచగలుగుటకు. తన క్రైస్తవ విశ్వాసాన్ని బహిరంగ పరచబోతున్న సోనీలాల్ హేంబ్రోమ్ క్షయ వ్యాధి నుండి స్వస్థత కొరకు. పలామీ చర్చి నిర్మాణం త్వరగా పూర్తి అవుటకు. షిలాస్ దంపతులకు దేవుడు బిడ్డలను అనుగ్రహించుటకు. పలు అనారోగ్యాలతో బాధపడుతున్న మధుసూదన్ మరాండి, జతిన్ మరాండి, జోసఫ్ ముర్ము, కర్మేల మోహ్లి, మారన్ వేల్ ముర్ము ,సాధన హేంబ్రోమ్ మరియు బర్నబాస్ హన్సడ స్వస్థత కొరకు. మద్యపాన బానిసత్వం నుండి సాంసన్ హన్స్‌డ విడుదల కొరకు. వీరందరి ద్వారా ఆయా సమాజాలలో దేవుని నామం మహిమపరచబడుటకు.

## మల్ పహారియ

### ఇమ్మానుయేల్ కార్తీ & జ్యోతిలక్ష్మి

స్తుతి: తీవ్ర మెడ నొప్పితో బాధపడుతున్న పూలేశ్వరి కి ప్రార్ధన ద్వారా స్వస్థత కలిగింది. ఒంటి పొంగుతో బాధపడుతున్న మధు దెహ్రి కి స్వస్థత కలిగింది. మూడు రోజులుగా తీవ్ర వాంతులతో బాధపడుతున్న షెఫాలి అనే ఒక సంవత్సర బాలికకు స్వస్థత కలిగింది. ఎడతెగని మన ప్రార్థనలు విని, దేవుడు సొరాయిపాని గ్రామస్తుల హృదయాలను మార్చారు, వారిప్పుడు సువార్తకు స్పందిస్తున్నారు.

ప్రార్థన: పక్షవాతంతో బాధపడుతున్న తులియా రాణి స్వస్థత కొరకు. విశ్వాసం నుండి జారిపోయిన మెహల్ బనా గ్రామంలోని విశ్వాసుల కొరకు. రాణేశ్వర్ రాణిపాగల్ గ్రామస్తులు సువార్త పట్ల సానులంగా స్పందించునట్లు. మూత్రాశయంలో వ్యాధితో బాధపడుతున్న సంఘ పెద్ద పుదాన్ దెహ్రి భార్య ప్రమీల రాణి స్వస్థత కొరకు తద్వారా అనేకుల క్రీస్తును అంగీకరించునట్లు.

## మార్చి
# 19
గురువారం

***పుట్టిన రోజు***

శ్రీమతి రేణుమా సదంగి దీప్తిలాల్ మలి, శ్రీమతి డెల్ఫిన్ కింగ్స్‌లే లివింగ్‌స్టన్, శ్రీమతి మణి బిలియులి జుమల్ ముండా

## రాజ్ మహల్ ప్రాంతం & భగయ్య

### జెబ కుమార్. పి & జయంతి గ్రేస్

స్తుతి: గాల్‌బ్లాడర్ తీసివేసే సర్జరీ చేయించుకున్న మన మిషనరీ సుర్జా గాంధీ కి సంపూర్ణ స్వస్థతను బట్టి. శిలగం, పదంపగరి గ్రామ విశ్వాసులు విభేదాలను విడిచి ఐక్యతతో దేవుని ఆరాధిస్తున్నారు, వీరందరూ మూడు రోజుల ఉపవాస ప్రార్థనలో పాల్గొని దైవ ఆశీస్సులు పొందారు. పాఠశాల విద్యార్థుల కొరకు ఆత్మీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో 15 గ్రామాలు వివిధ తెగలకు చెందిన విద్యార్థులు పాల్గొని నిర్వహించిన బైబిల్ ధ్యానలలో ఆశీర్వాదాలు పొంది, తమ జీవితాలను ప్రభువు పరిచర్యకు సమర్పించుకున్నారు.

ప్రార్థన: మన పరిచర్యను, విశ్వాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ధార్మిక మూకల మారుమనస్సు కొరకు. బోర్డు పరీక్షలు వ్రాస్తున్న మన విశ్వాసుల పిల్లలకు దేవుడు మంచి ఆరోగ్యం, బుద్ధి జ్ఞానాలను అనుగ్రహించుటకు. దేవుడు, మన మిషను పరిచర్య చేస్తున్న సిబ్బందికి, స్థానిక సువార్తికులకు తన శక్తి బలమును అనుగ్రహించుటకు, తద్వారా వారు తమ పరిచర్యా ప్రదేశాలలో ఫలవంతమైన పరిచర్య చేయ గలుగునట్లు.

## మహారో

### హుమాయేల్ లిమ్మా & రీతాంజలి కర్దా

స్తుతి: ఉపవాస ప్రార్థనలకు అత్యాసక్తితో హాజరవుతున్న సోల్‌కత్రా గ్రామ విశ్వాసులు. మన ఆరాధనలకు క్రమం తప్పకుండా హాజరవుతున్న మనేశ్వర్ దాస్ మరియు అతని తల్లిగారు. ప్రార్థన ద్వారా దీవెనదాస్‌కు క్షయ నుండి స్వస్థత లభించింది. మన విశ్వాసి సోను మహత్ తోషంకు తన సహోదరులతో సఖ్యత ఏర్పడి, వారందరూ శాంతి సమాధానాలతో జీవిస్తున్నారు.

ప్రార్థన: అంధకారశక్తుల ద్వారా బాధపడుతున్న శ్రేదాస్, అతని భార్య ఈశాదేవి విడుదల కొరకు. మన విశ్వాసి మోండు పూజాకు ఎటువంటి అభ్యంతరాలు ఎదురవ్వక, ప్రభుత్వ పథకంలో ఇల్లు మంజూరు అవుటకు. మూడు కుటుంబాల ద్వారా ఆనం జోర్ గ్రామంలో సువార్త ప్రకటించుటకు ఆహ్వానించబడిన మన మిషనరీల పరిచర్య ఫలభరితం అవుటకు. మన సంఘ పెద్ద నరేష్ దాస్ భూతగాదాలు నుండి విడుదల పొందుటకు, తద్వారా అనేకుల హృదయం దేవుని వైపు త్రిప్పబడుటకు.

మార్చి
20
శుక్రవారం

*పుట్టిన రోజు*

డేవిడ్ పెరుమల్, సి.ఆర్. జార్జ్, శ్రీమతి పుష్పిత రాణి బెప్రా, శ్రీమతి జ్ఞాన సెల్వరాణి జీవ, బిమల్ చంద్ర ముర్ము, శామ్యుల్ బెబర్త

# పశ్చిమబెంగాల్

## సంసి

### అష్ట బన్ ఆదిత్య & మానిని బేబర్త

స్తుతి: 12 ప్రదేశాల్లో ముగిసిన రాత్రి కూడికలను బట్టి, 10 ప్రదేశాలలో జీసస్ చిత్రం ప్రదర్శనను బట్టి. ఈ ప్రాంతంలో సువార్తికులుగా కొత్తగా వచ్చిన రాజన్ కుటుంబంను బట్టి. ప్రార్థనల ద్వారా చర్మవ్యాధి నుండి స్వస్థత పొందిన ఫూల్మని ముర్మును బట్టి. రక్తం గడ్డ కట్టే వ్యాధితో బాధపడుతున్న తెరిసా-రాబిహన్సడ యొక్క ముగ్గురు చిన్నారుల స్వస్థతను బట్టి.

ప్రార్థన :అంతుపట్టుని వ్యాధితో బాధపడుతున్న యోశీలం గ్రామ 5 సంవత్సరాల బిందీమర్డీ స్వస్థత కొరకు. తలమాయ్ బస్కిపదల్ బస్కిలో క్రీస్తును అనుసరిస్తున్న కుటుంబాలు ధైర్యంగా తమ విశ్వాసాన్ని బహిరంగపరచుటకు. గంగా ముని, ఫూల్మని ముర్ముల సుఖప్రసవాల కొరకు. ఈ ప్రాంతంలోని ప్రతి గ్రామంలో సువార్తను ప్రకటించగలుగుటకు, తద్వారా అనేకులు జీవితాలు మారుటకు.

## బాలూర్ ఘాట్

### దీప్ రత్న & మిథిలేష్

స్తుతి: గత నెలలో ప్రణాళీకరించిన పరిచర్య అంతటినీ ప్రభువు సజావుగా జరిగించారు. 12 దురాత్మల బంధకాలలో ఉన్న దీపాలి హన్సడ కు మన మిషనరీల ఉపవాస ప్రార్థన ద్వారా విడుదల కలిగింది. గ్రామ పెద్దల మరియు పోలీసుల అనుమతితో విశ్వాసుల మేళా విజయవంతం నిర్వహించాము. ఇటుకల బట్టీ కర్మాగారంలో 2 రోజులు సువార్త కూడికల నిర్వహణకై దేవుడు కృప చూపారు.

ప్రార్థన: సువార్తకు స్పందిస్తున్న మస్తీ కిస్కు, రాబిన్ ముర్ము, సుక్కు ముర్ము, రీనా హేంబ్రోమ్, బాగే కిస్కుల రక్షణ కొరకు. దురాత్మ బారిన పడిన రేనా హేంబ్రోమ్ సంపూర్ణ విడుదల కొరకు. ఒళ్లంతా నొప్పులతో బాధపడుతున్న సతూర్ హన్స కొరకు. వీరందరి స్వస్థత ద్వారా అనేకులు దేవుని వైపు ఆకర్షితులవుటకు.

మార్చి
21
శనివారం

### పుట్టిన రోజు

శ్రీమతి సెలీనా హన్స్‌డక్ మిర్జో కిస్కు, శ్రీమతి ప్రాపిల్ల బోసుమతరి ప్రదీప్, ఇ. గోవిందరాజన్, శ్రీమతి శశికళ వెంకటేశన్, జె. రాజేంద్రన్, ఆర్. గణేష్

## రాణీగంజ్

### రామకృష్ణ అగ్గిబడ & అంజలీదేవి

స్తుతి: ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోయిన మరియుం హన్సడ కొరకు ఆమె తల్లిదండ్రులు కన్నీటితో ప్రార్థించగా స్వస్థత కలిగింది. శ్రీమతి ముర్ముకు సుఖ ప్రసవంను బట్టి. సుజిత్ ముర్ము మరియు అతని భార్య మధ్య సయోధ్యకై విశ్వాసులు ప్రార్థించగా దేవుడు వారిద్దరిని తిరిగి జతపరిచారు. దురాత్మబారి నుండి మోనిక మర్ది కి విడుదల కలిగింది. అవిటితనం నుండి రస్కా కిస్కు, అంజలి హన్సడకు స్వస్థత కలిగింది.

ప్రార్థన: మానసిక రుగ్మతతో బాధపడుతున్న లూకీరాం, సోరెన్ స్వస్థత కొరకు. కాళీడోలా, రోల్‌కొత్తు లలో చర్చిల నిర్మాణానికి తగిన స్థలం లభించుటకు. యువ్వనస్తులందరూ ఔట్రీచ్ పరిచర్యలో అత్యాసక్తితో పాల్గొనుటకు. సుశీల్ తుడు, సోమల్, సుమల్ ముర్ము లకు సంతానం కొరకు. డ్రామా బృంద సభ్యుల పరిచర్య ఆశీర్వాదభరితం అవుటకు. గిల్లిగోదోంలో ఎదురవుతున్న వ్యతిరేకతలు సమసిపోవుటకు. మన విశ్వాసి విశ్వజిత్ కుటుంబ ఆత్మీయ ఎదుగుదల కొరకు.

## ఛత్తీస్‌ఘర్

## తపకారా

### అరుణ్ కుమార్. జి & సారథి. ఏ

స్తుతి: రెండు కొత్త గ్రామాలలో ఆరాధన బృందాల ప్రారంభమయ్యాయి. అనేక వ్యతిరేకతల మధ్య సైతం విశ్వాసులు ఆరాధనకు హాజరవుతున్నారు. ప్రార్థన ద్వారా కరీ, ప్రతిమలకు మానసిక రుగ్మత నుండి స్వస్థత కలిగింది. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన మన సంఘ కోశాధికారి గిరిజ కుమారుడు, దశమ భాగంతో దేవుని ఘనపరిచాడు. అనేక అవాంతరాల మధ్య సైతం డింగ్ విజయ్ వివాహాన్ని దేవుడు చక్కగా జరిపించారు.

ప్రార్థన: కుమార్‌బహార్, గుజీబని, పరాత్పర,సేమార్ ప్రాంతాలలో నిర్వహించబడుతున్న ఆరాధనలకు అవరోధాలు జరగకుండుటకు మరియు విశ్వాసులందరూ అత్యాసక్తితో హాజరవుటకు. యాదవ, నాగవంశీ తెగలవారు సువార్త విని, క్రీస్తును అంగీకరించుటకు. ఎటువంటి అవాంతరాలు లేకుండా పరిచర్య కొనసాగి ఫలించుటకు. అధిక రక్తస్రావంతో బాధపడుతున్న మహిమ స్వస్థత కొరకు.

మార్చి
22
ఆదివారం

## హతి

### దినేష్ కుమార్ & నీతు కె యం

స్తుతి: కొత్తగా 10 గ్రామాలకు చెందినవారు మొట్టమొదటిసారిగా సువార్త విన్నారు. కంహర్ గ్రామ ఆరాధనకు కొత్తగా ఒక కుటుంబం వారు హాజరవుతున్నారు. కమ్మర్ గ్రామంలో సువార్తకు అనేక కుటుంబాలు స్పందిస్తున్నాయి. శక్తుల, కమ్మర్, గోతి గ్రామాలలో సత్సంగ్ మరియు రాత్రి కూడికలు నిర్వహిస్తున్నాం. ఇక్కడి విశ్వాసులు తమ విశ్వాసాన్ని ధైర్యంగా బహిరంగపరిచి, విశ్వాసంలో స్థిరంగా నిలబడుతున్నారు.

ప్రార్థన: నరేష్ రత్యాకు దేవుడు తగిన జీవిత భాగస్వామిని అనుగ్రహించుటకు. దురాత్మబారి నుండి సతియా విడుదల కొరకు. పక్షవాతం నుండి సుహేల్ సింగ్, రతియా ల స్వస్థత కొరకు. సికిల్ సెల్ రక్తహీనత నుండి 22 సంవత్సరాల ప్రియాంక స్వస్థత కొరకు. రతియా ప్రజా సమూహంలో అనేకులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించునట్లు.

## సీతాపూర్

### ముత్తు కుమార్ & నేత్రావతి.ఎన్

స్తుతి: ఆస్కార చర్చిలో నిర్వహించిన చిన్నారుల కూడికకు 45 మంది చిన్నారులు హాజరైనందుకు. జాంబహత్, భాయ్ బహత్ గ్రామాలకు చెందిన కోర్వా ప్రజలకు సువార్త ప్రకటించగలిగాము. శరబణి గ్రామంలో సువార్త కూడికకు 100 మంది ప్రజలు హజరై సువార్త విన్నారు. కత్నాయి గ్రామ మజీ ప్రజా సమూహం మధ్య కొత్తగా ఆరాధనా కేంద్రం ప్రారంభించగలిగాము. సారాబని, తారాయిదంత్, కటికోన గ్రామాలలో అనేక కుటుంబాలు ఆత్మీయంగా ఎదుగుతున్నాయి. పర్బాకాల చర్చికి క్రొత్తగా అనేక కుటుంబాలు వస్తున్నాయి.

ప్రార్థన: ప్రసవ సమయంలో భార్యని కోల్పోయిన బాబూలాల్ ఆదరణ కొరకు. కోర్వా సంఘాన్ని స్థానిక సువార్తికులు సంఘ నాయకులు వృద్ధి చేయుటకు. లలిత్ పూర్, తావైదుది సంఘాలు, చర్చిలుగా ఎదుగుటకు. ఈ ఫీల్డ్‌లో నెలకొన్న హింసాత్మక వాతావరణంలో, వాక్యాన్ని బలంగా ప్రకటించగలుగుటకు. విశ్వాసులు తమ ఇంటి వద్ద నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆపడానికి జరుగుతున్న ప్రయత్నాలన్నీ అణచివేయబడుటకు. మిషనరీలను, విశ్వాసులను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న దాడులు మరియు గ్రామాలలోకి మిషనరీలను అనుమతించని పరిస్థితులు తీసివేయబడుటకు. మజీ ప్రజా సమూహ రక్షణకు అడ్డుగా ఉన్న వారందరి మారుమనస్సు కొరకు.

మార్చి
23
సోమవారం

*పుట్టిన రోజు*

సుకాంతో కుమార్ సింగ్, శ్రీమతి నెమ్జవా తంగ్లాల్ జౌ

# ఒడిశా

## జగన్నాథపూర్

### బాసు దేవ మాల్టో & బసంతి మాల్టో

స్తుతి: నిర్వహించిన రెండు రోజుల యవ్వనస్థుల శిక్షణా కూడిక ఆశీర్వాదకరంగా జరిగింది. రోడ్డు ప్రమాదం నుండి మన మిషనరీకి మరియు స్థానిక సువార్తికునికూ దేవుని అద్భుత కాపుదల ను బట్టి. నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాలకు సైతం వెళ్లి సువార్త ప్రకటిస్తున్న మన స్థానిక సువార్తికుడు కనిష్క సింగ్‌ను బట్టి.

ప్రార్థన: హో ప్రజా సమూహ రక్షణకు ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోవుటకు. సుఖ్‌లాల్, లహోరి, రాకేష్ మహతో, బలేశ్వర్ పూర్తి, సుందా పున్ని లోహరి (మూడు ఏళ్ల బాలిక) కు మరియు జై సింగ్ కు ఉన్న మూర్ఛ వ్యాధి నుండి స్వస్థత కొరకు. దురాత్మబారి నుండి సరేన్ సంబియా, మంగళ సంబియాల విడుదల కొరకు. క్రైస్తవ విశ్వాసం కారణంగా హింసలు పొందుతున్న జొంగ సింగా కొరకు. నోటి క్యాన్సర్ నుండి సుమతి కెస్స స్వస్థత కొరకు.

## ఝింక్‌పాని

### అబ్రహాం ఎస్ & ఆలిస్ షీబా

స్తుతి: ప్రఖ్యాత మంత్రవేత్త సముసంథిల్ క్రీస్తును రక్షకుడిగా అంగీకరించాడు. విష సర్ప కాటు నుండి బందు పూర్తి కి దేవుని కాపుదలను బట్టి. దురాత్మలబారి నుండి సీమ ముండైయ, పరమొర్తి మండలీ లకు విడుదలను బట్టి. జైపూర్, ఝోజో, హతు గ్రామాలలో జీసస్ ఫిల్మ్ పరిచర్య ద్వారా సువార్త ప్రకటించగలిగాము.

ప్రార్థన: దేవగన్, వైగో, ఇద్దిగే గ్రామాలలో ఆరాధనా బృందాలు స్థాపించగలుగుటకు. జీసస్ ఫిల్మ్ ప్రదర్శన ద్వారా క్రీస్తును నమ్ముతున్న వారు, విశ్వాసంలో ఎదుగుటకు. పతుగుఝా, సిక్కుర్సాయి, సోనాపోసి గ్రామాలలో ప్రార్థనా సమూహాల ఏర్పాటు ఫలభరితమవుటకు. ఈ గ్రామాలలో ఉన్న విశ్వాసులు, స్థానిక సువార్తి కులుగా, స్వచ్ఛంద పరిచారకులుగా ముందుకు వచ్చుటకు. జైపూర్‌లో జరుగుతున్న చర్చి నిర్మాణానికి అవరోధాలు ఎదురవ్వకుండుటకు.

## అనాథలకు పరమ తండ్రి

జార్ఖండ్‌లోని మహారో మిషన్ ఫీల్డ్ తుంగ్బెల్ గ్రామంలో గంగాదేవి అనే బీద విధవరాలు గొప్ప విశ్వాసంతో దేవుని ప్రార్థిస్తూ ఉండేది. ఒకరోజు, ఆమె తన బిడ్డలతో కలిసి దగ్గర ఊర్లోని బంధువుల ఇంటికి వెళ్ళింది. ఆ రోజు రాత్రి, ఆమె ఇంటికి నిప్పంటుకుని ఆమె, ఇల్లు, వస్తువులన్నీ తగలబడిపోయాయి. దేవుని కృప ద్వారా మాత్రమే వారి ప్రాణాలు కాపాడబడ్డాయి. దిక్కులేని వారి కి తండ్రియైన మన దేవుడు, ఆ గ్రామస్తులందరి హృదయాలను స్పృశించగా, ఆమె కోల్పోయిన వాటిని కొత్తగా తిరిగి పొందగలిగింది. ఆమె పొందిన నష్టాన్ని, దుఖాన్ని దేవుడు లాభదాయకంగా మార్చారు. దేవునికి మహిమ కలుగును గాక!

మార్చి

24

మంగళవారం

## పుట్టిన రోజు

శ్రీమతి నిరోల దిగల్, కెనోజ్ స్టాన్లీ ఇన్బరాజ్

# గుజరాత్

## ఝులోద్

### కుమార్ పాల్ & అమృత

స్తుతి: ప్రీతి బెన్, అంజన బెన్ లకు సుఖప్రసవాల ను బట్టి. మన విశ్వాసులైన పాపల్ భాయ్, శాలీబెన్, లింబా భాయ్‌లు తమ తమ కుటుంబాల్లో జరిగిన ఆశీర్వాదాలను బట్టి దేవునికి కృతజ్ఞతలు తెలియజేశారు. తప్పుడు చికిత్స ద్వారా కుమిలి బెన్ బిడ్డ ఆరోగ్యం క్షీణించగా, ప్రార్థన ద్వారా స్వస్థత పొందాడు.

ప్రార్థన: ఘోర రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైన మన క్రొత్త విశ్వాసి సురేష్ భాయ్ భార్యకు, కమలా బెన్ లకు స్వస్థత కలుగుటకు. డాబా పై నుండి కింద పడి కాలు విరిగిన గీతాబాయి స్వస్థత కొరకు. లకన్‌పూర్, జలాంపురి మధ్వ ప్రాంతాలలో చర్చి నిర్మాణానికి అవసరమైన స్థలం, ఇతర అనుమతుల మంజూరు కొరకు. జీర్ణకోశ వ్యాధితో బాధపడుతున్న పాల్, సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న రాబిన్ సన్ ల స్వస్థతల కొరకు.

## నిజార్ సేలంబ

### యువనేష్ & ఝాన్సీరాణి

స్తుతి: దేవుడు, మన విశ్వాసులందరికీ పొలాల్లో మంచి పంటతో ఆశీర్వదించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుగా ఉద్యోగం సాధించిన మన విశ్వాసి నిషను బట్టి. గత 6 నెలలుగా అటవీ చట్ట భూ వివాదంలో జైలులో ఉన్న 32 మంది విశ్వాసులకు దేవుని కృపతో విడుదల లభించినందుకు.

ప్రార్థన: మన విశ్వాసులందరూ సమాజంలో ప్రభావవూర్వక, మాదిరికర జీవితాలు జీవించుటకు. మానసికరుగ్మత నుండి రేష్మబాయి స్వస్థత కొరకు. మన విశ్వాసుల కుటుంబాలలోని యవ్వన బిడ్డలందరికీ తగిన క్రైస్తవ జీవిత భాగస్వాములు లభించుటకు. 10, 12 వ తరగతి బోర్డు పరీక్షలు వ్రాస్తున్న పిల్లలందరి కొరకు. మన విశ్వాసులు, తమ కుటుంబాలతో సహా క్రమంగా ఆరాధనకు హాజరై, దేవుడ్ని భయభక్తులతో మహిమ పరచుటకు.

## మరణిస్తున్నా, క్రీస్తునే నమ్ముతా

జార్ఖండ్ రాష్ట్ర మాణిక మిషన్ ఫీల్డ్ ఇగు గ్రామ కిరణ్ దేవి అనే విశ్వాసి చాలాకాలంగా తుంటి నొప్పితో బాధపడుతూ, చివరికి నడవలేని స్థితికి చేరుకుంది. ఆమె పరిస్థితి చూసిన ఆమె తల్లి, మంత్ర వైద్యుని దగ్గరికి వెళ్లి స్వస్థత పొందమని చెప్పింది. అప్పుడు కిరణ్ దేవి, “నేను చావనైనా చస్తాను గానీ,మంత్ర వైద్యుని వద్దకు వెళ్ళను. యేసే నన్ను స్వస్థ పరుస్తారు” అని చెప్పి, తన ప్రార్థనలు కొనసాగించింది. దేవుడు, ఆమె విశ్వాసాన్ని ఘనపరుస్తూ ఆమెకు సంపూర్ణ స్వస్థత అనుగ్రహించారు. ఇప్పుడు ఆమె చక్కగా నడవగలుగుతోంది. దేవునికే మహిమ కలుగును గాక!

మార్చి
25
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

*పుట్టిన రోజు*

శ్రీమతి లిహాంగ్‌నైహోయ్ జౌ

## విజయనగర్

### విజయ్ కుమార్. కే & సుశీల

స్తుతి: పల్పదార్ ప్రాంతంలో క్రొత్తగా ఆరాధనా కేంద్రాన్ని స్థాపించగలిగాము. సబ్జీ బెన్, మన్ను బెన్ లకు సుఖ ప్రసవాలను బట్టి, మాతా- శిశు ఆరోగ్యాలను బట్టి. దురాత్మ బారి నుండి లక్ష్మీ బెన్, బిలావతి బెన్‌ల విడుదల కొరకు. ఒళ్లంతా కాలిపోతున్న బాధతో ఉన్న షీలాబెన్, బాబు భాయ్ లకు స్వస్థత కలిగింది.

ప్రార్థన: శరన్ పంజరి, మాత్వా, కారవాన్ ప్రాంతాలలో త్వరలో చర్చిలు నిర్మించబడుటకు. సోమ్ చర్చి విశ్వాసులందరూ విశ్వాసంలో స్థిరంగా నిలబడుటకు. దురాత్మబారి నుండి సవిత, బిబిలి విడుదల కొరకు. తులసి సుఖ ప్రసవం కొరకు. శారద బెన్ కుటుంబంలో శాంతి సమాధానాల కొరకు. రెండు సంవత్సరాల చిన్నారిని కోల్పోయిన రమీలా బెన్ ఆదరణ కొరకు.

## కిలీబని, ధరంపూర్

### జి కుమరన్ & జెలిన్ జయ

స్తుతి : వివాహమైన 3 సంవత్సరాల తర్వాత దేవుని కృపతో గర్భం దాల్చిన గణేష్ భార్యను బట్టి. రోడ్డు ప్రమాద గాయాల నుండి స్వస్థత పొందిన శామ్యూల్. పాము కాటు నుండి జయంతికి కాపుదలను బట్టి. రోడ్డు ప్రమాద గాయాల నుండి స్వస్థత పొందిన విట్టల్ భాయ్. సౌర చర్చి ప్రతిష్ఠ దైవ మహిమార్థం జరిగింది.

ప్రార్థన :శస్త్రచికిత్స తర్వాత కూడా కడుపులో నొప్పితో బాధపడుతున్న కల్పనా బెన్, హరిబాయిల స్వస్థత కొరకు. పక్షవాతం నుండి మంగి బెన్ కు, పైల్స్ నుండి జగుబాయ్ కు, ముక్కు వాపుతో బాధపడుతున్న సోమిలి బెన్ కు, చెవిటి, మూగతనాలతో బాధపడుతున్న విరాలి బాయిలకు స్వస్థతలు కలుగుటకు.

## అద్భుతాలు చేసే దేవుడు

ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర కర్గోద్ మిషన్ ఫీల్డ్‌కు చెందిన అంజలి చౌహాన్ అనే యువ్వన విశ్వాసురాలికి తీవ్ర వెన్నెముక వ్యాధి సోకింది. దానితో ఆమె పెళ్లి, వైవాహిక జీవితం, పిల్లల గురించిన ఆందోళన ఎక్కువైపోయింది. ఆ ఆందోళనలో ఆమె తీవ్ర విశ్వాసంతో ప్రార్థిస్తూ ఉండేది. ఒకానొక సందర్భంలో సి.టి. స్కాన్ చేయించుకుంది. ఆ సి.టి. స్కాన్ చూసిన డాక్టర్లకు అందులో వ్యాధికారక విషయాలేమి కనపడలేదు. అయినప్పటికీ ఆమె మంచానే పడి ఉండేది. తన కూతురు దుస్థితి చూసిన విశ్వాసురాలైన ఆమె తల్లి, కన్నీటితో దేవుని ప్రార్థిస్తూ ఉండేది. దేవుడు వారి ప్రార్థనలు విని, అంజలికి సంపూర్ణ స్వస్థత అనుగ్రహించారు. ఇప్పుడు ఆమె వివాహం చేసుకుని, ఆరోగ్యకరమైన ఒక బిడ్డకు జన్మనిచ్చి, సంతోషకరమైన జీవితాన్ని జీవిస్తోంది. అనిశ్చయకర భవిష్యత్తును తన చేతిలోకి తీసుకుని దుఃఖాన్ని సంతోషంగా మార్చగల దేవునికి స్తోత్రములు.

మార్చి
26
గురువారం

*పుట్టిన రోజు*

ఎం. జాకబ్ జ్ఞానపండితన్, శ్రీమతి మరియు సెల్వి ధర్మరాజ్, జె. ఆల్బర్ట్ సంతోష్ రాజ్, శ్రీమతి చింగ్ నై సియాన్ జమ్మిన్‌లున్

## కప్రాద

### బిదూష్ కుమార్ నాయక్ & ప్రీతిబాల, సూరజ్ ముఖి, షీలా హన్సడ

స్తుతి: నాలుగు ప్రాంతాల్లో ప్రభావంతంగా జరిగిన సంఘ పెద్దల శిక్షణ శిబిరాలు. గోత్వాల్ చర్చి ప్రతిష్ట దైవ మహిమార్థం జరిగింది. కిడ్నీలో రాళ్ల నుండి ప్రార్థన ద్వారా సునీత బెన్,శాంతిబెన్ లకు స్వస్థతను బట్టి. ప్రార్థనల ద్వారా తిరిగి మాట్లాడగలుగుతున్న ప్రియాంషీ,ఆయుష్. తీవ్ర షుగర్ వ్యాధి ఉన్నా ప్రీతీబెన్ కు సుఖ ప్రసవం జరిగింది. కుక్క కాటు నుండి ప్రియాంకకు సంపూర్ణ స్వస్థత లభించింది.

ప్రార్థన: పక్షవాతంతో బాధపడుతున్న మన నూతన విశ్వాసి మిగన్‌బాయ్ స్వస్థత కొరకు. అంగ వికలాంగురాలైన రికెల్ బెన్ కు దేవుడు సహాయం చేయుటకు. క్షయ వ్యాధి నుండి సునీతా బెన్ స్వస్థత కొరకు. గత మూడు సంవత్సరాలుగా గర్భస్రావాలు అవుతున్న శైలా బెన్ ను దేవుడు దర్శిం చుటకు. పెద్దపులి బారి నుండి మన విశ్వాసుల పశుసంపద కాపుదల కొరకు. అగ్ని ప్రమాద గాయాల నుండి జెయ బెన్ సంపూర్ణ స్వస్థత కొరకు.

## దాద్రా నగర్

### డేవిడ్సన్ రాజాసింగ్ & కన్మణి పరిమళం

స్తుతి: పొగాకు సేవన అలవాటు నుండి సందుబాయ్‌కి విడుదలను బట్టి. ఎంతో కాలంగా ఆరాధనలకు గైర్హాజరవుతున్న అనిల్‌భాయ్, అతని భార్య ప్రార్థనల ద్వారా తిరిగి సంఘానికి వస్తున్నారు. దేవుడు- జితేష్‌భాయ్, లలిత బెన్, సైమన్ భాయ్, ఆశా బెన్ (వివాహమై ఎనిమిది సంవత్సరాలు) లకు బిడ్డలను అనుగ్రహించినందుకు. పక్షవాతం సోకిన రాధాబెన్ ప్రార్ధన విని, దేవుడు ఆమెకు తిరిగి మాటను అనుగ్రహించారు. ప్రార్థన ద్వారా కంటిచూపు పొందిన వల్సు బెన్.

ప్రార్థన: పక్షవాతం నుండి మీరు బెన్, జషీబాయి ల స్వస్థత కొరకు. దురాత్మబారి నుండి హర్షదా విడుదల కొరకు. 15 సంవత్సరాలుగా బిడ్డల కోసం ఎదురుచూస్తున్న దిలీప్‌భాయ్ దంపతుల కొరకు. చర్మవ్యాధులతో బాధపడుతున్న సోమీ బెన్, జాక్రుతి లకు; క్యాన్సర్ తో బాధపడుతున్న విక్కీభాయ్, సుభాష్‌భాయ్, ముఖేష్ ల స్వస్థతల కొరకు. మద్యపాన బానిసత్వంలో ఉన్న మమత భర్త కొరకు. అంజలి బెన్, మనీషా బెన్ లు దైవకృపలో గర్భం దాల్చుటకు.

మార్చి
27
శుక్రవారం

*పుట్టిన రోజు*
టి. మూర్తి

# మహారాష్ట్ర

## ఖండ్‌బర & నవాపూర్

### తిమ్మన్న తిమోతి & మమత నాన్సీ

స్తుతి: సాతాను బంధకాలు నుండి మాంత్రికులు విడుదల చేయకపోయిన రేషాబాయికి ప్రార్థన ద్వారా విడుదల లభించింది. మోలిపద, పతవత్, కోల్కార్ ప్రాంతాల నుండి సంఘానికి వస్తున్న నల ుగురు. తప్పుడు వైద్య చికిత్స కారణంగా ఛాతిలో నొప్పి మరియు తలనొప్పితో బాధపడుతున్న ఫిలిప్పుకు ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. నెమ్ముతో బాధపడుతున్న ఖుషి కి ప్లేట్లెట్ల సంఖ్య తగ్గిపోయిన పరిస్థితుల్లో ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. పిజ్గావ్, నవపదలో మొట్టమొదటి సారిగా సువార్త ప్రకటించగలిగాము.

ప్రార్థన: దేవ్లీపత విశ్వాసులు ఎదుర్కొంటున్న అడ్డంకులన్నీ తొలగిపోవుటకు. కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్న ప్రతీక్ష, సోమాజి, కమలాబాయిల స్వస్థత కొరకు. 3 సంవత్సరాలుగా కుష్టు వ్యాధితో బాధపడుతున్న పానీభాయ్ స్వస్థత కొరకు. మానసికరుగ్మతతో బాధపడుతున్న జై సింగ్, సికెల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న రాణీ బాయి; గొంతులో కణితితో బాధపడుతున్న మాయ, గాయత్రి బెన్ లకు; మూడు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్న గతు లకు స్వస్థతలు కలుగుటకు. మీర, ఆనంద్, జగదీశ్వరి లకు దేవుడు బిడ్డలను అనుగ్రహించుటకు.

## సుర్గాణ

### మయిల్ సామి జోసఫ్ & యేసుమణి

స్తుతి: విద్యుత్ షాక్ నుండి కాశీనాధ్ కు అద్భుత కాపుదలను బట్టి. క్రీస్తును అంగీకరించిన 5 కుటుంబాల వారు. తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న మందాబాయికి స్వస్థతను బట్టి. మద్యపాన బానిసత్వం నుండి లక్ష్మణ్ కు విడుదల ను బట్టి.

ప్రార్థన: పర్రే మిషన్ ఫీల్డ్‌లోని నాలుగు గ్రామాలలో ప్రార్థనా బృందాలు చక్కగా నిర్వహించుటకు మరి యు సంఘాలు స్థాపించుటకు. పక్షవాతం నుండి మన క్రొత్త విశ్వాసి సుమిత్ర బెన్, గొంతు క్యాన్సర్ తో బాధపడుతున్న ఇందూబాయి ల స్వస్థతల కొరకు మరియు ఇందు బాయి పిల్లల భవిష్యత్తు కొరకు.

మార్చి
28
శనివారం

*పుట్టిన రోజు*
శ్రీమతి జెరినా షిప్రా

## గడ్చందూర్

### పాల్ ఆల్బర్ట్ & రాణి జెసిలెట్

స్తుతి: సంఘ ఆరాధనకు హాజరవుతున్న సత్రాపతి, మంగు, సరేఖ, విషు ల కుటుంబాలు. తీవ్ర వ్యతిరేకల మధ్య సైతం, దేవుని హస్త సంరక్షణలో అత్యాసక్తితో  పరిచర్య చేస్తున్న మన స్థానిక సువార్తికుడు జొనజాత్‌రాం. 3 రోజుల ఉపవాస ప్రార్థనలో శ్వాస లేమి సమస్యతో బాధపడుతున్న కమలకు స్వస్థత. విడిపోయిన దశరథ్ దంపతులు ప్రార్థన ద్వారా శాంతి సమాధానాలతో తిరిగి కలిసి జీవిస్తున్నారు.

ప్రార్థన: సువార్తకు అవరోధాలు కల్పిస్తున్న సందేశ్‌భాయ్ మారుమనస్సు కొరకు. లింగీ ప్రాంత విశ్వాసులకు సమస్యలు సృష్టిస్తున్న ధార్మిక అల్లరిమూకల మారుమనస్సు కొరకు. క్యాన్సర్ నుండి దుర్గ, హీరా లకు; కీళ్లవాతంతో మంచాన పడి ఉన్న శ్రీకాంత్ కు స్వస్థతలు కలుగుటకు. నందు కౌడ్శే కుటుంబం క్రీస్తును అంగీకరించి, అన్ని ఆరోగ్య సమస్యల నుండి విడుదల పొందుటకు.

## తలోదా

### భరణీధరన్ & సెల్వరాణి

స్తుతి: విష తేలు కాటు నుండి సంజయ్ కు దైవకాపుదలను బట్టి. మానసికరుగ్మతతో అడవుల్లో తిరిగే మంగిలాల్‌కు ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. క్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించిన 8 మందిని బట్టి. ప్రార్థన ద్వారా సింహం నోటిలో నుండి బయటపడిన ఆవు దూడ ను బట్టి.

ప్రార్థన: మిట్టాపూర్, నవగావ్ గ్రామస్థుల రక్షణార్థం. సంఘానికి రాకుండా రేమ్సియాను అడ్డుకుంటున్న తల్లిదండ్రుల రక్షణార్థం. దేవుడు, రేవతికి బిడ్డలను అనుగ్రహించుటకు. ఎద్దుల బండి పై నుండి కింద పడి, కాలు విరిగిన బేబీ బాయి స్వస్థత కొరకు. శారీరక రుగ్మతల కారణంగా నిద్రలేమితో బాధపడుతున్న మీనా బాయి, రజీలా, అర్పితల స్వస్థత కొరకు.

మార్చి
29
ఆదివారం

**పుట్టిన రోజు**
జాన్ ఆండ్రూస్ సుగిర్తరాజ్

# కర్ణాటక

## మలూర్

### సామ్యూల్ బేబర్త & సిప్పోరా బేబర్త

స్తుతి: బగలూరులో ప్రకటించిన సువార్తకు అనేకులు సానుకూలంగా స్పందించారు. దురాత్మ బంధకాల నుండి మడివాడ గ్రామ భాగ్యం కుమార్తె విడుదలను బట్టి. లివర్‌లో వ్యాధితో బాధపడుతున్న జయమంగళ గ్రామ వెంకటేష్‌కు శస్త్ర చికిత్స ద్వారా స్వస్థత కలిగింది. కంఠత వాక్యాలు, ఇతర పోటీలలో పాల్గొన్న 22 మంది చిన్నారులను బట్టి.

ప్రార్థన: సాంఘిక రుగ్మతలైన మద్యపానం, కుల-మత-వర్గ అహంకారం మరియు బాల్య వివాహాల నుండి సమాజ విడుదల కొరకు. అనేక గ్రామాల్లో సువార్త పరిచర్యకు ఎదురవుతున్న అవరోధాలు తొలగిపోవుటకు. ఉన్నత వర్గాల అణచివేతకు గురవుతున్న మన విశ్వాసుల కాపుదల కొరకు. హోస్కోట్ ప్రాంతంలో క్రొత్త మిషన్ ఫీల్డ్ స్థాపించబడుటకు, తద్వారా ఆ ప్రాంతంలో ఉన్న ఆత్మీయ అంధకారం తొలగి పోవుటకు.

# ఆంధ్రప్రదేశ్

## పలమనేర్

### కుప్పుస్వామి పి & శైల

స్తుతి: మన విశ్వాసి దివ్య యొక్క ద్విచక్ర వాహనం చోరీకి గురై రెండు రోజుల్లోనే తిరిగి దొరికింది. ప్రార్థనలు ఇతోధిక సహాయ సహకారాలతో ఇద్దరు మిషనరీలకు దాతృత్వం వహిస్తున్న మన ఇద్దరు విశ్వాసులను బట్టి. తీవ్రమైన తలనొప్పి, కణితితో బాధపడుతున్న ఇస్సాకు కు ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. యూత్ మేళా లో 160 మంది యవ్వనస్థులు పాల్గొన్నారు.

ప్రార్థన: టైఫాయిడ్ మరియు ఇతర శారీరక రుగ్మతలతో బాధపడుతున్న నాగరాజు స్వస్థత కొరకు. సర్వేశ్వరి, శరవణ, సుబ్బయ్య కుటుంబాల రక్షణార్థం. కొత్త విశ్వాసులందరూ విశ్వాసంలో స్థిరపడుటకు. మంజుల, హేమ యొక్క సుఖ ప్రసవాల కొరకు. మూత్రాశయంలో కణితితో బాధపడుతున్న దీపమ్మ కు, కడుపులో కణితితో బాధపడుతున్న అతిశయమ్మకు, తీవ్ర మోకాళ్ళ నొప్పితో బాధపడుతున్న పార్వతమ్మ ల స్వస్థత కొరకు. కుటుంబం నుండి దూరమైన గణేష్ మద్యపాన బానిసత్వం నుండి విడుదల పొంది, కుటుంబంతో కలిసిపోవుటకు.

మార్చి
# 30
సోమవారం

**పుట్టిన రోజు**

కొంకణి సంత్‌భాయ్, ఎస్. అబ్రహం,
శ్రీమతి క్షేత్రిమయుం ప్రియదేవి జీవెర్

## నల్లమడ

### దినేష్ మర్రెయ్య & మేరీ ముర్ము

స్తుతి: ఎటువంటి అవరోధాలూ లేకుండా 3 గ్రామాలలో సువార్త ప్రకటన జరిగింది. 3 సంవత్సరాలుగా తీవ్ర తలనొప్పితో బాధపడుతూ వైద్యుల నుండి నివారణ పొందుకోలేకపోయిన లక్ష్మీదేవికి విశ్వాసుల ప్రార్థన ద్వారా అద్భుత స్వస్థత లభించింది. ప్రార్థన, ఇతరత్రా కూడికలకు అడ్డంకుల సృష్టించిన ఎలిజబెత్ భర్త, ఇప్పుడు మారుమనస్సు పొందాడు.

ప్రార్థన: యవ్వనస్తుల కూడిక, సంఘ పెద్దల శిక్షణ, జీసస్ ఫిల్మ్ పరిచర్యలు ఆశీర్వాదకరం అవుటకు. క్రైస్తవ విశ్వాసానికి అడ్డంకుల సృష్టిస్తున్న శాంతయ్య తల్లిదండ్రుల రక్షణార్థం. మనకు కొత్తగా పరిచయమైన శ్రావణి, కవిత, మైనామిక,శివమ్మ,చిన్నమ్మ ,రామచంద్ర, నాగమ్మ, శెలమ్మ రక్షణార్థం. నల్లమడ మిషన్ ఫీల్డ్‌లో చర్చి నిర్మాణానికి, రగిణి పల్లి గ్రామంలో ఆరాధన నిర్వహించడానికి తగిన స్థలాలు దొరుకుటకు. దురాత్మబారి నుండి మరియమ్మ విడుదల కొరకు. తబిత, రమ్జీ కుటుంబాలలో శాంతి సమాధానాల కోసం. చంద్రలేఖ సుఖ ప్రసవం కొరకు. మద్యపాన బానిసత్వంలో ఉన్న ఈశ్వర్ రెడ్డి రక్షణార్థం.

## రొడ్డం

### దేవదత్త లిమ్మా & సోనియారాణి

స్తుతి: కిందపడటంతో కాలు విరిగిన అశోక్ కు ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. రెండు కొత్త గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శన జరిగినందుకు. కొత్తపల్లి గ్రామంలో ప్రారంభమైన ఆరాధనా కేంద్రంను బట్టి. సంధ్యకు దేవుడు చక్కటి బిడ్డను అనుగ్రహించినందుకు. కణిత, గంగ, దీప లకు చర్మవ్యాధుల నుండి స్వస్థతను బట్టి. కుక్కకాటు నుండి రూతమ్మకు స్వస్థతను బట్టి. కుటుంబ సమస్యల నుండి రేణుక శాంతి సమాధానాలు పొందుకున్నందుకు.

ప్రార్థన: చర్చి నిర్మాణానికి అవసరమైన అనుమతులన్నీ మంజూరు అవుటకు. 10,12వ తరగతి విద్యా సర్టిఫికెట్లు కోల్పోయిన సంతోష్, అవి తిరిగి దొరుకుటకు. మద్యపాన బానిసత్వం నుండి మంజునాథ్, పైలాంజి విడుదల కొరకు. మూర్ఛ వ్యాధి నుండి మూర్తి స్వస్థత కొరకు. రత్నమ్మ, శివకుమార్, నాగరాజు, సావిత్రి, గంగమ్మ, లింగప్ప రక్షణార్థం. అరుణ, రాజీ లకు తగిన క్రైస్తవ జీవిత భాగస్వాములు లభించుటకు.

మార్చి

31

మంగళవారం

### పుట్టిన రోజు

శ్రీమతి అమిర్త గోల్డా అసిర్, జాన్ ఎజుంగ్,
శ్రీమతి తోటి గుర్రంవారి హిమ బిందు రమేష్

# తమిళనాడు

## దేన్కని కొట్టయ్

### జెబరాజ్ (రిటైర్డ్) & ఎస్తేర్ తంగం

స్తుతి: గత మూడు సంవత్సరాలుగా శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతున్న శామ్యూల్, శివకుమార్ లకు స్వస్థతను బట్టి. రోడ్డు ప్రమాదం నుండి సుమన్ కు కాపుదలను బట్టి. జాయ్ లావణ్య తండ్రి గారి ఆదరణ కూడికలో అనేకులకు సువార్త వినే అవకాశం లభించింది. అందేవానపల్లి చర్చిలో సండే స్కూలు ప్రారంభంను బట్టి. ఆటల్లో మునిగి డాబాపై ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కిన 4 సంవత్సరాల గాబ్రియల్ సరైన సమయంలో తల్లి ద్వారా కాపాడబడ్డాడు.

ప్రార్థన: ముత్తమ్మ, రాజ్యలక్ష్మి లు క్రమం తప్పకుండా సంఘానికి హాజరై రక్షింపబడుటకు. కొంగుశెట్టిపల్లిలో అమల్లో ఉన్న సామాజిక కట్టుబాట్లు వీగిపోవుటకు. సంతోష్ మూర్తికి తగిన జీవిత భాగస్వామి లభించుటకు. భాస్కరన్, మెర్విన్‌లకు దేవుడు బిడ్డలను అనుగ్రహించుటకు. 10 తరగతి పరీక్షలు వ్రాస్తున్న దర్శిని, సంజయ్ లకు దేవుడు బుద్ధి జ్ఞానాలను అనుగ్రహించుటకు.

## అన్నెట్టి

### డేవిడ్ నికోల్సన్ & ఐవి

స్తుతి: ఆన్నమా నుండి సుశీల, మాణిక్యం లకు; ఛాతిలో నొప్పి నుండి ఆంథోనియమ్మకు స్వస్థతలు పొందుకొనుట వలన వారు మందిరానికి కృతజ్ఞతార్పణలు తీసుకొచ్చారు. అర్తగల్, నతిరనపాల్యం, మరియాలం లలో సువార్త ప్రకటించగల్గినందుకు. దైవరాజ్య విస్తరణ విశ్వాసులను బలపరచగల్గినందుకు. కుంటివాడైన అన్నల్ కు ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. దైవ పరిచర్య చేస్తున్న మిషనరీలు, సువార్తికులకు దేవుడు- ప్రయాణ, ఆరోగ్య భద్రతల ను కల్పిస్తున్నారు.

ప్రార్థన: షుగర్ వ్యాధి నుండి అమల్ రాజ్, పీటర్ లకు; గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న శేఖర్లకు స్వస్థతలు కలుగుటకు. కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న హల్డా, విక్టోరియా, శేఖర్, కన్నయ్య లకు ;ఊపిరితిత్తి వ్యాధి తో బాధపడుతున్న వనిత లకు స్వస్థతలు కలుగుటకు. వ్యక్తిగత కుటుంబ సమస్యలతో బాధపడుతున్న సెల్వి -ప్రభు, వర్తిక – ఫెర్నాండెస్, శాంతి లు దైవ కృపలో తిరిగి జతపరచబడుటకు. దేవుడు తన సేవకులకు భద్రతను ఇస్తూ, సంఘాలను బలపరుస్తూ, ఆత్మీయ ఎదుగుదలలో కృప చూపుతూ, సువార్తకు ద్వారాలు తెరుస్తూ అనేక ఆత్మలను తన రక్షణ గృహం లోకి తీసుకువచ్చుటకు.

# ఎఫ్‌ఎంపిబి వారి మిషన్ & దర్శన కూడిక

## కువైట్ రాష్ట్రంలో








దేవుని మహా కృపలో మరియు స్నేహితుల సార్వత్రిక ప్రార్థన దళం (ఎఫ్‌ఎంపిబి) కార్యనిర్వాహక కమిటీ వారి అనుమతితో రెవ. పి. డేవిడ్ మరియు రెవ. ఎన్. ఇమ్మానుయేల్ రంజిత్ సింగ్ గార్లు, మన పరిచర్యా కూడికను 2026 ఫిబ్రవరి 2 నుండి 14 తారీకుల మధ్య కువైట్ రాష్ట్రంలో నిర్వహించడం జరిగింది.

కువైట్ లో ఉన్న ఎఫ్‌ఎంపిబి నాయకులతో 2026 జనవరి 14 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన సమాలోచనాల వలన,ఈ పరిచర్య కువైట్ లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా, 27 చర్చిలలో దైవ వర్తమానాలు ఇవ్వబడ్డాయి. ఎఫ్‌ఎంపిబి వారు వివిధ విశిష్ట తెగల మధ్య చేస్తున్న పరిచర్యను మరియు ప్రస్తుత వర్తమాన కాలంలో పరిచర్య యొక్క అత్యావశ్యకతను వివరిస్తూ ఒక షార్ట్ ఫిలిం కూడా ప్రదర్శించబడింది. కువైట్ లో మన పరిచర్య కొరకు పరిశుద్ధాత్మ దేవుని నడిపింపును అనుభవించగలిగాము.

ఆయా సమయాలలో మన మిషనరీలతో పాటు మేము కూడా కువైట్‌లోని 18 గృహాలను సందర్శించి, వారిని బలపరుస్తూ, మిషన్ పరిచర్యా ఆత్మీయ భారాన్నీ, పరిచర్యా నిబద్ధతలను వారిలో నూతనీకరించగలిగాం. తద్వారా ఎఫ్‌ఎంపిబి పరిచర్యలో వారు చురుకుగా పాల్గొనుటకు లోతైన ప్రార్థనా నిబద్ధతలతో ఎఫ్‌ఎంపిబి పరిచర్యా దర్శనమైన “వెళ్ళు లేక పంపు” అనే దర్శనాన్ని వారు తమతమ హృదయాంతరాలలోకి తీసుకోవడానికి కావలసిన ప్రోత్సాహాన్నీ అందించాం. అంతమాత్రమే కాదు 2 కిశోరప్రాయుల ప్రార్థనా కూడికలు, ఒక యవ్వనస్థుల కూడికను మరియు ఒక ఎఫ్‌ఎంపిబి కుటుంబ ఆత్మీయ సమ్మేళనాన్నీ కూడా నిర్వహించడానికి దేవుడు కృప చూపారు.

ఈ కార్యక్రమాల ప్రారంభం నుండి అంతం వరకు మరియు వాటి నిర్వహణ అంతటిలో కువైట్ ఎఫ్‌ఎంపిబి నాయకులు హృదయపూర్వకంగా చేసిన సహాయసహకారాలు అమూల్యమైనవి. ఆయా సందర్భాలలో మేము సందర్శించిన చర్చిలలో మన పరిచర్యకు సంబంధించిన పుస్తకాలు, మిషనరీ జీవిత గాథలు, పెన్ డ్రైవ్ లు, మన దర్శనానికి సంబంధించిన పాటలు, ఇతర వనరులను నిర్వహించే మిషనరీ స్టాళ్లను నిర్వహించి, వచ్చిన వారందరితో మన దర్శనాన్ని పంచుకున్నాం.

**దేవుని నడిపింపు ద్వారా తీసుకోబడిన కొన్ని నిర్ణయాలు మరియు నిబద్ధతా వాగ్దానాలు**

● ఎఫ్‌ఎంపిబి ఉద్యమ దర్శనాన్ని పంచుకుంటూ 7 గురు కొత్త నాయకులు 3 ప్రాంతాలలో పరిచర్య చేయడానికి ముందుకు వచ్చారు. ● మన మిషనరీలకు ఇతోధిక సహాయ సహకారాలు అందించడానికి 11 కుటుంబాలు ముందుకు వచ్చాయి. ● చిన్నారులకు సహాయ సహకారాలు అందించడానికి 26 కుటుంబాలు ముందుకు వచ్చాయి. ● చర్చి నిర్మాణ పథకాలలో పాల్గొనటానికి 11 కుటుంబాలు ముందుకు వచ్చాయి. ● చర్చి నిర్మాణానికి దాతృత్వం వహించడానికి 3 కుటుంబాలు నిబద్ధత చూపాయి.

వీటికి అదనంగా ఎఫ్‌ఎంబి పరిచర్యా సంబంధిత కార్యక్రమాలకు ఇతోధిక సహాయ సహకారాలు అందించటానికి అనేక సంఘాలు, కుటుంబాలు, వ్యక్తులు సంతోషంగా ముందుకు వచ్చారు. ఆయనకే మహిమ కలుగును గాక!

– **శ్రీ జాన్సన్ జార్జ్**, గౌరవ మొబిలైజేషన్ కార్యదర్శి, కువైట్



# 1000 గంటల గొలుసు ప్రార్థన

## 2026 ఫిబ్రవరి 18 నుండి ఏప్రిల్ 2

2026వ సంవత్సర శ్రమల కాల ధ్యానాల తరుణంలో, దేవుని పిల్లలమైన మనం, ఆయన పాదాల చెంత కూర్చుని- మన సంఘాలు, మన పరిచర్యలు, మన మిషనరీలు మరియు మన దేశ ఆత్మీయ ఉజ్జీవ-ఆశీర్వాదాల కొరకు దేవుని వేడుకుందాం!

### 24 గంటల గొలుసు ప్రార్థన (24 గురు సభ్యులు- ఒక్కొక్కరు ఒక్కొక్క గంట)

ప్రార్థనా బృందాలుగా, సంఘాలలో, మొబిలైజేషన్ ప్రాంతాలలో మరియు మిషన్ ఫీల్డ్‌లలో ప్రార్థించగలరు.

### 12 గంటల ఉపవాస ప్రార్థనలు

అన్ని మొబిలైజేషన్ జిల్లాలు / మిషన్ ఫీల్డ్‌లలో

### ఒకరోజు/ రెండు రోజుల / మూడు రోజుల ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు

ప్రాదేశిక మొగులైజేషన్ జిల్లాలు మరియు ప్రాదేశిక స్థాయి మిషన్ ఫీల్డ్‌లలో

### 3/6 గంటల ప్రత్యేక విజ్ఞాపనా ప్రార్థనలు

ప్రార్థనా బృందాలుగా/ సంఘాలలో /మన నాయకుల, సహకారుల ఇళ్లవద్ద.

వ్యక్తులుగా, కుటుంబాలుగా, ప్రార్థనా బృందాలుగా, సంఘాలుగా ఈ ప్రార్థనా క్రమంలో పాల్గొందాం!
మనదేశంలో దేవుని మహిమను తేరి చూద్దాం!

**సంప్రదించగలరు:**
**ప్రేయర్ వింగ్, స్నేహితుల సువార్తిక ప్రార్థన దళం, 29 హై స్కూలు రోడ్డు, అంబత్తూరు, చెన్నై - 600053,**
**ఫోన్ 044-26574343/ 26574353,** Email: Premfmpb@gmail.com / prayer@fmpb.org

***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***